


## సెలవు

విజయదశమి సందర్భంగా నేడు (శనివారం) నినాదం కార్యాలయానికి సెలవు. కావున ఆదివారం సంచిక వెలువడదు. పునర్దర్శనం సోమవారం.

WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, అక్టోబర్ 12, 2024 | సంపుటి - 21 | సంచిక 25 | వెల - 7 | పేజీలు - 12

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## మూసీ మురికిని ఏం చేస్తారు

- మూసీలో ఉన్నవారంతా పేదలే
- వారికి అండగా బిజెపి ఉంటుంది
- 370 ఆర్టికల్ ముగిసిన చరిత్ర
- మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



2లో..

## బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటే



కవితకు బెయిల్ రావడమే నిదర్శనం

పేదల పొట్టగొడుతున్న బిజెపి ప్రభుత్వం

కొండా సురేఖ, సీతక్కలపై కావాలనే దుష్ప్రచారం

మీడియా సమావేశంలో

పిసిసి చీఫ్ మహేశ్ కుమార్

2లో..

## రాష్ట్ర వ్యాప్తంగా స్కూళ్ల పండగా

- ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు అట్టహాసంగా శంకుస్థాపన
- మారనున్న విద్యారంగ పరిస్థితులు
- పేదల విద్యకు కట్టుబడి ఉన్నామని మంత్రుల ప్రకటన





## విద్య అందరికీ సమానం కావాలి

అంతరాలు తొలగించేందుకే ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు

అత్యాధునిక సౌకర్యాల కల్పన

సోమనపల్లిలో శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు

2లో..

**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్11(నినాదం):**

విద్యకు పేద,ధనిక అనే అంతరం, కుల,మత బేధం ఉండకూడదనే ఉద్దేశంతోనే రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లా మంథని మండలంలో అడవి సోమనపల్లిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి ఎంపీ వంశీకృష్ణ, కలెక్టర్ శ్రీ హర్ష తో కలిసి శుక్రవారం శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడారు.

## జీఎస్టీ స్కామ్‌లో ఈడీ రంగ ప్రవేశం

మాజీ సిఎస్ సోమేశ్, తదితరులపై అనుమానం




2లో..

బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన జీఎస్టీ స్కాం కేసులోకి ఈడీ రంగప్రవేశం చేసింది. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన జీఎస్టీ స్కామ్ పై ఈడీ కేసు నమోదు చేసింది. జీఎస్టీ చెల్లింపుల్లో రూ.46 కోట్ల మేర అవకతవకలు జరిగినట్లు ఈడీ గుర్తించింది.









# రాష్ట్ర వ్యాప్తంగా స్కూళ్ల పండగా

**హైదరాబాద్, నినాదం:**

**తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సిద్ధం చేస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్ల భవనాలకు శంకుస్థాపనలు జరిగాయి. రాష్ట్రంలోని దాదాపు 28 అసెంబ్లీ నియోజకవర్గాల్లో భవనాల నిర్మాణానికి మంత్రులు, కాంగ్రెస్ ప్రజాప్రతి నిధులు పునాదిరాయి వేశారు.**




రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లోని కొందుర్గులో ఏర్పాటు చేయనున్న బడి భవనాలకు ముఖ్యమంత్రి భూమిపూజ చేశారు. మధిర నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఖమ్మంలో పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా షాద్‌నగర్,మధిర, కొడంగల్, ఖమ్మం, హుస్నాబాద్, నల్లగొండ, హుజూర్‌నగర్, మంథని, ములుగు, పాలేరు, వరంగల్, కొల్లాపూర్, అందోల్, చాంద్రాయణగుట్ట, మంచిర్యాల, భూపాలపల్లి, అచ్చంపేట్, స్టేషన్ ఘన్‌పూర్, తుంగతుర్తి, మునుగోడు, చెన్నూరు, పరకాల, నారాయణ్ ఖేడ్, దేవరకద్ర, నాగర్ కర్నూల్, మానకొండూర్, నర్సంపేట నియోజక వర్గాల్లో శంకుస్థాపనలు జరిగాయి. రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల కేంద్రంలో జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో ముఖమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఇక్కడ రూ.125 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. నల్లగొండలోని గందంవారి గూడెంలో ఏర్పాటు చేయబోయే యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్‌కు కోమటిరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కేసీఅర్‌పై విమర్శలు చేశారు. కేసీర్ ఫామ్‌హౌస్‌లో పడుకుంటే కేటీఆర్, హరీశ్‌రావు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్లలో ఒక్క టీచర్ ఉద్యోగం ఇవ్వలేదని కేవలం ఈ కాలంలో కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుప డిరదన్నారు. తాము మాత్రం ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేశామని, ఉద్యోగాలు ఇస్తున్నామని గుర్తు చేశారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు కూడా త్వరలోనే ఇస్తామని తెలిపారు.

ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్‌లో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు భూమి పూజ చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గురించి వివరించారు. చిత్తశుద్ధితో పేదల అభివృద్ధి కోసం పాటుపడుతున్నామని అందుకే ఇలాంటి పాఠశాలలు 28 ఏర్పాటు చేస్తున్‌ట్టు చెప్పారు. మౌలిక సదుపాయలు కల్పించేందుకు అమ్మ ఆదర్శ పథకం కింద రూ.657 కోట్లు కేటాయించినట్టు వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం స్కూళ్లు పెట్టి వసతులు కల్పించలేదన్నారు. ఇప్పుడు తాము మాత్రం రూ.125 నుంచి రూ.150 కోట్లతో అద్భుతమైన నిర్మాలు చేస్తున్నట్టు వెల్లడిరచారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని లక్ష్మీపురంలో ఏర్పాటు చేయబోయే స్కూల్‌కు శంకుస్థాపన చేశారు డిప్యూటీ సీఎం మల్ల భట్టి విక్రమార్క. బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యావ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేసిందన్నారు. వాటిని సరిచేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూళ్లతో ప్రజల్లో ఐక్యతను పెంపొందించే ప్రయత్నం చేస్తున్నట్టు వెల్లడిరచారు. ఇక్కడ ప్రపంచ స్థాయి బోధన అందిస్తామన్నారు.

మొదటి దశలో 28 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వ దశల వారీగా మిగతా నియోజకవర్గాల్లో కూడా కట్టిస్తామన్నారు. పెద్దపల్లి జిల్లాలోని మంథని మండలంలో అడవి సోమన్ పల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు.

రాష్ట్రంలో విద్యతోపాటు మిగతా రంగాల అభివృద్ధి కోసం తాము సంస్కరణలు తీసుకొస్తున్నామన్నారు శ్రీధర్ బాబు. ఓవైపు సంక్షేమ కార్యక్రమాలు అందిస్తూనే ఉద్యోగాలు భర్తీ చేస్తున్నామని తెలిపారు. పదేళ్ల పాటు అప్పులు పెరిగాయే తప్ప ప్రజలకు ఎలాంటి ప్రయోజనం కలగలేదని విమర్శించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం శంకుస్థాపన చేశారు. పేదలకు ఉన్నత విద్యా కల్పించాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. తొలి దశలో 28 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను తీసుకురావాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఉన్న గురుకులాలను కొనసాగిస్తూనే.. అత్యాధునిక వసతులతో సమీకృత భవనాలను నిర్మించే దిశగా అడుగులు వేస్తోంది. ఈ మేరకు యా నియోజక వర్గాలతో కూడిన జాబితాను విడుదల చేయడంతోపాటు సంబంధిత ఉత్తర్వులను జారీ చేసింది. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని లక్ష్మీపురం వద్ద నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మోడల్‌ను ఇప్పటికే ఖరారు చేశారు. సుమారుగా 20 ఎకరాల్లో అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, తరగతి గదులు, ప్రయోగశాలలు, ఆట స్థలం, బాలబాలికలకు వేర్వేరు హాస్టళ్లు, టీచింగ్, నాన్‌టీచింగ్ స్టాఫ్ సిబ్బందికి నివాస సముదాయాలు ఏర్పాటు చేసేలా నమూనా రూపొందించారు. తరగతి గదుల్లో డిజిటల్ బోర్డులు, కంప్యూటర్ ల్యాబ్‌లు, క్రీడా మైదానాలు, యాంప్ థియేటర్ వంటి అధునాత సౌకర్యాలు కల్పిస్తారు. రెండు అంతస్తుల్లో క్లాస్ రూమ్‌లు, మూడు అంతస్తుల్లో బాలబాలికలకు వేర్వేరు హాస్టళ్లు, 5 అంతస్తుల్లో సిబ్బందికి వసతి సౌకర్యాలు.. ఇలా వేర్వేరు బ్లాక్‌లు ఏర్పాటు చేయనున్నారు. విద్యార్థుల మానసిక ఉల్లాసం కోసం క్రికెట్ గ్రౌండ్, పుట్‌బాల్ కోర్టు, బాస్కెట్‌బాల్, వాలీబాల్, టెన్నిస్ కోర్టులతోపాటు ఔట్‌డోర్ జిమ్, ఓపెన్ ఎయిర్ థియేటర్ ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో గురుకులంలో 2,560మంది విద్యార్థులు ఉండేలా నిర్మాణాలు చేపట్టనున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసే లైబ్రరీలో 5వేల పుస్తకాలను అందుబాటులో ఉంచనున్నారు. 900 మంది ఒకేసారి కూర్చుని భోజనం చేసేలా డైనింగ్ హాల్‌ను నిర్మించనున్నారు.



## విద్య అందరికీ సమానం కావాలి

**మొదటిపేజీ తరువాయి**

విద్యకు పెద్దపీట వేయాలనే సంకల్పంతో ఉన్నత శ్రేణి పాఠశాలల ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. రాష్ట్రంలో తొలి విడతగా 27 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు మంజూరు చేసినట్టు తెలిపారు. ఒక్కో పాఠశాలను 25 ఎకరాల స్థలంలో, 2500 మంది విద్యార్థులకు సౌకర్యం కల్పించేలా రూ. 250- 300 కోట్లలో నిర్మించనున్నట్లు తెలిపారు. గతంలో ఎస్సీ, బీసీ ఎస్టీ, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటయ్యాయని గుర్తు చేశారు. విద్య అందరికీ సమానమేనని, ఆ ఉద్దేశంతోనే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు నెలకొల్పబోతున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించనున్నట్లు తెలిపారు. మార్పు తీసుకువస్తామని ప్రజలకు ఇచ్చిన హామీలను క్రమంగా అమలు చేస్తున్నామని చెప్పారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే కార్యక్రమం వచ్చే నెల నుంచి ప్రారంభిస్తామన్నారు. రాష్ట్రంలో 10 ఏళ్ల పాటు వేరే పార్టీకి అధికారం విద్యాభివృద్ధికి ఏం చేశారని, ప్కొత్తగా స్కూళ్లు ఏర్పాటు చేశారా? టీచర్లను నియమించారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం డిఎస్సీ నిర్వహించి ఇటీవల ముఖ్యమంత్రి చేతుల మీదుగా 11 వేలకు పైగా నూతన టీచర్లను నియమించడం జరిగిందన్నారు ఇదే గ్రామానికి చెందిన శ్రవణ్ కుమార్ అనే యువకుడికి ఎస్.జి.టి ఉద్యోగం లభించిందని చెప్పారు. గత పదేళ్లలో పెండింగ్లో ఉన్న టీచర్ల పదోన్నతులు, బదిలీల ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేశామన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో , అన్ని వసతులతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల విద్యార్దులు ఒకే ప్రాంగణంలో చదివేలా ఈ విద్యా సంస్థ ఉంటుందన్నారు. 4వ తరగతి నుంచి 12వ తరగతి వరకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యా బోధన అందుతుందన్నారు. అధునాతన సౌకర్యాలతో బోధన జరుగుతుందన్నారు. క్రీడలను ప్రోత్సహించేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. 2026 లో అడ్మిషన్లు ఇవ్వనున్నట్లు తెలిపారు రామగుండం, పెద్దపల్లి నియోజకవర్గాల్లోనూ ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు ఏర్పాట అవుతాయన్నారు.

### గీత కార్మికులకు కిట్లు పంపిణీ

గౌడ కులస్తులకు కాటమయ్య రక్షక కవచ కిట్లను మంత్రి శ్రీధర్ బాబు పంపిణీ చేశారు. ప్రభుత్వం ప్రతి రక్షక కవచ కిట్ పై దాదాపు 9 వేల రూపాయలు ఖర్చు చేసి సబ్సిడీపై పూర్తి ఉచితంగా అందిస్తుందన్నారు. చెట్టు పై కల్లు తీసేందుకు వెళ్లినప్పుడు ఈ కిట్ ఉపయోగించడం వల్ల ప్రమాదాలను నియంత్రించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్ పర్సన్ రమ,ఆర్.అండ్ బి ఈఈ భావ్ సింగ్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ అనిల్, ఎక్సైజ్ సూపరిండెంట్ మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ స్కామ్‌లో ఇడి రంగ ప్రవేశం

హైదరాబాద్:

బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన జీఎస్టీ స్కాం కేసులోకి ఈడీ రంగంప్రవేశం చేసింది. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన జీఎస్టీ స్కామ్ పై ఈడీ కేసు నమోదు చేసింది. జీఎస్టీ చెల్లింపుల్లో రూ.46 కోట్ల మేర అవకతవకలు జరిగినట్లు ఈడీ గుర్తించింది. ఈసీఐఆర్ నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించింది. ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్, ఐజీఎస్టీ, సెస్ తదితరాలకు సంబంధించి చోటు చేసుకున్న ఈ గోల్‌మాల్‌లో ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్‌తో పాటు వాణిజ్య పన్నుల శాఖ అధికారులు నిందితులుగా ఉన్నట్టు తేలింది. సోమేశ్ కుమార్ కను స న న్లల్లోనే స్కాం జరిగినట్టు పోలీసులు భావిస్తున్నారు. ఈడీ విచారణలో ఎవరెవరు బయటికి వస్తారన్నది ఆసక్తికరంగా మారింది.త ప్రభుత్వ హయాంలో బోగస్ ఇన్వాయిస్‌లను సృష్టించి, పెద్ద ఎత్తున ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ ను క్లెయిమ్ చేసినట్లు వాణిజ్య పన్నుల శాఖ ఆడిట్‌లో గుర్తించింది. ఈ కేసులో వస్తువులు సరఫరా చేయకపోయినా బోగస్ ఇన్వాయిస్ లను సృష్టించారని అధికారులు గుర్తించారు. 70 కంపెనీల ఐజీఎస్టీ చెల్లింపుల్లో భారీగా అవకతవకలకు పాల్పడడమే కాకుండా ఐజీఎస్టీ కింద రూ.1000 కోట్ల మేర అక్రమంగా ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ బదిలీ చేసినట్లు రాష్ట్ర వాణిజ్యపన్నుల శాఖ ఆడిట్లో తేలింది. దీనిపై ఆ శాఖ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ప్రాథమికగా విచారించిన సీసీఎస్ పోలీసులు ఏడుగురిపై కేసు నమోదు చేశారు. వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్ ఎస్వీ కాశీ విశ్వేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ ఏ శివరామప్రసాద్, అసిస్టెంట్ ప్రొఫెసర్ శోభన్‌బాబు, జీఎస్టీ సాఫ్ట్‌వేర్‌ను తయారు చేసిన ప్లింటో టెక్నాలజీని ఎఫ్ఐఆర్‌లో నిందితులుగా చేర్చారు. ఈ కేసులో మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ ఏ5గా ఉన్నారు. ఇది వందల కోట్ల వ్యవహారం కాదని, మొత్తం స్కామ్ రూ.వేల కోట్లలో ఉంటుందని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చి సమగ్ర దర్యాప్తు కోసం సీఐడీకి అప్పగించింది. దేశవ్యాప్తంగా 220 కన్నా ఎక్కువ కంపెనీలు నకిలీ బిల్లులు సృష్టించి ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ పొందాయని ఈడీ భావిస్తోంది. ఇందులో తెలంగాణకు చెందినవి కూడా ఉన్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు ఇటీవలే అహ్మదాబాద్?లో ఏడుగురిని పోలీసులు అరెస్టు చేశారు. వారిలో ఒక జర్నలిస్టు కూడా ఉండటం గమనార్హం. ప్రభుత్వ ఖజానాకు తీవ్ర నష్టం జరిగిందని భావించిన ఇడి ఈ వ్యవహారంలోకి ఎంట్రీ ఇచ్చింది.

## డిఎస్పీగా క్రికెట్ సిరాజ్

**నియామక పత్రం అందచేసిన డిజిపి**

హైదరాబాదీ :

టీమిండియా క్రికెటర్ మహ్మద్ సిరాజ్‌కు ఇంటి స్థలం, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది ఆగస్టు నెలలో జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 78లో 600 చదరపు గజాల స్థలాన్ని సిరాజ్‌కు కేటాయిస్తూ రెవెన్యూ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా సిరాజ్‌కు డీఎస్పీ పోస్టు కేటాయించారు. ఈ మేరకు రాష్ట్ర డీజీపీ జితేందర్ సిరాజ్‌కు డీఎస్పీ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖకు సిరాజ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతర్జాతీయ క్రికెట్ భారత దేశానికి, మన తెలంగాణకు గొప్ప పేరు, గౌరవాన్ని తెచ్చాడంటూ మొహమ్మద్ సిరాజ్‌ను సీఎం అభినందించారు. టీ20 వరల్డ్ కప్‌ను గెలిచిన అనంతరం హైదరాబాద్‌కు చేరిన సిరాజ్ మంగళవారం ఉదయం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సిరాజ్‌ను సీఎం ఘనంగా సన్మానించారు. సిరాజ్ అంతర్జాతీయ క్రికెట్‌లో తన అద్భుతమైన ప్రతిభను ప్రదర్శిస్తున్నాడని, అందుకే ఈ రోజు అత్యున్నత స్థాయి క్రికెటర్లలో ఒకడిగా పేరు సంపాధించాడని సీఎం ప్రశంసించారు.భారత ప్లేయర్‌గా ఏడేండ్లుగా సేవలు అందిస్తుండటమేకాక, ఐసీసీ టీ20 వరల్డ్ కప్ టీమిండియా గెలుపు బృందంలో సిరాజ్ ఉన్నారు. ఆ తర్వాత హైదరాబాద్‌లో అడుగుపెట్టిన సిరాజ్‌కు హైదరాబాద్‌లో క్రికెట్ అభిమానులు ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా సిరాజ్‌ను సన్మానించింది.

## కొత్త కార్డులపై కసరత్తు

**నమూనాలను పరిశీలిస్తున్న ప్రభుత్వం**

అమరావతి :

కొత్త రేషన్‌కార్డుల రూపకల్పనపై రాష్ట్ర పౌరసరఫరాలశాఖ కసరత్తు చేస్తోంది. ఇందుకోసం అధికారులు పలు డిజైన్లు పరిశీలిస్తున్నారు. లేత పసుపు రంగుతో, రాష్ట్ర ప్రభుత్వ అధికారిక చిహ్నం ముద్రించిన కార్డుల నమూనాను అధికారులు ప్రభుత్వ ఆమోదం కోసం ప్రతిపాదించారు. దాంతోపాటు మరికొన్ని నమూనాలను కూడా ప్రభుత్వ పరిశీలనకు పంపించారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం 'వన్ నేషన్ ` వన్ రేషన్ కార్డు' నినాదంతో జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా అమలు చేస్తున్న స్మార్ట్ కార్డులు జారీ చేస్తున్న అంశాన్ని కూడా పరిశీలిస్తున్నారు. కాగా గత వైసీపీ ప్రభుత్వం ప్రచార పిచ్చితో రేషన్ కార్డులను కూడా తమ పార్టీ రంగులతోనే నింపేసింది. వాటిపై ఒకవైపు వైఎస్ రాజశేఖరరెడ్డి, మరోవైపు జగన్ బొమ్మలు ముద్రించి లబ్దిదారులకు పంపిణీ చేసింది. రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 4 నెలలు అవుతున్నా ఇప్పటికీ ఆ కార్డులపైనే రేషన్ సరుకులు సరఫరా చేస్తున్నారు. దీనిపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పాత రేషన్‌కార్డులను తొలగించి కొత్త కార్డులు ఇవ్వాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది.

## మద్యం దరఖాస్తుల వెల్లువ

**ప్రభుత్వానికి 1600కోట్ల ఆదాయం**

అమరావతి : ఏపీలో కొత్త మద్యం దుకాణాలకు దరఖాస్తు గడువు శుక్రవారంతో ముగిసింది. దరఖాస్తుకు శుక్రవారం చివరిరోజు కావడంతో పెద్ద ఎత్తున ఆశావహులు దరఖాస్తు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3,396 మద్యం దుకాణాల కోసం ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానించింది. శుక్రవారం ఒకే రోజు 20వేల వరకు దరఖాస్తులు రావచ్చని అంచనా. దాంతో ప్రభుత్వానికి రూ.1600కోట్లకుపైగానే ఆదాయం సమకూరుతుందని అంచనా వేస్తున్నారు. ఇప్పటి వరకు అత్యధికంగా ఎన్టీఆర్ జిల్లాలో అత్యధికంగా, అల్లూరి జిల్లాలో అత్యల్పంగా దరఖాస్తులు వచ్చాయి.

## మూసీ మురికిని ఏం చేస్తారు



**హైదరాబాద్, నినాదం:**

మూసీ పరివాహక ప్రాంతాల్లో పేదోళ్ల ఇళ్లు కూల్చడాన్ని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి మరోసారి ఖండిరచారు. వారికి బీజేపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో ప్రజలు ఎంతో కష్టపడి చిన్నచిన్న స్థలాలు కొనుక్కున్నారని, వారికి ప్రభుత్వమే అన్నీ అనుమతులు ఇచ్చి ఇప్పుడు కూలుస్తామని చెప్పడం దారుణమని ఆయన అన్నారు. కూల్చివేతలు అంత ఈజీ కాదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే స్వయంగా మూసీ ప్రాంతంలో పర్యటించి ప్రజలను ఒప్పించాలని డిమాండ్ చేశారు. మూసీ రిటర్నింగ్ వాల్ నిర్మించి కూడా సుందరీకరణ చేయెచ్చని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. అన్నీ డ్రైనేజీలు మూసీలోనే కలుస్తున్నాయని, కనీసం శుద్ధి జరగకుండా నేరుగా నదిలోనే మురుగునీరు కలుస్తోందని ఆయన చెప్పారు. గంగా నదిపై కేంద్ర ప్రభుత్వం అతి తక్కువ ఖర్చుతో శుద్ధి చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మూసీ సుందరీకరణకు రూ.1.50లక్షల కోట్లు అవసరం లేదని స్పష్టం చేశారు. రేస్ కోర్స్ స్థలం అమ్మేసి మరీ సుందరీకరణ చేయడం సరైంది కాదని అభిప్రాయపడ్డారు. ప్లాన్ లేకుండా ఇళ్లు కూల్చివేస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం సరైన పద్ధతి కాదన్నారు. సీఎం దుందుడుకుగా వ్యవహరిస్తానంటే కుదరదని కేంద మంత్రి హెచ్చరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇలాగే ప్రజలపై బెదిరింపులకు పాల్పడిరదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హైడ్రాకు గవర్నర్ చట్టబద్ధత కల్పించడం సాధారణ పక్రియ అని, బాధితులు ఎవరూ భయపడొద్దని చెప్పారు. మూసీ బాధితుల కోసం బీజేపీ పోరాటం చేస్తోందని ఆయన మరోసారి చెప్పుకొచ్చారు. ప్రజలు బలహీనులు కాదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైడ్రా అంటే భూతం కాదని, గతంలోనూ అక్రమ నిర్మాణాలను ప్రభుత్వం కూల్చేదని ఆయన చెప్పారు. అయితే ప్రస్తుతం దాని పేరును మార్చారని, అదే హైడ్రా అని చెప్పారు. హైడ్రా ముందుగా మూసీ నదిలో ఉన్న బస్ డిపో, మెట్రో పిల్లర్స్‌ను కూల్చాలని కేంద్ర మంత్రి డిమాండ్ చేశారు. వాటిని కూల్చకుండా ముందుగా పేదవారి ఇళ్లు ఎలా పడకొడతారంటూ ఆయన ప్రశ్నించారు. డ్రైనేజీ వ్యవస్థ అంతా మూసీలోనే కలుస్తోంది.. దానికి ప్రత్యామ్నాయం లేకుండా మూసీ సుందరీకరణ ఎలా సాధ్యమవుతుంది? రూ.లక్షన్నర కోట్లతో సుందరీకరణ చేస్తామంటున్న ప్రభుత్వం.. అ నిధులను ఎక్కడి నుంచి సమీకరిస్తుంది? కూల్చివేతల విషయంలో హైడ్రా తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడం తగదు. కశ్మీరీ పండిట్లు మొత్తం తమకే ఓట్లు వేశారని చెప్పారు. ఆర్టికల్ 370రద్దు ఓ చరిత్ర అని, దాన్ని తిరిగి తీసికొని వచ్చే అవకాశమే లేదన్నారు. చిన్న ఘటన కూడా చోటు చేసుకోకుండా 60 శాతం ఓటింగ్ జరిగిందని ఆయన చెప్పారు. ఫేక్ నోట్లు నియంత్రించామని, టెర్రరిజాన్ని అరికట్టగలిగామని కిషన్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఐఎస్ఐపై కఠిన చర్యల కారణంగానే ఇదంతా జరిగిందని కేంద్ర మంత్రి చెప్పారు. జార్ఖండ్‌లో జరిగే ఎన్నికల్లోనూ తామే గెలవబోతున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. అర్టికల్ 370 విషయంలో పునరాలోచన లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తేల్చి చెప్పారు. పదేళ్ల భాజపా పాలనలో భారతదేశం అంతర్జాతీయంగా బలపడుతోందన్నారు.

# బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటే



హైదరాబాద్ :

బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటేనని చెప్పడానికి లిక్కర్ కేసులో కవితకు బెయిల్ రావడమే నిదర్శనమని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ ఆరోపించారు. అదే కేసులో అరెస్ట్ అయిన మనీష్ సిసోడియాకు బెయిల్ రావడానికి ఎందుకు అన్ని నెలలు పట్టిందని ఆయన ప్రశ్నించారు. బీజేపీ పదేళ్ల కాలంలో బీద ప్రజల పొట్ట కొట్టిందని, దేశంలో అధిక రేట్లు పెంచుతూ ప్రజలను ఇబ్బంది పెట్టిన బీజేపీకి బీద ప్రజల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని మండిపడ్డారు. బీద ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మూసీ ప్రక్షాళన చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, బీజేపీకి లోపాయికారి ఒప్పందం ఉందని, ఇరువురు కలిసి కాంగ్రెస్‌ను ఎదుర్కోవడమే టార్గెట్‌గా పెట్టుకున్నారని పీసీసీ చీఫ్ ఆరోపించారు. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై విమర్శలు గుప్పిస్తున్న క్రమంలో హీరో అక్కినేని నాగార్జున కుటుంబంపై చేసిన వ్యాఖ్యలను తెలంగాణ అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ వెనక్కి తీసుకున్నారని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ ఇష్యూ ఆ రోజే క్లోజ్ అయిందన్నారు. రేవంత్ కేబినెట్ నుంచి కొండా సురేఖను తప్పిస్తాంటూ జరుగుతున్న ప్రచారం లో ఏ మాత్రం వాస్తవం లేదన్నారు. ఈ అంశంపై పార్టీ అధిష్టానం సైతం ఎటువంటి వివరణ తమను కోరలేదని చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. హీరో అక్కినేని నాగార్జున కుటుంబంపై కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు కావాలని చేసినవి కావని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి కేటీఆర్ వైఖరి వల్లే కొండా సురేఖ అలాంటి వ్యాఖ్యలు చేయాల్సి వచ్చిందన్నారు. అయినా ఆమె అలా మాట్లాడాల్సింది కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఇక ఇదే అంశంలో హీరో నాగార్జున కోర్టును ఆశ్రయించారని గుర్తు చేశారు. ఈ కేసులో కోర్టు ఏం చెబుతుందో చూద్దామన్నారు. అలాగే ఫిరోజ్ ఖాన్‌పై ఎంఐఎం దాడి ఘటనపై సైతం పీసీసీ చీఫ్ స్పందించారు. ఎంఐఎంతో స్నేహం వేరు, శాంతిభద్రతలు వేరని ఆయన పేర్కొన్నారు. ఫిరోజ్ ఖాన్‌పై దాడి విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పారు. అయితే దాడుల విషయంలో తమ ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. అయితే ఇతర పార్టీల నుంచి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిన నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో కొంత ఇబ్బందికర వాతావరణం ఎదురవుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో చేరికలకు ప్రస్తుతానికి బ్రేక్ వేశామన్నారు.ఇక దసరా పండగ వేళ.. రెండో విడత కార్పోరేషన్ పదవులు కేటాయించాలని ముందుగా అనుకున్నా మన్నారు. కానీ కుదరలేదని చెప్పారు. అయితే దీపావళి లోపు మాత్రం రెండో విడత కార్పొరేషన్ పదవులు కేటాయిస్తామని ఆయన స్పష్టం చేశారు. త్వరలోనే తాను జిల్లాల పర్యటనకు వెళ్తానని ఆయన ప్రకటించారు. భావితరాల భవిష్యత్ కోసమే హైడ్రా ఏర్పాటు చేశామన్నారు. మూసీ అభివృద్ధికి రూ. లక్షా యాభై వేల కోట్ల కేటాయించినట్లు వస్తున్న వార్తల్లో ఎక్కడా నిజం లేదన్నారు. అలా అని తాము ఎక్కడ ప్రకటించలేదన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వందేళ్ల దోపిడీ జరిగిందని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. మేము ప్రతిపక్ష పాత్రలో ఉన్నప్పుడు మంచి పద్ధతిలో సోషల్ మీడియాని వాడుకున్నాం. బీఆర్ఎస్ అనైతికంగా డబ్బులు వెదజల్లి సోషల్ మీడియాతో తప్పులు ప్రచారం చేయిస్తుంది. బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాని దిగజారి వాడుతుంది. సురేఖ, సీతక్క బలమైన నాయకులు కాబట్టే సోషల్ మీడియాలో టార్గెట్ చేస్తున్నారు. బీసీ వ్యవహారం విషయంలో మల్లన్న బీసీల పక్షాన మాట్లాడారు. బీసీలపై మాట్లాడితే అప్పుడే పార్టీ లైన్ తప్పారు అనడం సరి కాదన్నారు.

నినాదం
శనివారం | తెలంగాణ
12-10- 2024
www.ninadam.co.in

## రావణ దహనాలకు రంగం సిద్ధం

### నేడే దసరా వేడుకలు

### - ఆయుధ... శమీ పూజలకు ఏర్పాట్లు




**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్11(నినాదం):** రాష్ట్రవ్యాప్తంగా విజయదశమి వేడుకలకు సర్వం సిద్ధమైంది. దసరా అనగానే రావణ దహనాలకు షమీ పూజలకు ప్రత్యేకత ఉంటుంది. పల్లెలు, పట్టణాల్లో వీటి నిర్వహణకు ఉత్సవ కమిటీలతో పాటు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. షమీ పూజలు నిర్వహించే మైదానాలు, ప్రధాన కూడళ్లలో విద్యుత్ దీపాలు నెలకొల్పారు. శమీ వృక్షాలున్న ప్రాంతాల్లో వాటి చుట్టూ చదును చేసి బారికేడ్లు ఏర్పాటు చేశారు. షమీ చెట్లులేని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉత్సవాలు నిర్వహించే చోట పంచాయతీ, మున్సిపల్, కార్పొరేషన్ అధికారులు కొమ్మలను ఏర్పాటు చేయనున్నారు. దసరా వేడుకల్లో భాగంగా అన్ని పోలీస్ స్టేషన్లో శమీ,ఆయుధ పూజలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. మరోవైపు శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విజయదశమిని పురస్కరించుకొని దుర్గా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.

## కాకినాడ డీఎఫ్‌వో రవీంద్రనాథ్‌రెడ్డిపై ఆరోపణలు

### విచారణకు ఆదేశించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



**అమరావతి:** కాకినాడ డీఎఫ్‌వో రవీంద్రనాథ్‌రెడ్డిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విచారణకు ఆదేశించారు. వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సూచించారు. తన పేరు, కార్యాలయం పేరుతో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కాకినాడ అటవీశాఖ అధికారిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రవీంద్రనాథ్‌రెడ్డి.. మైనింగ్ వాహనాల విషయంలో కొన్ని రకాల ఆంక్షలు విధించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో పాటు ఆయన పేషీలోని ఉన్నతాధికారులతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని వారి పేర్లు చెప్పి.. మైనింగ్, అటవీశాఖ అధికారులకు ఫోన్ చేసి బెదిరిస్తున్నట్టు అభియోగాలున్నాయి. ఈ వ్యవహారంపై డిప్యూటీ సీఎంకు పలు ఫిర్యాదులు అందాయి. దీనిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన పవన్ విచారణకు ఆదేశించారు.

## రైతు బజార్లలో సరుకులు నాణ్యంగా ఉండాలి

### దుకాణాలను తనిఖీ చేసిన మంత్రి నాదెండ్ల



**విజయవాడ:** ప్రజలకు విక్రయించే సరకుల నాణ్యత, ధరలపై విజయవాడలోని రెండు రైతు బజార్లను పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆకస్మిక తనిఖీ చేశారు. గురునానక్ కాలనీ, పంటకాలువ రోడ్డులో ఉన్న రైతు బజార్లను ఆయన పరిశీలించారు. వంటనూనెలు, ఉల్లి, టమాటా విక్రయాలపై వినియోగదారుల నుంచి సమాచారం తెలుసుకున్నారు. పామాయిల్ లీటరు రూ.110కి, సన్ ఫ్లవర్ ఆయిల్ రూ.124కి విక్రయించేలా బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రైతు బజార్లలోని దుకాణాల వద్ద ధరలు సూచించే బోర్డులు అప్పటికప్పుడు వెంటనే ఏర్పాటు చేయించారు. ప్రజలకు విక్రయించే ఉల్లి, టామాటా నాణ్యతనూ పరిశీలించారు. నాణ్యత లేని ఉత్పత్తులు విక్రయిస్తే ఉపేక్షించబోమని మంత్రి హెచ్చరించారు.

## రఘురామ కృష్ణరాజుకు కస్టడీలో చిత్రహింసలు

### విచారణకు హాజరైన సీఐడీ విశ్రాంత అదనపు ఎస్పీ ఆర్.విజయ్‌పాల్



**గుంటూరు:** మాజీ ఎంపీ, ఉండి నియోజకవర్గ ప్రస్తుత ఎమ్మెల్యే రఘురామ కృష్ణరాజును కస్టడీలో చిత్రహింసలు పెట్టిన కేసులో నిందితుడిగా ఉన్న సీఐడీ విశ్రాంత అదనపు ఎస్పీ ఆర్.విజయ్‌పాల్ ఎట్టకేలకు విచారణకు హాజరయ్యారు. గుంటూరు పశ్చిమ డీఎస్పీ కార్యాలయంలో విచారణ కొనసాగుతోంది. కొన్నాళ్లుగా పరారీలో ఉన్న విజయ్‌పాల్ ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. ఆ పిటిషన్‌ను కొట్టివేస్తూ గత నెల 24న ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులు ఇచ్చింది. ఆ తర్వాత సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ ప్రసన్న బి వరాలే ధర్మాసనం.. విజయ్‌పాల్ విచారణకు సహకరించాల్సిందేనని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఆయన గుంటూరు పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు.

## దేవాలయాల్లో దొంగతనాలు

### అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్



**హైదరాబాద్, (నినాదం న్యూస్) :** దేవాలయాలలో దొంగతనాలు చేస్తున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మీడియాకు వివరాలు వెల్లడించారు. మెదక్ జిల్లాలోని నాగిరెడ్డి పేట్, హవేలీ ఘనపూర్, చిన్న శంకరంపేట్, చేగుంటలోని ఆలయాల్లో గత నెలలో నాలుగు దొంగతనాలు జరిగాయని చెప్పారు. ఈ నేపథ్యంలో దర్యాప్తు వేగవంతం చేశామని, చిన్న శంకరంపేట (మం) గవ్వలపల్లి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా కొందరు అనుమానస్పదంగా టాటామంజా కారులో తప్పించుకొనే ప్రయత్నం చేశారని పేర్కొన్నారు. వారిని చాకచక్యంగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారని చెప్పారు. పట్టుబడిన ముఠాలో మహారాష్ట్ర నాందేడ్‌కు చెందిన అస్లాం, షేక్ ఇలియాస్, షేక్ సమీర్‌గా గుర్తించమని ఆ ముగ్గురు పాత నేరస్థులే అని ఎస్పీ తెలిపారు. అంతరాష్ట ముఠా నుంచి మూడు సెల్ ఫోన్‌లు, ఒక కారు, ఐదు లక్షల 50 వేల రూపాయల విలువచేసే బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నమని ఎస్పీ వెల్లడించారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. దొంగల ముఠాను పట్టుకున్న పోలీస్ సిబ్బందిని ఎస్పీ అభినందనందించారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాబోధనే లక్ష్యం



- ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థతో విద్యార్దులకు మంచి భవిష్యత్
- విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా సర్కారు అడుగులు
- చరిత్రలో లేని విధంగా పది నెలల్లో టీచర్ పోస్టుల భర్తీ చేశాం
- రాష్ట మంత్రి దనసరి అనసూయ సీతక్క

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్దులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాబోధన అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం ములుగు మండలం ఇంచర్ల గ్రామంలో అంతర్జాతీయ ప్రమాణాలతో పేద విద్యార్థులకు ఉచితంగా విద్య అందించేలా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణానికి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రాలతో కలసి ఆమె భూమిపూజ, శంఖుస్థాపన చేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ విద్యా వ్యవస్థను మెరుగు పరచి, అసమానతలను రూపుమాపడమే ప్రభుత్వ లక్ష్యమని, దేశంలో ఎక్కడ లేని విధంగా ఇంటర్నేషనల్ స్థాయిలో విద్యార్థులకు విద్యా బోధన చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను పటిష్టపరి చేందుకు సమీకృత గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఆహ్లాదకరమైన వాతావ రణంలో, అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాల నిర్మాణాలు చేపట్టనున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అత్యాధునికంగా నిర్మించే సమీకృత గురుకుల పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు ఒకే ఆవరణలో భోధన చేపట్టడం జరుగుతుందని తెలి పారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి నేతృత్వంలో మొదటి దఫా ఇంటగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేయడానికి నిర్ణయించి ములుగు నియోజకవర్గానికి నూతన పాఠశాల ఏర్పాటుకు నిధులు మంజూరు చేసిందని అన్నారు. అన్ని కులాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు ఒకేచోట విద్యను అభ్యసించడంతో పాటు క్రీడల్లో ఉన్నత స్థాయి ఎదగడానికి క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ పాఠశాలల్లో ఎస్సీ ,ఎస్టీ, బీసీ మైనారిటీ పిల్లలందరూ కులమతాలకు అతీతంగా చదువుకోవచ్చని తెలిపారు. ఈ పాఠశాలల్లో చదువుతో పాటు ,అన్ని వసతులు ఉంటాయని, ప్లే గ్రౌండ్స్ ఏర్పాటు చేస్తున్నామని, క్రీడల వల్ల మానసి కంగా విద్యార్థులు ఎదుగుతారని చెప్పారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల శంకుస్థాపనతో తెలంగాణకు ఒక రోజు ముందుగానే దసరా పండుగ వచ్చిందని అన్నారు. ములుగు జిల్లాలో 25 ఎకరాల్లో నిర్మాణాలు చేపట్టి ప్రతి తరగతిలో డిజిటల్ స్మార్ట్ బోర్డులు, కంప్యూ టర్ సెంటర్‌లు, లైబ్రరీలను ఏర్పాటు చేసున్నట్లు తెలి పారు. గత పది సంవత్సరాల కాలంలో డీఎస్సీ పరీక్షలు నిర్వహించకుండా గత పాలకులు నిర్లక్ష్యం వహించారని పది నెలల కాలంలోనే చరిత్రలో ఎక్కడ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు తరగతి గతుల్లోనే ఉంటుందని, విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో రానున్న రోజులలో నైపుణ్యం శిక్షణ కేంద్రం ఏర్పాటుతో పాటు ములుగు జిల్లా కేంద్రంలో బస్టాండు నిర్మాణం, ఏటూరు నాగారం మండల కేంద్రంలో బస్ డిపో ఏర్పాటు చేయబోతు న్నామని అన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాల, గిరిజన యూనివర్సిటీని మంత్రులతో ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. నూతనంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవన నిర్మాణ పనులను నాణ్యతతో పనులు చేసి నిర్మాణ పనులను సంవత్సరంలో పూర్తి చేయాలని

సంబంధిత అధికారులు ఆదేశిం చారు. గిరిజన విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవడానికి ఐటిడిఏ ద్వారా 43 మందికి లాప్టాప్ లు అందజేయడం జరిగిందని, ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజనులు ఉన్నత చదువులు చదువుకోవడానికి ప్రత్యేక దృష్టి సారించామని వివరించారు. అంతకుముందు ములుగు మండల ప్రజా పరిషత్ అభివృద్ది అధికారి కార్యాలయంలో షెల్ ఇన్ఫోర్టెక్ సౌజన్యంతో 100 మందికి దసరా స్పెషల్ రేషన్ కిట్స్,100 దుప్పట్లను మంత్రి, కలెక్టర్‌తో కలసి నిరుపేదలకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి కొమురయ్య, ఎంపిడిఓ, తహసిల్దార్, ఏపిఓ, ఎంపిఓ, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నటుడు షియాజీ షిండే రాజకీయ రంగప్రవేశం

### అజిత్ పవార్ వర్గం నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీలో చేరిక



**ముంబై:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడటంతో అక్కడ కీలక రాజకీయ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. అన్ని పార్టీలు చేరికలకు తెరలేపాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో చోటామోటా నాయకులు ఒక పార్టీ నుంచి మరో పార్టీలోకి మారుతున్నారు. ఈ క్రమంలో తాజాగా విలక్షణ నటుడు షియాజీ షిండే రాజకీయ రంగప్రవేశం చేశారు. శుక్రవారం ఆయన అజిత్ పవార్ వర్గం నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అజిత్ పవార్ స్వయంగా కండువా కప్పి షిండేను పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అజిత్ పవార్ వర్గం ఎన్సీపీ సీనియర్ నేతలు అందరూ పాల్గొన్నారు. కాగా మహారాష్ట్రలో ఏడాది చివరికల్లా అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. 2021 ఎన్నికల్లో శివసేన, ఎన్సీపీ, కాంగ్రెస్ కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగా.. బీజేపీ శివసేన, ఎన్సీపీని చీల్చి ప్రభుత్వాన్ని కొలువుదీర్చింది. ఏక్‌నాథ్ షిండే శివసేన నుంచి 42 మంది ఎమ్మెల్యేలను చీల్చి బీజేపీ పంచెన చేరి ముఖ్యమంత్రి కాగా, అజిత్ పవార్ ఎన్సీపీ నుంచి 8 మందిని చీల్చి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి పదవి దక్కించుకున్నాడు. బీజేపీ చీలిక నేతలకు పదవుల ఆశచూసి ప్రభుత్వంలో భాగస్వామి అయ్యింది. ఈ నేపథ్యంలో రాబోయే ఎన్నికల నాటికి రాజకీయ పరిణామాలు ఏ విధంగా మారుతాయనే విషయంలో సర్వత్రా ఆసక్తి నెలకొంది.

### లెబనాన్ శాంతి పరిరక్షణ

## కార్యాలయంపై దాడులు


### ఆందోళన వ్యక్తం చేసిన భారత్



**న్యూఢిల్లీ:** బీరుట్‌లోని ఐరాస శాంతి పరిరక్షణ దళాలు ఉన్న చోట ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేస్తుండటంతో అక్కడ నెలకొన్న తాజా పరిస్థితులపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఐరాస శాంతి పరిరక్షణ దళాల్లో మన సైనికులు పనిచేస్తున్న వేళ ఈ వ్యవహారంపై భారత్ స్పందించింది. ఈ వివాదం ప్రాంతీయ యుద్ధంగా మారకుండా చూడటం ఎంతో ముఖ్యమని అభిప్రాయపడింది. అయితే, తాజా ఉద్రిక్తతల వేళ ఇజ్రాయెల్, ఇరాన్‌తోపాటు ఇతర పశ్చిమాసియా దేశాల్లో ఉన్న భారతీయుల ను తరలించే పక్రియను ప్రస్తుతం చేపట్టడం లేదని భారత విదేశాంగశాఖ తెలిపింది. దక్షిణ లెబనాన్‌లోని ఐరాస శాంతి పరిరక్షణ కార్యాలయంపై దాడులు జరగడం ఆందోళనకర మని భారత విదేశాంగశాఖ అభిప్రాయపడింది. లెబనాన్ సరిహద్దు లో భద్రతా పరిస్థితులు క్షీణించడంపై ఆందోళనకరం. పరిస్థితులను ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలిస్తున్నాం. ఐరాస ప్రాంగణాలను అందరూ గౌరవించాలి. ఐరాస శాంతి పరిరక్షకులు, ఆ సంస్థ నిర్ణయాలను గౌరవించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. పశ్చిమాసియాలో నెలకొంటున్న పరిస్థితులపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ ఇటీవల ఓ ప్రకటన విడుదల చేశాం. అక్కడ చోటుచేసుకుంటున్న హింస, పరిస్థితులు ఎంతగానో ఆందోళన కలిగిస్తున్నాయి. సంబంధిత భాగస్వామ్యపక్షాలు సంయమనం పాటించాలని, పౌరులకు రక్షణ కల్పించాలని పునరుద్ఘాటించాం. ఈ ఘర్షణ మరిన్ని ప్రాంతాలకు విస్తరించకూడదు. చర్చలు, దౌత్య మార్గాల్లో సమస్యను పరిష్కరించుకోవాలని విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. యునైటెడ్ నేషన్స్ ఇంటరిమ్ ఫోర్స్ ఇన్ సౌత్ లెబనాన్ శాంతిపరి రక్షణ దళాల్లో భాగంగా భారత సైన్యం కూడా దక్షిణ లెబనాన్‌లో విధులు నిర్వర్తిస్తోంది. 50దేశాల నుంచి దాదాపు 10,500 మందితో కూడిన దళాలు యూఎన్ఐఎఫ్ఐఎల్‌లో ఉన్నాయి. ఇందులో భారత్‌కు చెందిన 900 మందితో కూడిన బెటాలియన్ అక్కడ విధుల్లో ఉంది.

## నోబెల్ శాంతి బహుమతికి

### జపాన్‌కు చెందిన నిహాన్ హిడాంక్యో సంస్థ ఎంపిక




**స్టాక్‌హోం:** ప్రపంచ ప్రఖ్యాత నోబెల్ శాంతి బహుమతి -2024 జపాన్‌కు చెందిన నిహాన్ హిడాంక్యో సంస్థను వరించింది. జపాన్‌లోని హిరోషిమా, నాగసాకిల్లో అణుదాడి నుంచి బయటపడిన బాధితుల పక్షాన ఈ సంస్థ పోరాడుతోంది. ప్రపంచాన్ని అణ్వాయుధ రహితంగా మార్చేందుకు కృషి చేస్తుండడంతోపాటు బాధితుల జీవితగాథల్ని ఉదహరిస్తూ మరోసారి అణ్వాయుధాలను వాడకుండా ప్రయత్నాలు చేస్తున్నందుకు ఈ ప్రతిష్టాత్మక పురస్కారం దక్కింది. హిరోషిమా, నాగసాకి అణుబాంబు నుంచి ప్రాణాలతో బయటపడిన వారు శారీరక సమస్యలు, విషాద జ్ఞాపకాలతో జీవిస్తున్నప్పటికీ వారిని గౌరవించాలని భావిస్తున్నాం. శాంతి, విశ్వాసం పెంపొందించడానికి వారి విలువైన అనుభవాలను ఉపయోగించుకునేందుకు శాంతి బహుమతిని ఇవ్వాలని నిర్ణయించాం' అని నోబెల్ బృందం పేర్కొంది. జపాన్ నగరాల్లో అణ్వాయుధాల బారిన పడిన బాధితుల ఉద్యమాన్ని హిబాకుషా గా పేర్కొంటారు. దీనిలో జపాన్‌కు చెందిన 47 రాష్ట్రాల్లో పోరాడుతున్న సంస్థల ప్రతినిధులు ఉన్నారు. మరోవైపు, వైద్య విభాగంతో మొదలైన నోబెల్ పురస్కారాల ప్రదానం అక్టోబర్ 14వరకు కొనసాగనుంది. వైద్య, భౌతిక, రసాయన శాస్త్రాలతోపాటు సాహిత్యంలో నోబెల్ గ్రహీతల పేర్లను ఇప్పటికే వెల్లడించగా.. శుక్రవారం నోబెల్ శాంతి బహుమతిని ప్రకటించారు. అక్టోబర్ 14న అర్థశాస్త్రంలో నోబెల్ గ్రహీతల పేర్లను వెల్లడిస్తారు.

## దసరా శుభాకాంక్షలు తెలిపిన సిఎం రేవంత్

### ప్రజలకు కెసిఆర్ శుభాకాంక్షలు



**హైదరాబాద్:** దసరా పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక జీవన విధానంలో దసరాకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. విజయానికి చిహ్నంగా దసరా పండుగను విజయదశమి పేరుతో దేశవ్యాప్తంగా జరుపుకుంటారని తెలిపారు. దసరా రోజున కుటుంబంలోని సభ్యులందరూ ఒకే చోట చేరి సామూహికంగా సంబురాలు జరుపుకోవడం తెలంగాణ సబ్బండ వర్గాల ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు. శమిపూజ చేసి జమ్మి ఆకును బంగారంగా భావించి అలాయ్ బలాయ్ తీసుకోవడం.. పెద్దల ఆశీర్వాదం తీసుకోవడం.. శుభసూచకంగా భావించే పాలపిట్టను దర్శించుకోవడం తెలంగాణ ప్రాంతానికి ప్రత్యేకమని సీఎం గుర్తు చేశారు. తెలంగాణకు నిత్య విజయాలు కలిగాలని, ప్రజలందరికీ సుఖసంతోషాలను ప్రసాదించాలని సీఎం దుర్గామాతను ప్రార్థించారు. అలాగే రాష్ట్ర ప్రజలకు తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మనిషి తనలోని చెడు మీద నిత్యం పోరాటం చేస్తూ మంచి దిశగా విజయం సాధించాలనే జీవన తాత్వికతను విజయ దశమి మనకు తెలియజేస్తుందని పేర్కొన్నారు. దసరా రోజు శుభసూచకంగా పాలపిట్టను దర్శించి షమీ వృక్షానికి పూజ చేసి, జమ్మి ఆకును బంగారంలా భావించి పెద్దలకు సమర్పించుకుని వారి ఆశీర్వాదం తీసుకోవడం ఆచారం. తెలంగాణ ప్రజల జీవితాల్లో దసరా పండుగకు ప్రత్యేక స్థానం ఉంది. అలాయ్ బలాయ్ తీసుకుని పరస్పర ప్రేమాభిమానాలను పంచుకోవడం ద్వారా దసరా పండుగ సందర్భంగా ప్రజల నడుమ సామాజిక సామరస్యం ఫరిడవిల్లుతుంది అని కేసీఆర్ తెలిపారు.

## నిరుద్యోగులకు ప్రభుత్వం దసరా కానుక

### ఆరోగ్య శాఖలో మరో 371 పోస్టులకు నోటిఫికేషన్



**హైదరాబాద్, (నినాదం న్యూస్) :** నిరుద్యోగులకు తెలం గాణ ప్రభుత్వం దసరా కానుక ప్రకటించింది. ఆరోగ్య శాఖలో మరో 371 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసింది. 271 నర్సింగ్ ఆఫీసర్, 99 ఫార్మసిస్ట్ పోస్టుల భర్తీకి సంబంధించి మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేసింది. రేవంత్ సర్కార్ ఇప్పటికే 7,300 పోస్టులను భర్తీ చేసింది. మరో 6,500 పోస్టుల భర్తీ పక్రియ కొనసాగుతోంది. తాజాగా మరో 272 నర్సింగ్ ఆఫీసర్(స్టాఫ్ నర్స్), 99 ఫార్మసిస్ట్(గ్రేడ్ 2) పోస్టుల భర్తీ చేపట్టేందుకు సిద్ధమైంది. ఇందుకు సంబంధించి శుక్రవారం నాడు మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేసింది. తాజాగా ప్రకటనతో మొత్తం పోస్టుల సంఖ్య 732కు పెరిగింది. అక్టోబర్ 14వ తేదీ సాయంత్రం 5 గంటల వరకూ దరఖాస్తు చేసేందుకు గడువు ఇచ్చింది. నవంబర్ 30వ తేదీన రాత పరీక్ష నిర్వహించ నున్నారు. గత నెలలో విడుదల చేసిన ఫార్మసిస్ట్, నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల భర్తీ నోటిఫికేషన్‌కి అనుబంధంగా ఈ నోటిఫికేషన్ విడుదల చేసినట్టు బోర్డు తెలిపింది. గత నెలలో 2,050 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులకు ఇచ్చిన నోటిఫికేషన్‌కు ఇప్పుడు అదనంగా మరో 272 పోస్టులను జతచేసింది. దీనితో మొత్తం భర్తీ చేయనున్న నర్సింగ్ ఆఫీసర్ పోస్టులు 2,322కి చేరాయి. ఈ నెల 14లోగా నర్సింగ్ ఆఫీసర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాని బోర్డు సూచించింది. నవంబర్ 17న కంప్యూటర్ విధానంలో పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొంది. అదేవిధంగా గతంలో ప్రకటించిన 633 ఫార్మసిస్ట్ పోస్టులకు అదనంగా మరో 99 పోస్టులను కలుపుతూ తాజాగా మరో నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో మొత్తం ఫార్మసిస్ట్ పోస్టుల సంఖ్య 732కి చేరింది. ఫార్మసిస్ట్ పోస్టులకు సంబంధించి ఈ నెల 21 వరకు దరఖాస్తులు స్వీకరించి నవంబర్ 30న పరీక్ష నిర్వహిస్తామని బోర్డు ప్రకటించింది.

## ఎస్సీ వర్గీకరణకు అడుగు

### జస్టిస్ షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్ నియామకం

**హైదరాబాద్:** రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు సంబంధించి.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏకసభ్య కమిషన్‌ను నియమించింది. హైకోర్టు విశ్రాంత జడ్జి జస్టిస్ షమీమ్ అక్తర్‌ను కమిషన్ చైర్మన్‌గా ప్రభుత్వం నియమించింది. 60 రోజుల్లో నివేదిక సమర్పించాలని కమిషన్‌కు ప్రభుత్వం సూచించింది. సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా ఎస్సీ కులాల వర్గీకరణ అమలుకు నియమించిన ఏకసభ్య కమిషన్ 60 రోజుల్లోనే నివేదిక ఇవ్వాలని, ఆ తర్వాతే ఉద్యోగ నియామకాలకు సంబంధించి కొత్త నోటిఫికేషన్లు వేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఉపకులాల వారీగా ఎస్సీల వెనుకబాటుతనాన్ని కమిషన్ అధ్యయనం చేయనుంది. ఎస్సీ వర్గీకరణ కోసం 2011 జనాభా లెకలను పరిగణనలోకి తీసుకొని, ఏకసభ్య కమిషన్ 60 రోజుల్లో నివేదిక సమర్పించాలని గడువు నిర్దేశిరచారు.

సంపాదకీయం

## పండగల్లో దసరాకు విశిష్ట స్థానం!

దసరా హిందువుల ముఖ్యమైన పండుగ. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు పదవరోజు విజయ దశమి కలసి దసరా అంటారు. ఇది ముఖ్యముగా శక్తి ఆరాధనకు ప్రాధాన్యత ఇచ్చే పండుగ. ఈ పండుగను నవరాత్రి, శరన్నవరాత్రి అని అంటారు. శరదృతువు ఆరంభంలో వచ్చే పండుగ కనుక ఈ పేరు వచ్చింది. కొందరు ఈ పండుగకు మొదటి మూడు రోజులు పార్వతిదేవికి, తరువాతి మూడు రోజుల లక్ష్మీ దేవికి, తరువాత మూడురోజులు సరస్వతి దేవికి పూజలు నిర్వహిస్తారు. ముఖ్యముగా శాక్తేయులు దీనిని ఆచరిస్తారు. విజయదశమి రోజున చరిత్ర ప్రకారం రాముడు రావణుని పై గెలిచిన సందర్భమే కాక పాండవులు వనవాసం వెళ్తూ జమ్మి చెట్టుపై తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజు. ఈ సందర్భమున రావణ వధ, జమ్మి ఆకుల పూజా చేయటం రివాజు. జగన్మాత అయిన దుర్గాదేవి, మహిషాసురుడనే రాక్షసునితో 9 రాత్రులు యుద్ధము చేసి అతనిని వధించి జయాన్ని పొందిన సందర్భమున 10వ రోజు ప్రజలంతా సంతోషంతో పండగ జరుపుకున్నారు. అదే విజయదశమి. హిందువులు జరుపుకునే పండగలలో దసరా పండగకు విశిష్ట స్థానం ఉంది. ఆశ్వయుజ మాసం శుక్లపక్షంలో మొదటి తొమ్మిది రోజులను దసరా నవరాత్రులు, దేవీ నవరాత్రులు లేక శరన్నవరాత్రులు అని అంటారు. ఈ దసరా ఉత్సవాన్ని నవరాత్రులుగా తొమ్మిది రోజులు పాటు జరుపుకుని.. 10వ రోజున దసరా లేదా విజయదశమిగా జరుపుకుంటారు. ఈ తొమ్మిది రోజులు శక్తిస్వరూపిణి అయిన దుర్గాదేవి అవతారాలను అంటే నవదుర్గలను అత్యంత భక్తి శ్రద్దలతో పూజిస్తారు. ఈ దేవీ నవరాత్రులలో చివరి మూడు రోజులు, దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమిగా జరుపుకుంటూ విద్యార్థులు పుస్తకాలూ, పెన్నులను పూజిస్తే, శ్రామికులు తమ పనిముట్లను పూజిస్తారు. ఇక క్షత్రియులు ఆయుధ పూజ చేసి.. అమ్మవారి కృపకు పాత్రులవుతారు. దుర్గాదేవి మహిషాసురమర్దనిగా అవతరించి రాక్షసుని మీదకు దండెత్తి విజయం సాధించింది. అంతేకాదు రాముడు రావణ సంహారం చేసింది దసరనే.. కనుక పూర్వం రాజులు తమ దండయాత్రకు దసరా పండగానే శుభ ముహోర్తంగా ఎంచుకునే వారని తెలుస్తోంది. దేవీ పూజ ప్రాధాన్యత ఈశాన్య భారతదేశంలో హెచ్చుగా ఉంటుంది. దైత్యవంశానికి ఆశాదీపంలా జన్మించిన 'మహిషాసురుడు' తన ఆంతరంగిక మిత్రులతో, సచివులతో సమాలోచన చేసి, మరణంలేని జీవనం కోసం మేరుపర్వత శిఖరం చేరి బ్రహ్మదేవుని గూర్చి ఘోరతపస్సు ప్రారంభించాడు. కాలం కదలికలో అనేక వేల సంవత్సరాలు కదిలి వెళ్లిపోయాయి. మహిషాసురుని అచంచల తపస్సుకు సంతసించిన బ్రహ్మదేవుడు ప్రత్యక్షమై, 'మహిషాసురా.., ఇంక తపస్సు చాలించి ఏ వరం కావాలో కోరుకో' అన్నాడు.'పితామహా.,నేను అమరుణ్ణి కావాలి. నాకు మరణం లేని జీవితాన్ని ప్రసాదించు' అని కోరాడు మహిషాసురుడు. అప్పుడు బ్రహ్మదేవుడు 'మహిషాసురా..పుట్టిన ప్రాణి గిట్టక తప్పదు.., గిట్టిన ప్రాణి మరల పుట్టక తప్పదు. జననమరణాలు సకలప్రాణికోటికి సహజ ధర్మాలు. మహాసముద్రాలకూ, మహాపర్వతాలకూ కూడా ఏదో ఒక సమయంలో వినాశం తప్పదు. ప్రకృతివిరుద్ధమైన నీ కోరిక తీర్చుట అసంభవం. కనుక,నీ మరణానికి మృత్యువుకు ఒక మార్గం విడిచిపెట్టి, మరే వరమైనా కోరుకో' అన్నాడు. అప్పుడు మహిషా సురుడు 'విధాతా..అల్పమైన కోరికలకు ఈ మహిషాసురుడు ఆశపడడు. సరే.. ఆడది నా దృష్టిలో అబల..ఆమెవల్ల నాకే ప్రమాదమూ రాదు. కనుక.,పురుషుడి చేతిలో నాకు మరణం రాకుండా వరం అనుగ్రహించు' అని కోరాడు. బ్రహ్మదేవుడు ఆ వరాన్ని మహిషాసురునికి అనుగ్రహించి అంతర్ధానమయ్యాడు. బ్రహ్మదేవుని వరాల వలన వరగర్వితు డైన మహిషాసురుడు దేవతలతో ఘోరమైన యుద్ధము చేసి వారిని ఓడిరచి ఇంద్రపదవి చేపట్టాడు. దేవేంద్రుడు త్రిమూర్తులతో మొర పెట్టుకొనగా మహిషునిపై వారిలో రగిలిన క్రోధాగ్ని ప్రకాశవంతమైన తేజముగా మారింది. త్రిమూర్తుల తేజము కేంద్రీకృతమై ఒక స్త్రీరూపమై జన్మించింది. శివుని తేజము ముఖముగా, విష్ణు తేజము బాహువులుగా, బ్రహ్మ తేజము పాదములుగా కలిగి మంగళమూర్తిగా అవతరించిన ఆమె 18 బాహువులను కలిగి ఉంది. ఆమెకు శివుడు శూలమును, విష్ణువు చక్రమును, ఇంద్రుడు వజ్రాయుధమును, వరుణ దేవుడు పాశము, బ్రహ్మదేవుడు అక్షమాల, కమండలము హిమవంతుడు సింహమును వాహనంగాను ఇచ్చారు. ఇలా సర్వదేవతల ఆయుధములు సమకూర్చుకొని మహిషాసురుని సైన్యంతో తలపడి భీకరమైన పోరు సల్పింది. మహిషాసురుని తరఫున పోరు సల్పుతున్న ఉదద్రుడు, మహాహనుడు, అసిలోముడు, బాష్కలుడు, బిడాలుడు మొదలైన వారిని సంహరించిన తరువాత మహిషాసురునితో అమ్మ తలపడినది. ఈ యుద్ధములో ఆదేవి వాహనమైన సింహమూ శత్రువులను చీల్చి చెండాడిరది. దేవితో తలపడిన అసురుడు మహిషి రూపము, సింహరూపము, మానవరూపముతో భీకరముగా పోరి చివరకు తిరిగి మహిషిరూపములో దేవిచేతిలో హతుడైనాడు.ఈ విధంగా అప్పటి నుండి మహిషుని సంహరించిన దినము కాబట్టి మహిషాసుర మర్ధనిని కొలిచే దసరా పర్వదినంగా ప్రజలచే కొనియాడబడిరది. ఉత్తర భారతంలో దసరాను రావణ దహనంగా నిర్వహిస్తారు. దక్షిణాన శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపుగా నిర్వహిస్తారు. ఇలా ఒక్కోచోట ఒక్కో విధంగా అమ్మవారిని పూజించడం ఆనవాయితీగా వస్తోంది.

## 5వేల పాఠశాలలను మూసేసిన ఘనుడు కెసిఆర్



**లక్షల కోట్లు అప్పులు చేసినా..టీచర్ల నియామకం చేపట్టలే**

**పాఠశాలల్లో కనీస మౌళిక వసతులు విస్మరించారు**

**అందరికీ సమాన విద్యా అందించాలన్నదే సర్కార్ లక్ష్యం**

**కొందుర్గు గురుకుల స్కూల్ శంకుస్థాపనలో సిఎం రేవంత్ రెడ్డి**

**రంగారెడ్డి :**

తెలంగాణలో ఉన్న ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. వైద్య సదుపాయాలను మెరుగుపరిచి ఆరోగ్య తెలంగాణను ఆవిష్కరిస్తామన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వం లక్షల కోట్లు అప్పు చేయడమే గాకుండా విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని అన్నారు. దాదాపు ఐదువేల పాఠశాలలను మూసేసిందని అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని కొందుర్గులో యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణానికి సీఎం రేంవత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఒక్కో స్కూల్ భవనాన్ని రూ.150 కోట్లతో 25 ఎకరాల్లో నిర్మిస్తున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా కొందుర్గులో ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. చదువుకున్న విద్యార్థుల కొలువుల గురిచి కేసీఆర్ ఎప్పుడైనా ఆలోచించారా? అని ప్రశ్నించారు. పేదలంతా గొర్రెలు, బర్రెలు, చేపలు పెంచుకుంటూ బతకాలని కేసీఆర్ భావించారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అందరి పార్టీ, ఇది పేదల ప్రభుత్వం. లోక్‌సభ ఎన్నికల్లో భారాసకు సున్నా సీట్లు వచ్చినా.. వారి ఆలోచనా విధానం మారలేదు. కేసీఆర్ గురుకుల పాఠశాలలకు ఎక్కడా సరైన భవనాలు నిర్మించలేదు. పేద విద్యార్థులు, చదువుకునే బడులు, హాస్టళ్లు, గురుకుల పాఠశాలలను పట్టించుకోలేదు. భారాసకు మాత్రం 33 జిల్లాల్లో పార్టీ కార్యాలయాలు నిర్మించుకున్నారు. చదువుకునే విద్యార్థులను కూడా కేసీఆర్ కులాల వారీగా విభజించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అంటూ వేర్వేరుగా గురుకులాలు పెట్టారు. గత ప్రభుత్వం 5వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేసింది. దీంతో గ్రామీణ ప్రాంత విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారు. కొన్నేళ్లుగా బదిలీలు, పదోన్నతులు లేకపోవడంతో టీచర్లలో అసహనం ఏర్పడిరది. ఈ ప్రభుత్వం 21వేల మంది టీచర్లకు పదోన్నతులు ఇచ్చి ఒక నమ్మకం కలిగించిందని సీఎం వివరించారు. ఇదిలావుంటే ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణాన్ని ఆర్ఎస్ ప్రవీణ్ ఎందుకు తప్పుపడుతున్నారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. బీఆర్ఎస్‌లో చేరగానే ఆర్ఎస్ ప్రవీణ్ ఆలోచన విధానం మారిందని రేవంత్ అన్నారు. ఎస్సీ, ఎస్టీలు ఇంకా బానిసలుగానే బతకాలని భావిస్తున్నారా అని సీఎం నిలదీశారు. పదేండ్లలో బర్రెలు, గొర్రెలు ఇచ్చాడే తప్ప మంచి చదువు ఇచ్చారా అని సీఎం ప్రశ్నించారు. విద్యా వ్యవస్థలో మార్పులపై ఎంతో ఆలోచించామని, నిపుణులు, మేధావులతో ఎంతో చర్చించానని సీఎం చెప్పారు. మేధావులతో చర్చించాకే ఈ స్కూళ్ల నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందిస్తామని, విద్యా ప్రమాణాలు పెంచడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వం 5 వేల ప్రభుత్వ స్కూళ్లను మూసివేసిందని, పేదలను విద్యకు దూరం చేయాలని బీఆర్ఎస్ కుట్ర పన్నిందని సీఎం ఆరోపించారు. ఎలాంటి వివాదం లేకుండా టీచర్ల బదిలీలు చేపట్టామని, అర్హులైన టీచర్లందరికీ ప్రమోషన్లు, బదిలీలు చేశామని డీఎస్సీ నియామకాలను గుర్తు చేశారు. విద్యార్థుల భవిష్యత్ కోసమే యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్‌ను తీసుకొచ్చినట్లు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. బుర్రా వెంకటేశం లాంటి వ్యక్తులు రెసిడెన్షియల్ స్కూళ్లలోనే చదివారని గుర్తుచేశారు. రూ.22 లక్షల కోట్లు ఖర్చు చేసిన కేసీఆర్ పాఠశాలలను బాగు చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. పదేండ్లలో కేసీఆర్ రూ.7 లక్షల కోట్లు అప్పు చేశారని, రెసిడెన్షియల్ స్కూళ్లలో మౌలిక వసతులు కల్పించాలనే కనీస ఆలోచన చేయలేదని కేసీఆర్ పాలనపై సీఎం రేవంత్ మండిపడ్డారు. రేవంత్ సర్కార్ 28 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. స్థానిక ఎమ్మెల్యే తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఏపీకి మరో తుఫాను ముప్పు

### దక్షిణ బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం

**అమరావతి :**

ఏపీకి మరో తుఫాను ముప్పు పొంచి ఉంది. దక్షిణ బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనతో రానున్న నాలుగు రోజుల్లో పలు జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఇది క్రమంగా అల్పపీడనంగా బలపడ నుందని వాతావరణ శాఖ హెచ్చరిక చేసింది.. అది ఈ నెల 13 నుంచి 15 మధ్య వాయు గుండంగా రూపాంతరం చెంది, ఈ నెల 17 నాటికి ఏపీ సమీపంలోనే తీరం దాటవచ్చని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. అల్పపీడనం క్రమేణా బలపడి తుఫానుగా మారే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు భావిస్తున్నారు. ఈ నెల 15, 16 తేదీల్లో దక్షిణ కోస్తా ? ఉత్తర తమిళనాడు మధ్య తీరం తాకవచ్చని అంచనా వేస్తున్నారు. అల్ప పీడనం ఏర్పడిన తరువాత దీని కదలిక పైన పూర్తి స్పష్టత వస్తుందని వెల్లడిరచారు. అల్పపీడనం తీవ్ర వాయు గుండంగా బలపడి, ఈ నెల 17 నాటికి ఏపీలోనే తీరం దాటవచ్చని భారత వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ ప్రభావంతో రానున్న నాలుగు రోజుల్లో ఏపీలోకి దక్షిణ కోస్తా ప్రాంతంలో పాటుగా ఉత్తర తమిళనాడులో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ప్రధానంగా ఏపీలోని గోదావరి జిల్లాలతో పాటుగా సీమ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ అంచనాగా వెల్లడిరచింది. అదే విధంగా ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటుగా కఅష్ణ, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, నెల్లూరు, వైయస్ఆర్, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లోనూ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ రోజు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కరిసే అవకాశం ఉందని వెల్లడిరచింది. తుఫాను ప్రభావంతో రాష్ట్రంలోని దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో ఈ నెల 14 నుంచి 16 వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు భావిస్తున్నారు. ఇదే సమయంలో అరేబియా సముద్రంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర అల్పపీడనంగా బలపడిరది. కర్నాటక, గోవా తీరాలకు సమీపంలో కేంద్రీకఅతమై ఉన్నట్లు ఐఎండీ వెల్లడిరచింది. ఇది వాయవ్య దిశగా కదులుతూ రెండు లేదా మూడు రోజుల్లో మధ్య అరేబియా సముద్రంలో వాయుగుండంగా బలపడుతుందని తెలిపింది.

## దసరా ఉత్సవాలకు బ్రిటిషర్ల ప్రోత్సాహం

### ఆయుధంగా వాడుకున్న రాబర్ట్ క్లైవ్

**కోల్‌కతా :** రాబర్ట్ క్లైవ్ సారథ్యంలోని ఈస్టిండియా కంపెనీ సేన 1757లో జరిగిన ప్లాసీ యుద్ధంలో బెంగాల్ నవాబు సిరాజుద్దౌలాను ఓడిరచి బెంగాల్‌పై పట్టు సంపాదించింది. భారత్‌లో తొలి విజయానికి ప్రతీకగా దుర్గామాతకు పూజచేసి విజయోత్సవం జరుపుకున్న ఈ ఉత్సవాలు క్రమంగా జాతీయో ద్యమానికి ఊతమయ్యాయి. అంతకుముందు ఇళ్లకే పరిమితమైన ఈ దసరా నవరాత్రులు క్రమంగా సామాజిక రూపం దాల్చటం కీలక పరిణామం. ఈస్టిండియా రాకతో బెంగాల్‌లో కీలక భూమిక పోషించిన జమీందార్లు, సంపన్నులు తమ ఆధిపత్యాన్ని, ప్రభుత్వంలో పట్టును, దర్పాన్ని చాటడానికి ఈ ఉత్సవాలను వేదికలుగా చేసుకున్నారు. తమ అధికారానికి కూడా ఈ ఉత్సవాలు దోహదం చేస్తుండటంతో ఈస్టిండియా కంపెనీ అధికారులూ ప్రోత్సహించారు. గవర్నర్ జనరల్ లార్డ్ వెస్లీ కాళీమాతకు గౌరవ ప్రదంగా తొమ్మిది తుపాకుల శాల్యూట్‌ను ప్రవేశపెట్టారు. అలా జమీందార్ల పర్యవేక్షణలో సాగిన దుర్గాపూజ జాతీయోద్యమం ప్రభావంతో సామాన్య ప్రజల ఉద్యమంగా మారింది. 1919లో జమీందార్లకు సంబంధం లేకుండా సామాన్య ప్రజానీకం దుర్గాపూజ నిర్వహించింది. దీన్ని బరోయారి (12 మందితో చేసిన) పూజ అంటారు. బాగ్‌బజార్‌లో సర్వజనపూజ మొదలైంది. వీటిలో క్రమంగా జాతీయోద్యమ నాయకులు, విప్లవనాయకులు కూడా ప్రవేశించారు. 1930లో కోల్‌కతా మేయర్‌గా ఉన్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ సర్వజన పూజను ముందుండి నడిపించారు.

## టాటా ట్రస్ట్స్ ఛైర్మన్‌గా నోయల్ టాటా

### బోర్డు ఏకగ్రీవ నిర్ణయంతో ఊహాగానాలకు చెక్

ముంబై :

టాటా ట్రస్ట్స్ ఛైర్మన్‌గా నోయల్ టాటా నియమితులయ్యారు. రతన్ టాటా తుదిశ్వాస విడిచిన నేపథ్యంలో ఆయన వారసుడిగా నోయల్ టాటాను ఎంపిక చేస్తూ బోర్డు నిర్ణయం తీసుకుంది. నోయల్ రతన్ టాటాకు వరసకు సోదరుడు అవుతారు. సవతి తల్లి సిమోన్ టాటా కుమారుడు. ఆయన ఇప్పటికే టాటా గ్రూపులోని పలు కంపెనీల్లో వివిధ కీలక హోదాల్లో బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ట్రెంట్, వోల్టాస్, టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్, టాటా ఇంటర్నేషనల్ కంపెనీలకు ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. టాటా స్టీల్, టైటాన్‌కు వైస్ ఛైర్మన్‌గానూ ఉన్నారు. శ్రీ రతన్ టాటా ట్రస్ట్ బోర్డులోనూ నోయల్ సభ్యుడిగా ఉన్నారు. టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్‌లో టాటా ట్రస్ట్స్‌కే అత్యధికంగా 66శాతం వాటా ఉంది. అందువల్ల టాటా టస్ట్ ఛైర్మన్ హోదాలో ఉన్న వ్యక్తి.. గ్రూపు కంపెనీల కార్యకలాపాలు, వృద్ధి నిర్ణయాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ఇప్పటివరకు టాటా ట్రస్ట్స్ ఛైర్మన్‌గా రతన్ టాటా ఉన్నారు. ఆయన మరణంతో టాటా ట్రస్ట్స్ ఛైర్మన్ పదవి ఖాళీ అయ్యింది. ఇప్పుడు ఈ బాధ్యతలను నోయల్ టాటాకు అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ పదవి విషయంలో తొలుత వేర్వేరు పేర్లు వినిపించినప్పటికీ.. నోయల్ టాటాకే పగ్గాలు అప్పగించడం విశేషం. 1991లో రతన్ టాటాకు టాటా గ్రూప్ బాధ్యతలు అప్పగించారు. అప్పుడే ఆయన టాటా ట్రస్ట్స్ ఛైర్మన్ పదవి చేపట్టారు. టాటా గ్రూప్‌లోని రిటైల్ కంపెనీ ట్రెంట్, టాటా ఇంటర్నేషనల్ లిమిటెడ్, టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్‌కు ఛైర్మన్‌గా / టాటా స్టీల్, టైటన్‌లకు వైస్ ఛైర్మన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ట్రెంట్ హయాంలో సాధించిన విజయాలు సర్వత్రా ప్రశంసలు అందుకున్నాయి. ట్రెంట్ మార్కెట్ క్యాప్ రూ.2.93 లక్షల కోట్లకు చేరుకుంది. నోయెల్ టాటా ఆగస్టు 2010 నుంచి నవంబర్ 2021 వరకు టాటా ఇంటర్నేషనల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా కూడా ఉన్నారు. ఆయన పదవీ కాలంలో కంపెనీ టర్నోవర్ 500 మిలియన్ డాలర్ల నుంచి 3 బిలియన్ డాలర్లకు పెరిగింది.

## ప్రపంచంతో తెలంగాణ బిడ్డలు పోటీపడేలా విద్య

### ఎంత ఖర్చయినా వెనక్కి తగ్గే ప్రసక్తి లేదు

### రఘునాథపాలెంలో స్కూల్ శంకుస్థాపనలో మంత్రి తుమ్మల

ఖమ్మం :

ప్రపంచంతో తెలంగాణ బిడ్డలు పోటీపడేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్'కు శ్రీకారం చుట్టారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఎంత ఖర్చయినా సీఎం రేవంత్ రెడ్డి పట్టుదలతో నాణ్యమైన విద్య అందించేందుకు ఈ పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు మంత్రి తుమ్మల శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. 'ఒక్కో పాఠశాలకు రూ.350కోట్ల వరకూ ఖర్చు చేసి భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా యంగ్ ఇండియా ఇంటిగ్రేడెట్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నాం. మె?దటి విడత కింద నేడు 28 నియోజకవర్గాల్లో రూ.5వేల కోట్లతో పాఠశాలలకు శంకుస్థాపన చేశాం. రఘునాథపాలెం వద్ద అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన స్వామినారాయణ ట్రస్టు స్కూల్ ఏర్పాటు చేస్తున్నారు. ఇందిరమ్మ రాజ్యంతోనే సంక్షేమ రాజ్యం సాధ్యమని ముందే చెప్పాం. రూ.18వేల కోట్లతో రైతు రుణమాఫీ చేశాం. రెండు లక్షలపైన రుణం ఉన్న రైతులకూ మాఫీ చేస్తాం. పిల్లల చదువు, రైతులకు భరోసాతో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన సాగుతోందని అన్నారు.

## ఆయుధ పూజకు ప్రాధాన్యం

### వాహన పూజలకూ ప్రత్యేకత

హైదరాబాద్ :

దసరా రోజున లోహ పరికరాలను, ఆయుధాలను పూజించే సాంప్రదాయం ఉంది. ఆధునిక కాలంలో వాహనాలను కూడా పూజిస్తున్నారు. వాహనాలను శుభ్రం చేసి దసరా రోజు పూలదండ వేసి పూజలు చేస్తున్నారు. పోలీస్ స్టేషన్లు, బరాక్స్‌లలో కూడా ఆయుధాలను పూజించడం ఆనవాయితీగా మారింది. దీనికి కూడా దుర్గాదేవి లోహుడు అనే రాక్షసుని వధిస్తే లోహం పుట్టిందని .. అందుకనే దసరా రోజున లోహపరికరాలని పూజించే ఆనవాయతీ వచ్చిందని చెబుతారు. దుర్గ అంటే దుర్గములను తొలగించేది అని అర్ధం. దుర్గేయురాలు కనుక దుర్గ అయింది. పురాణాల ప్రకారం దుర్గ అంటే అర్ధం ఏమిటంటే దుర్ అంటే దుఃఖం, దుర్భిక్షం, దుర్వ్యసనం, దారిద్య్ర మొదలైనవి. 'గ' అంటే నశింపచేసేది. కనుక దుర్గను ఆరాధించడం వలన దుష్టశక్తులు, భూత, ప్రేత, పిశాచ, రాక్షసుల బాధలు దరిచేరవు అని నమ్మకం. అందుకనే నవరాత్రులు తొమ్మిది రోజుల్లో మొదటి మూడు రోజులు దుర్గారూపాన్ని ఆరాధించి అరిషడ్వర్గాలను.. తర్వాత మూడు రోజులు లక్షి రూపాయలను ఆరాధించి సిరిసంపదలను, చివరి మూడు రోజులు సరస్వతి దేవి రూపాలను ఆరాధించి జ్ఞానాన్ని పొందుతారని పెద్దల నమ్మకం. ఈ తొమ్మిది రోజులు దుర్గసహస్రనామ పారాయణము అత్యంత ఫలవంతం. అంతేకాదు'దుం' అనే బీజాక్షరముతో కలిపి దుర్గాదేవిని పూజిస్తారు. ఈ దుర్గాష్టమి సోమవారం రోజున వస్తే అత్యంత శ్రేష్టమైన రోజుగా భావిస్తారు. దసరా నవరాత్రి దీక్షలో అతి ముఖ్యమైనది తిది నవమి. ఈ తొమ్మిదవ రోజు మంత్ర సిద్ది కలుగును. కనుక 'సిద్ధదా' అని నవమికి పేరు. ఈ మహర్నవమి రోజున దేవి ఉపాసకులు అంతవరకు తాము చేసిన జపసంఖ్య ఆధారంగా హోమాలు చేస్తారు. ఇలా చేయడం వలన సర్వసిద్ధుల సర్వాభీష్ట సంసిద్ధి కలుగుతుందని నమ్మకం. ఈ మహర్నవమి రోజున క్షత్రియులు, కార్మికులు, వాహన యజమానులతో పాటు కులవృత్తులవారు తమ తమ ఆయుధాలను, పని ముట్లను పూజిస్తారు. విజయదశమి: దసరా నవరాత్రులలో చివరి రోజు విజయ దశమిగా జరుపుకుంటారు. ఆశ్వయుజ దశమికి శ్రవణా నక్షత్రంతో కలిస్తే విజయా అనే సంకేతం అని అర్ధం. అందుకనే దీనికి 'విజయదశమి అనే పేరు వచ్చింది. ఇలా నవరాత్రులు భక్తీ శ్రద్దలతో అమ్మవారిని పూజించి అమ్మ దయకు పాత్రులవుతారు. అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే భావిస్తారు అమ్మవారు భక్తులు .



# యువత స్వయంకృషితో వ్యాపారం వైపు
# అడుగులు వేయడం అభినందనీయం

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 11 (నినాదం న్యూస్ ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 - గాజుల రామారం డివిజన్ గాజుల రామారంలో రాచకొండ రజక ధోబీ ఘాట్ వద్ద రాచకొండ సాయి కుమార్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ మహాకాల్ లాండ్రి సర్వీసెస్" అధునాతన లాండ్రీని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత స్వశక్తితో వ్యాపారం వైపు అడుగులు వేసి అభివృద్ధిని సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, మూసా ఖాన్, ఇమ్రాన్ బేగ్, చెట్ల దివాకర్, బోయిని మహేష్, సమ్మయ్య యాదవ్, నారాయణ, లక్ష్మణ్, సయ్యద్ అసిఫ్, ప్రవీణ్, ప్రసాద్, జునైద్, గౌస్, మహిళా అధ్యక్షురాలు సంధ్యా రెడ్డి, దుర్గా, రజక సంఘం సభ్యులు రాచకొండ నర్సింగ్ రావు, సత్తయ్య, గోపాల్, రాజు, సంతు, సింగారం మల్లేష్, జూకంటి విజయ్ తదితరులు పాల్గొన్నారు.




## జగద్గిరిగుట్టలో అమ్మవారి మండపాన్ని
## సందర్శించిన ఎంపీ ఈటల రాజేందర్



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 11 (నినాదం న్యూస్ ) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం సర్కిల్ జగద్గిరిగుట్ట లో శ్రీ దుర్గా మాత అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి పూజకు మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ కుత్బుల్లాపూర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ జెకె శేఖర్ యాదవ్ తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలు అష్టైశ్వర్యాలతో ఆనందమే జీవితం గడిపేలా ఆశీస్సులు అందించాలని అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం మండప నిర్వాహకులు ఆలయ అర్చకులు వేదమంత్రాల మధ్య ఎంపీ ని ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పున్నారెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సుధా, నాయకులు సురేష్ రెడ్డి, మహేందర్, ప్రమోద్, అరుణ్ జా, జ్ఞానాన్లల్, అశోక్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సుఖసంతోషాలతో దసరా పండుగ జరుపుకోవాలి

- జవహర్ నగర్ మాజీ మేయర్ మేకల కావ్య



**జవహర్ నగర్, అక్టోబర్ 11(నినాదం న్యూస్ ) :** ప్రజలంతా దసరా పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని మాజీ మేయర్ మేకల కావ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంస్కృతి, సంప్రదాయాలకు నిలయంగా తెలంగాణ నిలుస్తుందని, బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే పండుగలకు అత్యధిక ప్రధాన్యతనిస్తూ పెద్దపీఠ వేసిందని తెలిపారు. పేద, ధనిక తేడా లేకుండా అందరికి పండుగ రోజు కొత్త బట్టలు ఉండాలని మాజీ సీఎం కేసీఆర్ ప్రతీఏటా ఆడబిడ్డలకు బతుకమ్మ చీరలు అందజేసేవారిని గుర్తు చేశారు. దగాపడ్డ తెలంగాణను అనాతి కాలంలోనే మాజీ సీఎం కేసీఆర్ సారథ్యంలో అద్భుతమైన ప్రగతిని సాధించి దేశానికే మాడల్ నిలిచిందన్నారు. మహిళల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపట్టిన పథకాలు నోటి మాటలకే పరిమతం అయ్యాయని పేర్కొన్నారు.

## ఒకే ఆవరణలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ గురుకులాలు

- సమీకృత గురుకుల నిర్మాణానికి భూమిపూజ చేసిన అధికారులు




**కొడంగల్ నినాదం :** విద్యా వ్యవస్థను మెరుగుపరచి, అసమానతలను రూపుమాపడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఆర్ గురునాథ్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజు పాత కొడంగల్ పరిసర ప్రాంతంలో యువ భారత్ సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణానికి జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జీ తిరుపతి రెడ్డి లతో కలిసి భూమి పూజ గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను పటిష్టపరిచేందుకు సమీకృత గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో, అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాల నిర్మాణాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అత్యాధునికంగా నిర్మించే సమీకృత గురుకుల పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ , మైనార్టీ విద్యార్థులకు ఒకే ఆవరణలో భోధన చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కొడంగల్ లో 20 ఎకరాల్లో నిర్మాణాలు చేపట్టి ప్రతి తరగతిలో డిజిటల్ స్మార్ట్ బోర్డులు, కంప్యూటర్ సెంటర్ లు, లైబ్రరీలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. కుల, మత, వర్గ అంతరాలు లేని విద్యా సౌధంలో క్రీడలను ప్రోత్సహించేలా క్రికెట్, ఫుట్ బాల్ గ్రౌండ్స్ తో పాటు బాస్కెట్ బాల్, టెన్నిస్ కోర్టులను ఏర్పాటుచేసి విద్యార్థులను విద్యతోపాటు క్రీడల్లో రాణించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... చరిత్రలో ఎక్కడ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ నియామకాలు చేపట్టిందన్నారు. తెలంగాణ అభివృద్ధికై ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తూ ప్రత్యేకంగా ఉన్నతాధికారులతో కూడిన విద్యా కమిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు వీలుగా వైద్య విద్యతో పాటు ఉద్యోగ భృతి పొందే విధంగా అవకాశ కల్పించేందుకు సాంకేతిక , నైపుణ్యత అభివృద్ధికై శిక్షణ సంస్థలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, ఆర్ అండ్ బి ఎస్ఇ వసంత నాయక్, ఇఇ శ్రీధర్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఇఇ ఉమేష్, డిఎస్వొ డబ్ల్యూఓ మల్లేశం, డిటిడబ్ల్యూఓ హనుమంతరావు, బిసిడబ్ల్యూఓ ఉపేందర్, తహసిల్దార్ విజయ్ కుమార్ మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ ఉషా రాణి, కమిషనర్ బలరాం నాయక్ లతో పాటు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పీఎస్ సునంద ఆసుపత్రిని సందర్శించిన ఎంపీ డీకే అరుణ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, (నినాదం న్యూస్) అక్టోబర్ 11:** నారాయణ పేట పట్టణంలో గల పిఎస్ సునంద మల్టిస్పెషాలిటి ఆసుపత్రిని శుక్రవారం ఎంపి డీకే.అరుణ సందర్శించారు. నారాయణపేట లాంటి మారుమూల ప్రాంతంలో సరైన వైద్య సౌఖర్యాలు లేక ఆధునిక వైద్య వసతులు లేక పాలమూరు,హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లే ప్రజలకోసం ఆధునిక హంగులతో, అధునాతన వైద్య సౌఖర్యాలతో స్వంత భవనాన్ని నిర్మించి ఇక్కడి ప్రాంత ప్రజలకు వైద్యసేవలు కొనసాగిస్తున్న ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డా.ప్రసాద్ శెట్టి ని ఎంపి డీకే అరుణ అభినందించారు. డా.ప్రసాద్ శెట్టి సతీమణి డా.దీపికా శెట్టి లాంటి సామాజిక స్పృహ గల వ్యక్తులు మాతృభూమి సేవలో తరించడం చాలా గొప్ప విషయమని ఇలాంటి వ్యక్తులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని అన్నారు. అలాగే ఈరోజు నుంచి సైకియాట్రిస్ట్ సేవలు అందుబాటులోకి తేవడం ద్వారా వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్ళవలసిన అవసరం ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు రతంగ్ పాండు రెడ్డి,జిల్లా అధ్యక్షులు పగడాకుల శ్రీనివాస్,నాగురావ్ నామాజీ, ఆర్య వైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు ఉమేష్ గుప్త, రఘువీర్ యాదవ్, నర్సన్ గౌడ్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సత్య రఘుపాల్ రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

- సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా



**శేరిలింగంపల్లి అక్టోబర్ 11(నినాదం) :** ప్రతినిధి కొండాపూర్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా హిందువుల ముఖ్యమైన పండుగ. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు పదవ రోజు విజయదశమి కలసి దసరా జరుపుకుంటారు. ఇది ముఖ్యముగా శక్తి ఆరాధనకు ప్రాధాన్యత ఇచ్చే పండుగ. దుర్గామాత ఆశీర్వాదాలు ప్రజలందరికీ ఉండాలని, సుభిక్షంగా ఉండాలని, సిరిసంపదలు వెల్లివిరియాలని దుర్గామాతను వేడుకుంటున్నానని తెలిపారు.

## ఆర్టీసీని ఆదరిస్తున్న అందరికి దసరా శుభాకాంక్షలు

- ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినోద్ కుమార్, రీజినల్ మేనేజర్ ఖుస్రో షా ఖాన్




**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 11 (నినాదం న్యూస్):** ఆర్టీసీ అభ్యున్నతి కోసం సంస్థను ఆదరిస్తూ చేయూతనందిస్తున్న పాలకులు, ప్రయాణికులు, ప్రజలు, అధికారులు సిబ్బందికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినోద్ కుమార్, సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్ ఖుస్రో షా ఖాన్ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనునిత్యం ప్రజా రవాణా కోసం పనిచేస్తున్న ఆర్టీసీ సంస్థ నిత్యం లక్షలాది మంది ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఆర్టీసీని ప్రజాదరణ పొందుటకు యాజమాన్యం వినూతన పథకాలు ప్రవేశ పెడుతూ ప్రజల ఆదరణ చురగొంటుందన్నారు. ఆర్టీసీ సంస్థను నష్టాలనుండి బయట పడగొట్టుటకు ప్రభుత్వము, యాజమాన్యం ప్రవేశ పెడుతున్న ప్రణాళికలను అమలు పరచుటకు సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ఆర్టీసీ సంస్థ మనుగడను కాపాడుతూ ప్రజాదరణ పొందుటకు చేస్తున్న కృషిని అభినందించారు. ఎల్లవేళలా ప్రజలకు సేవలు అందిస్తున్న ఆర్టీసీ సంస్థను కాపాడుకుంటేనే ప్రజలకు ప్రయాణికులకు మరింత సేవలు అందించుటకు ఉపయుక్తంగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ప్రైవేటు వద్దు ఆర్టీసీఏ ముద్దు,ఆర్టీసీ ముద్దు, సురక్షిత ప్రయాణానికి ఆర్టీసీ సంస్థ సేవల ఆవశ్యకతను ఈ సందర్భంగా ఈ డి వినోద్ కుమార్, ఆర్ ఎం ఖుస్రో షా ఖాన్ వివరించారు. ఆర్టీసీ మనుగడ సాధించుటకు ప్రయాణికుల ఆదరణతో పాటు, బస్సులను కండిషన్లో ఉంచుటకు మెకానికుల సామర్థ్యం, డ్రైవర్, కండక్టర్ల సమన్వయ సహకారం, స్నేహపూర్వక విధానాలు ఎంతగానో దోహదపడతాయని వారు తెలిపారు.

## ఘనంగా ఆలంపల్లి అనంతపద్మనాభ స్వామి గరుడ వాహన ఊరేగింపు

- స్వామి వారి వాహనసేవలో రాష్ట్ర బీసీ కమీషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 11 నినాదం న్యూస్:** వికారాబాద్ లో దసరా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. పెరుగు బసంతం సందర్భంగా ఆలంపల్లి అనంతపద్మనాభ స్వామి వారి గరుడ వాహనం పైన ఊరేగించారు. రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ స్వామి సేవలో పాల్గొని పల్లకిని మోశారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా ప్రజలకు దసరా శరన్నవరాత్రి మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దుర్గామాత అశ్వీస్సులతో ప్రజలంత సుఖసంతోషంగా ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆలయ ఇఓ నరేందర్, ట్రస్ట్ చైర్మన్ పద్మనాభం, అనంతగిరి పంతులు కౌన్సిలర్లు సుధాకర్ రెడ్డి కిరణ్ పటేల్, పావని శేఖర్ రెడ్డి, సురేష్ గౌడ్, రామస్వామి, నాయకులు శంకర్ , కేదర్ నాథ్, మోహన్ గౌడ్, గ్రామ పెద్దలు బస్వలింగం పటేల్, గుర్రం రాములు, పటేల్ మల్లేశం శ్యామ్ రెడ్డి, శరత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి , విజయ్, వికారాబాద్ గంజ్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## యువ బంగారు వ్యాపారవేత్త సరాఫ్ రాజు గుండెపోటుతో మృతి

- మూగబోయిన సరాఫ్ బజార్
- మిన్నంటిన కుటుంబ సభ్యుల రోదనలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, (నినాదం న్యూస్) అక్టోబర్ 11:** నారాయణపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు బంగారు బాలప్ప జ్యువెలర్స్ కుటుంబానికి చెందిన యువ వ్యాపారవేత్త సరాఫ్ రాజు(51) ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందారు. సుభాష్ రోడ్ లో గల తన ఇంట్లో ఉదయం పూట టీ త్రాగి పైన ఉన్న తన బెడ్ రూమ్ లోకి వెళ్లి పడుకోవడం జరిగింది. 11 గంటల సమయంలో ఇంట్లో పనిమనిషి టీ తీసుకొని లేపగా లేవకపోవడంతో అనుమానంతో కుటుంబ సభ్యులకు తెలియజేశారు. అంతలోపు కుటుంబ సభ్యులు హుటాహుటిన పైకి వెళ్లి చూడగా ఎంతకు లేవకపోవడంతో స్థానిక వైద్యులు డాక్టర్ మల్లికార్జున్ ను 12 గంటలకు పిలిపించారు. డాక్టర్ వచ్చి పరీక్షించగా ఎలాంటి చలనం లేకపోవడంతో శ్వాస ఆగిపోయిందని నిద్రలోనే గుండెపోటుతో చనిపోయినట్టు నిర్ధారించారు. అప్పటికి చనిపోయి గంట పైనే అవుతుందని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఈ సంఘటన పట్టణంలో దావణంలోగా వ్యాపించింది. ఎటు చూసినా ఇదే చర్చ, క్షణాల్లో సరాఫ్ బజార్ మూగబోయింది. మృతునికి భార్య కవిత(48), కుమారుడు పాల్గుణ(15) పదవ తరగతి చదువుతున్నాడు. భార్య, కుమారుని, కుటుంబ సభ్యుల రోదనలు పలువురుని కలిచివేశాయి. పట్టణంలో మృతుడు సరాఫ్ రాజుకు అజాత శత్రువు అని చాలా మంచి పేరు ఉంది. ఎవరికి ఏ ఆపద వచ్చినా తన వంతు సహాయం చేస్తూ ఉండేవాడని, సామాజిక సేవా కార్యక్రమాలకు ఎన్నో విరాళాలు ఇచ్చారని, గుడులకు గోపురాలకు పెద్ద ఎత్తున విరాళాలు ఇచ్చారని, అందరికీ తలలో నాలుక వలె ఉండేవారని పలువురు కంటతడి పెడుతూ కొనియాడారు. ఇదే సంవత్సరం ఎనిమిది నెలల క్రిందట మృతుని బాబాయ్ కాంతు చనిపోయారు. మళ్లీ నెల తర్వాత(ఏడు నెలల క్రితం) తండ్రి సరాఫ్ కృష్ణ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఈయన గతంలో రెండు పర్యాయాలు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా నారాయణపేట నియోజకవర్గంలో పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పుడు గుండెపోటుతో సరాఫ్ రాజు మృతి చెందడంతో ఈ సంవత్సరంలోనే 9 నెలల కాలంలో ముగ్గురు చనిపోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు,పలువురు పట్టణవాసులు జీర్ణించుకోలేకపోతున్నారు.

## వృద్ధాశ్రమంలో నిత్యావసర సరుకుల పంపిణీ

- అనాథ వృద్ధులను ఆదుకోవాలి
- సీనియర్ పాత్రికేయుడు మామిడి సోమయ్య




**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 11 (నినాదం న్యూస్) :** సమాజంలో అయినవారి ఆదరణ లేక అనాథలుగా మారుతున్న వృద్ధులను సమాజం ఆదుకోవాలని సీనియర్ పాత్రికేయుడు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, మహానది పత్రిక ఎడిటర్ మామిడి సోమయ్య తెలిపారు. అందరు ఉన్నా కొందరు తల్లిదండ్రులు ఎవరూ లేని అనాథలుగా మారుతున్నారని, తల్లిదండ్రులను అనాథలను చేయడం సరైంది కాదని అన్నారు. శుక్రవారం మామిడి సోమయ్య తండ్రి కీర్తి శేషులు మామిడి రామయ్య 14వ వర్ధంతి సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గంలోని మన్సూరాబాద్ వివేకానంద నగర్ లో స్పందన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఉచిత వృద్ధాశ్రమంలో వృద్ధుల కోసం నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ నిరుపేద అనాథ వృద్ధులను చేరదీసి వారికి ఆశ్రయం కల్పించి సేవలు అందిస్తున్న స్పందన ఫౌండేషన్ ఆశ్రమం నిర్వాహకులను అభినందించారు. మామిడి సోమయ్య కీర్తి శేషులు మామిడి రామయ్య పేరిట ఏర్పాటు చేసిన మామిడి రామయ్య ఫౌండేషన్(ఎంఆర్ ఎఫ్ ) ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఆయన వర్ధంతి రోజున సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ఇతర సందర్భాల్లో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సమాజంలో ఇలాంటి అనాథ వృద్ధులను, పిల్లలను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని మామిడి సోమయ్య కోరారు.

## జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఆయుధ పూజ, వాహన పూజ




**నారాయణపేట జిల్లా ప్రతినిధి, (నినాదం న్యూస్) అక్టోబర్ 11:** విజయదశమి పండగను పురస్కరించుకుని నారాయణపేట జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో శుక్రవారం ఆర్ఐ నరసింహ ఆయుధ పూజ, ఎంటిఓ ఆర్ఎస్ఐ శివశంకర్ వాహన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ నరసింహ మాట్లాడుతూ... విజయదశమి పండగ సందర్భంగా జిల్లా ప్రజలకు, అధికారులకు ముందుగా విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగను జరుపుకుంటారన్నారు. చెడును పారద్రోలెందుకు పోలీస్ విభాగం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో పండగను జరుపుకోవాలని తాము అనుకున్న పనులు విజయవంతం అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ఎస్ఐ లు, అర్ముడు రిజర్వు పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ సిబ్బందికి వస్త్రాలు పంపిణీ



**చేవెళ్ల అక్టోబర్11(నినాదం న్యూస్):** దసరా పండుగ సందర్భంగా చేవెళ్ల మండలం ముడిమ్యాల గ్రామ గ్రామపంచాయతీ లో పనిచేసే సిబ్బందిని గోనె కరుణాకర్ రెడ్డి సన్మానించారు. అనంతరం వారికీ నూతన వస్రాలను వితరణ చేసి డబ్బులు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ లో కార్మికులు చేసే సేవలు అభినందనియమని అన్నారు. ఈ కార్యక్రమంలో రామాలయం కమిటీ చైర్మన్ వంగ శ్రీధర్ రెడ్డి గారు మాజీ వార్డ్ నెంబర్లు ఊరటి వెంకటేష్ బి శివకుమార్ మరియు గ్రామ నాయకులు కావాలి రమేష్ నాందారు రాములు పాల్గొన్నారు.

## చండీయాగం పూర్ణాహుతిలో పాల్గొన్న కొలను శ్రీనివాసరెడ్డి




**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 11 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో మహానవమి సందర్భంగా పూజారులు వేద పండితులు ఘనంగా చేపట్టిన చండీయాగం మహా పూర్ణాహుతి సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి హాజరైనారు. నిజాంపేట ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలు, భోగభాగ్యాలు కలగాలని, ఆరోగ్యవంతులై జీవనం గడపాలని ఆలయ ధర్మకర్త కొలన్ తేజ శ్రీనివాస్ రెడ్డి దంపతులు పది రోజులుగా జరుగుతున్నటువంటి మహా చండీయాగానికి మహా పూర్ణాహుతిని జరిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల క్షేమమే మా సంకల్పం అన్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో కొలన్ భద్రారెడ్డి, పంగా శ్రీనివాస్ రావు ఆలయ ప్రధమ పూజారి సత్యం పంతులు, మల్లేష్, బిర్ర చందు,దేవేందర్, ప్రేమ్ కుమార్, ప్రశాంత్ రెడ్డి, రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

## దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 11 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సుభాష్ నగర్130 డివిజన్ పరిధిలోని ఫాక్స్ సాగర్ లో సౌధం రాయ్ ఆధ్వర్యంలో నెలకొల్పిన అమ్మవారి విగ్రహాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ఆయన వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ద్వారంపూడి నాగి రెడ్డి, బాలాజీ, సాయి రాజ్ వర్మ, భాస్కర్ రెడ్డి, మహిళ నాయకురాలు తులసి, యువజన నాయకులు శ్యామ్ ,వెంకట్పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోల కేంద్రాలపై సమీక్ష



**కారేపల్లి అక్టోబర్ 11 (నినాదం న్యూస్):**
కారేపల్లి మండలంలో ఏర్పాటు చేయనున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలపై మండల స్పెషల్ ఆఫీసర్ నవీన్ బాబు శుక్రవారం వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం ఏర్పాటు చేయనున్న ధాన్యం కొనుగోలు ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేపట్టాలని సూచించారు. మండలంలో ఐదు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ ఎం. సంపత్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి బట్టు అశోక్, ఎంపీఓ రవి ప్రసాద్, సీఈఓ బొల్లు హనుమంతరావు ఏఈఓలు, సీసీలు, సహకార సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆలయంలో మహ అన్న ప్రసాదం

- ప్రారంభించిన సీఐ,ఎస్ఐ





**కారేపల్లి అక్టోబర్ 11 (నినాదం న్యూస్):**
కారేపల్లి మండల కేంద్రంలోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జరుగుతున్న కార్యక్రమాలలో బాగంగా శుక్రవారం మహా అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మహా అన్న ప్రసాద కార్యక్రమాన్ని కారేపల్లి రూరల్ సిఐ బి తిరుపతిరెడ్డి, ఎస్సై ఎన్ రాజారాం, ఆలయ చైర్మన్ తురక నారాయణ ఆధ్వర్యంలో ప్రారంభించారు. బిహెచ్ఈఎల్ జనరల్ మేనేజర్ గుగులోతు రవి రాధా దంపతుల సహకారంతో అన్నప్రసాద కార్యక్రమంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం మంచి కార్యక్రమంగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వైద్యాధికారి సంఘమిత్ర బాధ్యతలు స్వీకరణ

**ఆళ్లపల్లి అక్టోబర్ 11 నినాదం న్యూస్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిఎంహెచ్ఓ భాస్కర్ నాయక్ ఆదేశాల మేరకు ఆళ్లపల్లి ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో వైద్యురాలుగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ సంఘమిత్రని డిడిఓ మండల వైద్యాధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయగా శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకో వాలని ఎల్లవేళలా ప్రజలకు మేము అందుబాటులో ఉంటామని కోరారు.

## కారేపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడికి సన్మానం



**కారేపల్లి, అక్టోబర్ 11 (నినాదం న్యూస్):**
కారేపల్లి మండల కేంద్రంలోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో శుక్రవారం కారేపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భీమవరపు శ్రీనివాసరావును బిహెచ్ఇఎల్ జనరల్ మేనేజర్ గుగులోతు రవి, రాధా దంపతులు ఘనంగా సన్మానించారు. పెద్దమ్మ తల్లి ఆలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న భీమవరం శ్రీనివాసరావును శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీహెచ్ఈఎల్ జనరల్ మేనేజర్ రవి మాట్లాడుతూ కారేపల్లి మండల ప్రెస్ క్లబ్ కు ఎన్నికై క్లబ్బును ఏకతాటిపై నడిపిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న భీమవరపు శ్రీనివాసరావును ఈ విధంగా సన్మానించడం గర్వంగా ఉందన్నారు. భవిష్యత్తులో ఇదేవిధంగా ఉంటూ ప్రెస్ క్లబ్ ఐక్యమత్యాన్ని చాటుతూ సమాజాభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి సహకార సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు,జిల్లా కాంగ్రెస్ నాయకులు బానోత్ రామ్మూర్తి, ఇమ్మడి తిరుపతిరావు, సొసైటీ డైరెక్టర్ దేగల ఉపేందర్, సంతోష్, ఆలయ చైర్మన్ తురక నారాయణ, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విజయ దశమి శుభాకాంక్షలు : ఎస్సై

**పినపాక, అక్టోబర్ 11, నినాదం న్యూస్**



పినపాక మండల ప్రజలకు ప్రజాప్రతినిధులకు అధికారులకు పోలీస్ అధికారులకు పోలీస్ సిబ్బందికి వ్యాపారస్తులకు మీడియా మిత్రులకు ఏడూళ్ళ బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఎస్సై రాజ్ కుమార్ మాట్లాడుతూ రైతులకు పంటలు బాగా పండి అష్ట ఐశ్వర్యాలతో రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. యువత మద్యపానానికి దూరంగా ఉండి చెడు వ్యసనాలకు బానిస కాకుండా ర్యాష్ డ్రైవింగ్ చేయకుండా డ్రైవింగ్ చేసేఅప్పుడు ట్రాఫిక్ రూల్స్ తో పాటు హెల్మెట్ ధరించాలని చెడు మార్గాలను ఎంచుకోనీ బంగారు భవిష్యత్తుని పాడు చేసుకోవద్దని మంచి మార్గంలో నడిచి ఉన్నత చదువులు చదివి రాష్ట్రానికి దేశానికి ఉపయోగపడేలా ఉండాలని యూత్ ని కోరుకుంటున్నాను అని అన్నారు.

## ఘనంగా కళ్యాణ మహోత్సవం

**కోదాడ, అక్టోబర్ 11 (నినాదం న్యూస్):**



అనంతగిరి మండల కేంద్రంలోని పురాతన సుప్రసిద్ధ శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో ప్రతి మాసము నిర్వహిస్తున్న మాస కల్యాణ మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సాధు బ్రహ్మానందం గాయత్రి దంపతులు దాతలుగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల వాస్తవ్యులు గేలియోగానందం, పుష్పలత కర్తలగా వ్యవహరిం చారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కొండపల్లి వాసు బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ అంజి యాదవ్ కతిమాల వెంకన్న, ఓరుగంటి రమేష్, గరిడేపల్లి గోపి ,పిచ్చయ్య, అర్చకులు రామకృష్ణ చార్యులు, రాఘవాచార్యులు, లక్ష్మణచార్యులు భక్తులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా బతుకమ్మ సంబరాలు







ఐద్వా ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు



**పినపాక (అక్టోబర్ 11) నినాదం న్యూస్**
సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిరూపం, ప్రకృతి పండుగైన చివరి రోజు సద్దుల బతు కమ్మ వేడుకలు మండల వ్యాప్తంగా గురువారం, శుక్రవారం రెండు రోజులు సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. సీతారాంపురం పంచాయతీ పెంటన్నగూడెం గ్రామంలో తొమ్మిదవ రోజు శుక్రవారం సాయంత్రం అట్టహాసంగా ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో మహిళలంతా కలిసి మెలసి ఆడి చూపరులను ఉత్తేజపరిచారు. తొమ్మిది రోజుల పాటు గౌరమ్మను కొలుచుకొంటూ బతుకమ్మలు పేర్చి ఆడుతూ,పాడుతూ నేల తల్లి ప్రతి రూప ంగా బొడ్డెమ్మను నిలపగా పువ్వులనే దేవతగా పూజించి జీవితమే వేడుకగా భావించి



పసుపు కుంకుమలు అందంగా మెరువగా తంగేడు పువ్వులు గునుగు పువ్వులు బంతిపూలు గుమ్మడిపూలు రంగురంగు సింగిడి అయి పొలాలన్నీ పచ్చగా చెరువులని నిండుగా ఇంటింట సౌభా గ్యం బతుకు నిచ్చే బతుకమ్మగా మహిళలు సంబురంగా నిర్వహించుకున్న సద్దుల బతుకమ్మ రోజు తీరొక్క పూలతో,అత్యంత భక్తి శ్రద్ధలతో బతుక మ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో… బంగారు బతుక మ్మ ఉయ్యాలో…. అంటూ ఆట పాటలతో ఉయ్యాల చెరువులో నిమజ్జనం చేసి వెళ్లి రా బతుకమ్మ మళ్ళీ రావమ్మా అంటూ సందడి చేసారు.

**కారేపల్లి అక్టోబర్ 11 (నినాదం న్యూస్):**
కారేపల్లి మండల మాణిక్యారంలో ఐద్వా ఆధ్వర్యంలో బతుకమ్మ ముగింపు(సద్దుల బతుకమ్మ) సంబురాలు సందడిగా సాగాయి. తీరొక్క పూలతో బతుకమ్మ అలంకరించిన మహిళలు మేళతాళ్లాలతో ఊరేగింపుగా నడిచారు. ప్రధాన సెంటర్లో బతుకమ్మలను ఉంచి వాటి చుట్టు మహళలు కొలటా నృత్యాలు, ఆట పాటలతో అలరించారు. ఈసందర్భంగా బతుకమ్మ సంబురాలలో పాలుపంచుకున్న మహిళలకు ఐద్వా మండల కార్యదర్శి కొండబోయిన ఉమావతి, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావులు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ సంబురాల తెలంగాణ సాయుధ పోరాటాన్ని ఉవ్వెత్తున్న ఎగిసి పడేలా చేసిన చరిత్ర ఉందన్నారు. ఆడ పిల్లను బతుకనిద్దాం.. చదువుకోనిద్దాం అనే నినాదాంతో ఐద్వా బతుకమ్మ సంబురాలను జరుపుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఐద్వా గ్రామ అధ్యక్ష కార్యదర్శులు అజ్మీర జ్యోతి, పోతర్ల సునిత, నాయకురాళ్లు మేకల స్వరూప, బూసరాజు నాగమణి, నున్నా రమాదేవి, వడ్డూరి వాణి, గోసుల ఉషా, భవాని, సింధు, రమ్య, ప్రమీల, రమణ, వీరలక్ష్మ, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిని అభివృద్ధి బాటలో నిలపాలి

**బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్**



**అదిలాబాద్ బ్యూరో, (అక్టోబర్ 11) నినాదం న్యూస్**
సింగరేణి సంస్థను అభివృద్ధి బాటలో నిలిపేందుకు తమ కుటుంబం ముందుంటుందని బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. శుక్రవారం బెల్లంపల్లి ఏరియా గోలేటిలోని ఆఫీసర్స్ క్లబ్లో ఏర్పాటు చేసిన ఉజ్వల సింగరేణి – ఉద్యోగుల పాత్ర కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సింగరేణి సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ బలరాంల ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా చేపట్టిన ఉజ్వల సింగరేణి –ఉద్యోగుల పాత్ర కార్యక్రమం ఉద్యోగుల్లో చైతన్యాన్ని కలిగిస్తుందన్నారు. నష్టాల్లో ఉన్న సింగరేణిని కాపాడిన ఘనత కాకా వెంకటస్వామికి చెందుతుందని కొనియాడారు. ఇప్పటికి తమ కుటుంబం సింగరేణి ఉద్యోగులు, సంస్థ పురోగతి కోసం కృషి చేస్తుందన్నారు. పెర్క్స్ అలవెన్స్ పై ఉద్యోగులకు ఆదాయ పన్ను లేకుండా కేంద్రంతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. బెల్లంపల్లి ఏరియాలో త్వరలో రాబోయే గనుల విషయంలో తన పూర్తి సహకారం ఉంటుందన్నారు. ప్రతి ఉద్యోగి సంస్థ మనుగడ కొరకు నిర్విరామంగా కృషి చేయాలని కోరారు. అనంతరం మల్టీ డిపార్ట్మెంటల్ కమిటి అధికారులతో కలిసి జిఎం. ఎం. శ్రీనివాస్ సింగరేణి సమగ్ర ప్రగతి పై ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి ఎస్ తిరుపతి, ఎస్ఓ టు జిఎం కె రాజమల్లు,డీజీఎం (ఐఈడి)ఉజ్వల్ కుమార్ బెహరా,ఫైనాన్స్ మేనేజర్ మామిడి రవికుమార్,పర్సనల్ మేనేజర్ ఆర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## నార్ల సురేష్ సేవాసమితి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

**అల్వాల్, అక్టోబర్ 11 (నినాదం న్యూస్)**
సురేష్ సేవాసమితి ఆధ్వర్యంలో మచ్చి బొల్లారం సెలెక్ట్ టాకీస్ దగ్గర బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు సురేష్ సేవాసమితి వ్యవస్థాపక చైర్మన్ సురేష్ మాట్లాడుతూ ఆడపడుచులకు ఆనందాన్ని ఇచ్చే పండుగ బతుకమ్మ పండుగ అన్నారు ఎక్కడైతే స్త్రీలు సంతోషంగా ఆధ్యాత్మిక వేడుకలను జరుపుకుంటారు ఆ ప్రాంతం సుఖశాంతులతో ఉంటుం దన్నారు. అక్కడి ప్రాంతవాసులకు అమ్మవారి ఆశీస్సులు అమితంగా ఉంటాయన్నారు. గత 9 సంవత్సరముల నుండి బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ వేడుకల్లో బతుకమ్మతో విచ్చేసిన మహిళలకు ప్రోత్సాహ బహుమతులను అందజేస్తున్నమ న్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, సురేష్ సేవా సంస్థ సభ్యులు అంజిరెడ్డి, ధనరాజ్, బాలేష్ భాను, మహేష్, శశిధర్, శ్రీకర్ , భక్తులు పాల్గొన్నారు.



## సింగరేణిలో సద్దుల బతుకమ్మ సందడి

**మణుగూరు అక్టోబర్ 11(నినాదం న్యూస్) :**
మణుగూరు సింగరేణి కాలరీస్ లో బతుకమ్మలను పురస్కరించుకొని ఆ సంస్థ యాజమాన్యం భద్రాద్రి స్టేడియంలో సద్దుల బతుకమ్మ ప్రోగ్రాం ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ సంస్కృతిని వేగురపరిచే దిశగా మహిళలు సద్దుల బతుకమ్మను అబ్బురపరిచే విధంగా ఆడి పాడి సందడి చేశారు. బతుకమ్మలను పురస్కరించుకొని ప్రతి ఏడాది సింగరేణి సంస్థ భద్రాద్రి స్టేడియంలో బతుకమ్మ ప్రోగ్రాంలను ఏర్పాటు చేస్తుంది. సద్దుల బతుకమ్మను పరిష్కరించుకొని సింగరేణిలో మహిళలు పెద్ద ఎత్తులో పాల్గొన్నారు. సద్దుల బతుకమ్మకు చీఫ్ గెస్ట్గా సింగరేణి జిఎం దుర్గం రామ్ చందర్ దంపతులు పాల్గొన్నారు. సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని జీఎం దుర్గం రామచందర్ మాట్లాడుతూ బతుకమ్మలో మహిళల భక్తి భావాలను సృజనాత్మకు బతుకమ్మ వేదిక ఒక గొప్ప నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. తన కుటుంబమే కాక లోకమంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని మహిళా లోకం కోరుకుంటుందని అన్నారు. ఈ బతుకమ్మ ఉత్సవాలు ఎంతో పవిత్రమైందని విశిష్టమైందని ఈ వేడుక విశిష్టతను దృష్టిలో ఉంచుకొని పీవీ కాలనీ భద్రాద్రి స్టేడియం మైదానాన్ని ఏర్పాటు చేయడమైనదని పేర్కొన్నారు. బతుకమ్మ వేడుకల్లో ప్రకృతి ఆరాధనను ప్రతిభమించేలా జరిగిన వేడుకల్లో ఎంతో అందంగా కళాత్మకంగా పేర్చబడిన బతుకమ్మ పూలు మహిళల సంప్రదాయానికి నిదర్శనమని





ఆయన అన్నారు. అనంతరం జిఎం రామచంద్ర సతీమణి సునీత మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా కేవలం మహిళలు మాత్రమే భక్తిశ్రద్ధలతో ఆనందోత్సవాలతో రంగురంగులు పూలతో జరుపుకునే సంబరాలు బతుకమ్మ అని ఆమె అన్నారు. బతుకమ్మ సంబరాలు కేవలం మహిళలకి సొంతం తెలంగాణ సంస్కృతిని సాంప్రదాయాలను ప్రతిబింబించేదే బతక మ్మ పండగని ఆమె అన్నారు. దుర్గాదేవిగా పూజ లు అందుకొని మహిళలందరూ పసుపు కుంకు మలతో పిల్లాపాపలతో సుఖసంతోషాలు ఉండేలా దీవించి పడతారని ఆమె ఆకాంక్షిం చారు. ఈ సమావేశంలో చీఫ్ గెస్ట్ గా మణుగూరు డిఎస్పి రవీంద్రారెడ్డి సింగరేణి అధికారులు వెంకటేశ్వర్లు శ్రీనివాసు రమేష్ సింగరేణి యూనియన్ నాయకులు రామ్ గోపాల్ ఐఎన్టియుసి కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## పారాత్రోబల్ అథ్లెటిక్స్‌కి ప్రభుత్వం సాయం

- రూ.లక్ష చెక్కును అందచేసిన మంత్రి శ్రీధర్ బాబు
- పలిమేల యూత్ నాయకులు దందేర రాజేందర్ విన్నపానికి స్పందన



**పలిమేల, అక్టోబర్ 11 (నినాదం న్యూస్)**
త్రోబాల్ అథ్లెటిక్స్ క్రీడాకారులకు ప్రభుత్వం సాయం అందజేసింది. పలిమేల మండల కేంద్రానికి చెందిన కావేరి జ్యోతి పారాత్రోబల్ త్రోబల్ అథ్లెటిక్స్ కీడలో అంతర్జాతీయ స్థాయి ఆటలకు ఎంపికయ్యారు. అంతర్జాతీయ ఆటల్లో పాల్గొనేందుకు యువతికి రూ. లక్ష ఖర్చు అవుతుంది. యువతి తల్లి దండ్రులు నిరుపేదలు కావడంతో ఈ డబ్బు సమకూర్చడం వారికి భారంగా మారింది. ఈ విషయాన్ని పలిమేల యూత్ యూత్ దందేర రాజేందర్ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు వివరించారు. మంత్రి స్పందించి యువతికి ఉన్న ఈ లక్ష రూపాయల సమస్యను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నుంచి వచ్చిన రూ. 1,19,000 చెక్కు ను శుక్రవారం మంథని మండలం అడవిసోమనపెల్లి గ్రామంలో యువతకు అందించారు. క్రీడలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి దేశానికి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. మంత్రితో పాటు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ, పలిమెల యూత్ అధ్యక్షుడు దందేర రాజేందర్ ఉన్నారు.

## అమ్మవారికి వెండి తొడుగు సమర్పించిన ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, మల్లీశ్వరి



**వరంగల్ ప్రతినిధి అక్టోబర్ 11 (నినాదం న్యూస్)**
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ 25వ డివిజన్ గోపాల స్వామి గుడి జంక్షన్ నందు గల మహంకాళి గుడి త్రిశక్తి పీఠం అమ్మవార్లకు భక్తుల విరాళంగా అందజేసిన అమ్మవారి వెండి తోడుగు, త్రిశూలము శుక్రవారం ఎమ్మెల్సీ బస్వారాజు సారయ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే,మాజీ ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు సతీమణి కేఆర్ మల్లీశ్వరి చేతుల మీదుగా అమ్మవార్లకు సమర్పించడం జరిగినది.అనంతరం అమ్మవారి ఆలయం ముందు నిర్వహించిన యోగంలో పాల్గొనడం జరిగినది.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బస్వారాజు శిరీష - శ్రీమాన్, జనగాం రాజు ఎండి మస్తాన్, బండ్ల సురేందర్, ఆలయ భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## 108 సిబ్బంది డాక్టర్ సంఘమిత్రకు ఘన సన్మానం



**ఆళ్లపల్లి అక్టోబర్ 11 నినాదం న్యూస్**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిఎంహెచ్ ఆదేశాల మేరకు ఆళ్లపల్లి ప్రాథమిక వైద్యశాలలో వైద్యురాలుగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ సంఘమిత్రని మండల వైద్యాధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో డిడిఓగా మండల వైద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో శుక్రవారం 108 పైలెట్ సిబ్బంది పరమ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. బబ్బులు, ప్రేమలత, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఈదర సత్యనారాయణ మృతి

**కారేపల్లి అక్టోబర్ 11 నినాదం న్యూస్**



కారేపల్లి మండలం మాణిక్యారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఈదర సత్యనారాయణ (65) అనారోగ్యంతో మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, శుక్రవారం ఉదయం తన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. మృతుడికి భార్య సులోచన, కుమా రుడు నరేష్, ఉన్నారు. కాగా గ్రామస్తులతో పాటు పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు ఈదర సత్యనారాయణ భౌతిక కాయాన్ని సందర్శించి, నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు : ఎమ్మెల్యే

**అల్వాల్, అక్టోబర్ 11 (నినాదం న్యూస్)**



రాష్ట్ర ప్రజలకు మల్కాజిగిరి నియోజకవర్గం ప్రజలకు మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణకు దసరా ఒక ప్రత్యేకమైన వేడుక అని అన్నారు. ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకునే వరకు విశ్రమించకూడదనే స్ఫూర్తితో, చెడు మీద మంచి విజయానికి సంకేతంగా విజయ దశమిని జరుపుకుంటారని తెలిపారు. ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలు, సిరి సంపదలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**భీమదేవరపల్లి అక్టోబర్11(నినాదం న్యూస్):**
పదవ తరగతి 20ఏండ్లు పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమావేశంలో తమ పాత స్నేహితులను కలుసుకున్నారు. ఈ ఆత్మీయ కలయిన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసారు. పూర్వ విద్యార్థులు వారు చదువుకున్న పాఠశాలను వేదికగా చేసుకుని ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. చదువులు చెప్పిన గురువులకు సన్మానించి వారి ఆశీర్వాదం స్వీకరించారు. వివిధ ప్రాంతాలు, వివిధ వృత్తుల్లో స్థిరపడ్డ పూర్వ విద్యార్థుల తో పాఠశాల సందడిగా మారింది. ఈ సందర్భంగా హాజరైన వారికి జ్ఞాపికలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిషన్ రెడ్డి, శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, మల్లికార్జున్, అబ్బుల్ రఫ్, రాజలింగం, కరుణాకర్, సత్యనారాయణ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ చైర్మన్ సన్మానించిన అంబేద్కర్ సంఘం నాయకులు



**భీమదేవరపల్లి అక్టోబర్ 11 (నినాదం న్యూస్)**
హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేడం లింగమూర్తిని సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్గా నియమించగా శుక్రవారం రోజు అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు చెప్యాల ప్రకాష్ ఆధ్వర్యంలో గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో తోన్నూరి ఎల్లన్న, కండే సుధాకర్, మాదుగుల సంపత్, సిద్ధమల్ల వెంకటేష్, పొన్నాల ఫ్రాన్సిస్, వేముల జగదీష్, ఎర్ర కార్తీక్, కొడముంజ మల్లేష్, గంగారపు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతర పూర్వ చరిత్రపై సమావేశం



**ఆళ్లపల్లి అక్టోబర్ 11 నినాదం న్యూస్**
మండల పరిధిలోని మర్కోడు గ్రామంలోని పెద్దూరు రెక్కల రామక్క ఇలవేల్పు జాతర సన్నిధిలో జాతర నిర్వహణ కమిటీ సభ్యులతో కొమరం రాంబాబు టీచర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జాతర పూర్వ చరిత్రను ఈ ప్రాంతంలో చారిత్రక ఆనవాళ్ల ప్రదేశాలను అడిగి తెలుసుకోవడం జరిగిందని పరిశోధన కేంద్రం అసోసియేట్ డైరెక్టర్ కొర్నిబెల్లి గణేష్, మేడారం ఆదివాసి మ్యూజియం అసిస్టెంట్ రవి అన్నారు. పరిశోధన కేంద్రం సలహాదారులు శ్రీరాములు మాట్లాడుతూ రెక్కల రామక్క వేల్పు జాతర చరిత్ర పూర్తిగా ఆరవగొట్టు బేరంబోయిన గోత్రం పూర్వ చరిత్రకి సంబంధించిందని ఈ దేశ చరిత్ర మొత్తం బేరంబోయిన రాజు గొట్టు గోత్రాలు ఏర్పాటు చేసిన తర్వాతనే మొదలైందని అన్నారు.

## శరన్నవరాత్రి ఉత్సవాల్లో కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 11 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ నగర్,చింతల్, రంగారెడ్డి నగర్,కుత్బుల్లాపూర్ విలేజ్,రాజీవ్ గాంధీ నగర్,చిత్తారమ్మా టెంపుల్ తదితర ప్రాంతాల్లో ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారి మండపాలను మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ సందర్శించి, అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ను ఘనంగా సత్కరించారు. అమ్మవారి ఆశీస్సులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరిపై మెండుగా ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆయన కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ టి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు, ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ గౌడ్, దుర్గారావు చిత్తారమ్మ టెంపుల్ చైర్మన్ అంతయ్య గౌడ్, యాదగిరి బాబు కూన జై కుమార్ గౌడ్ నరసింహారెడ్డి లింగం యాదవ్ వెంకటేష్ యాదవ్, మోతే శ్రీనివాస్, సాయికుమార్, బాలప్ప కూన రవీందర్ గౌడ్ కూన జగన్ గౌడ్ మణికంఠ, రఘు యాదవ్, భాస్కర్ రావు దుర్గాప్రసాద్, రాధాకృష్ణారెడ్డి జిమ్ వేణు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## కలారిపట్టు- ఆత్మస్థైర్యానికి మెట్టు

**- చిన్నారులకు పండ్లు పంపిణీ చేసిన రమేష్ బాబు**



**కొడంగల్ అక్టోబర్11 (నినాదం న్యూస్)**
కొడంగల్ పట్టణ కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో కలారిపట్టు శిక్షణ పొందుతున్న విద్యార్థులకు అంబేద్కర్ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేష్ బాబు ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. అంతరించి పోతున్న ప్రాచీన యుద్ధ కళలకు ఇలాంటి ఆదరణ లభించడం అభినందనీయమన్నారు. ఇలాంటి శిక్షణ పొందడం వల్ల విద్యార్థుల్లో శారీరక ధృడత్వం, ఆత్మస్థైర్యం, దేహదారుడ్యం, మనోవికాసం, ఏకాగ్రత వంటివి అలవడతాయని ఆయన అన్నారు. విపత్కర పరిస్థితుల్లో,తనను తాను రక్షించుకోడానికి ఓరకమైన సాధన విద్య అన్నారు. విద్యార్థులకు పుస్తక పరిజ్ఞానంతోపాటు ఇలాంటి విద్యలు కూడా అవసరమన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేష్ బాబు, జగన్, వెంకట్ రెడ్డి, నర్సిరెడ్డి, అరుణ్ కుమార్, నర్సిములు, ఓంప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నిర్మూలనలో భాగస్వామ్యం కావాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే**



**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి అక్టోబర్ 11 నినాదం న్యూస్**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగ స్వామ్యం కావాలని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శుక్రవారం గంజాయి, డ్రగ్స్ సంబధిత అంశాలపై ఎస్పీ పత్రికా ప్రకటన విడుదల చేశారు. గంజాయి, డ్రగ్స్, రహిత జిల్లాగా మార్చాలన్న సంకల్పంతో జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తుందని, జిల్లాలో గంజాయి అక్రమ రవాణాపై స్పెషల్ డ్రైవ్లు, నార్కోటిక్ జాగిలాలతో తనిఖీలు చేపడుతూ, గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందన్నారు. గంజాయి సేవించే, రవాణా చేస్తున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నామన్నారు. గతంలో గంజాయి కేసులలో నిందితులుగా ఉన్న వారికి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్తో పాటు, అవగాహన కల్పిస్తున్నామన్నారు. భూపాలపల్లి జిల్లాలో గంజాయి విక్రయించిన, సాగు చేసిన, సేవించిన, రవాణా చేసిన వారి సమాచారం తెలపాలని, ఇప్పటికే గంజాయి, డ్రగ్స్కు అలవాటుపడి ఇబ్బం దులు ఎదుర్కొంటే, వెంటనే, భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ హాస్పిటల్లో ఏర్పాటు చేసిన డి అడిక్షన్ సెంటర్కు తరలించాలని, మంచి వైద్య బృందంతో పాటు, అన్ని రకాల సౌకర్యాలు కల్పించబడాయని, జిల్లాలో మత్తుకు బానిస అయి ఇబ్బంది పెడుతున్న వారి వివరాలు పోలీసులకు తెలపాలని ఎస్పీ కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ పేర్కొన్నారు.

## చెడుపై విజయానికి చిహ్నం విజయదశమి

**- జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే**



**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి అక్టోబర్ 11 నినాదం న్యూస్**
చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా విజయదశమి పండుగను నిర్వహించుకుంటామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆర్మడ్ రిజర్వు ప్రధాన కార్యాలయంలో ఎస్పీ కిరణ్ ఖరే దంపతులు దసరా పండుగను పురస్కరించుకొని ఆయుధాలు, వాహనాలకు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమాజంలో చెడును పారదోలేందుకు పోలీస్ విభాగం నిరంతరం కృషి చేస్తోందని ఎస్పీ పేర్కొన్నారు. పోలీసులకు ఆయుధాలతో ప్రత్యేక అనుబంధం ఉంటుందని, పోలీసు వ్యవస్థలో ప్రతీవ్యక్తి ఆయుధాన్ని గౌరవిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. మనిషిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేసే వాహనాలకు అంతే ప్రాధాన్యత ఉంటుందని, అందుకే ప్రతీఏటా విజయదశమి సందర్భంగా ఆయుధపూజ, వాహన పూజను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిరంతరం ప్రజాసేవలో ఉండే పోలీసులకు దుర్గాదేవి అనుగ్రహంతో విజయం వరించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులు, సిబ్బందికి, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పీ సంపత్ రావు, ఇన్స్పెక్టర్లు, నరేష్ కుమార్, వసంత్ కుమార్, నగేష్, కిరణ్, రత్నం, శ్రీకాంత్ జిల్లా పరిధిలోని ఎస్సై లు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వాడ వాడల బతుకమ్మ వేడుకలు



**తోట సుజాత గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో** సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వ హించారు. మధ్య రాత్రి వరకు మహిళ మణులు ఆడుతూ పాడుతూ తెలంగాణ సాంస్కృ తికి అద్దము పట్టారు. మచ్చ బొల్లారం డివిజన్ రుక్మిణి ఎంక్లేవ్ రైల్వే గేట్ దగ్గర ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకలను పుట్నాల కృష్ణ పర్యవేక్షిం చారు. అక్కడ నెలకొల్పిన నీటి కొలనులో నిమజ్జనం చేశారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

**బిజెపి రాష్ట్ర ఓబిసి పబ్లిసిటీ సెక్రెటరీ మొయి సుజాత, ప్రసన్న ఆధ్వర్యంలో** సద్దుల బతుకమ్మ వేడుకలను అంజనాపురి కాలనీ ఓల్డ్ ఆల్వాల్ లో ఘనంగా నిర్వహించుకున్నారు. మహిళలు తెలంగాణ సాం ప్రదాయ దుస్తులను ధరించి మహిళలు పాల్గొని ఎంతో ఉల్లాసంగా ,ఆట పాటలతో అల రించారు. చిన్నపెద్ద లేకుండా వేడుకలలో పాల్గొన్నారు.



**అల్వాల్, అక్టోబర్11 (నినాదం న్యూస్)**
తెలంగాణ ప్రాంతంలో ఎంతగానో అభిమానించే సంస్కృతిక సంప్రదాయ బతుకమ్మ అనేది తెలంగాణ పూల పండుగ ప్రతి ప్రాంతంలో ప్రత్యేకంగా తంగేడు పూలతోపాటు తీరుక్క పూలతో బతుకమ్మ పేర్చి ఆడపడుచులందరూ ఒక దగ్గర బతుకమ్మను పెట్టి పాటలు పాడుతూ మహిళలు ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు. సాంప్రదాయ దుస్తులతో ముచ్చట గోల్పే పాటలతో అందరూ మహిళలు ఒక ప్రాంతంలో చేరుకొని ఉత్సాహంగా జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఇంటి ఆవరణలో ఎంతో ఉత్సాహ పూర్వకంగా ఆడపడుచులతో ఆడుతూ పాడుతూ జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ దసరా పండుగ ప్రజలకు సుఖశాంతులతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యకర్తలకు అభిమానులకు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.



## ఆర్గానిక్ ఉత్పత్తులతో సంపూర్ణ ఆరోగ్యం

**-వెస్టీజ్ యూనివర్సల్ క్రౌన్ డైరెక్టర్: వెంకట్ రాములు, క్రౌన్ డైరెక్టర్లు: భాస్కర్ ఆనంద్, బాలకృష్ణ**

**- కొడంగల్లో వెస్టీజ్ ఉత్పత్తుల విక్రయ కేంద్రం ప్రారంభం**

**కొడంగల్ అక్టోబర్11 (నినాదం న్యూస్)**
సంపూర్ణ ఆరోగ్యానికి ఆర్గానిక్ ఉత్పత్తులు ఎంతగానో మేలని రసాయనాలతో తయారైన ఆహార ఉత్పత్తులకు దూరంగా ఉండాలని తద్వారా ఆరోగ్యానికి ఆర్గానిక్ ఉత్పత్తులు వాడి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని యూనివర్సల్ క్రౌన్ డైరెక్టర్ వెంకట్ రాములు, క్రౌన్ డైరెక్టర్లు భాస్కర్ ఆనంద్, బాలకృష్ణలు అన్నారు. శుక్రవారం కొడంగల్ పట్టణంలో డి.మల్లేశం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వెస్టీజ్ ఉత్పత్తుల ఓడిసిసి విక్రయ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెస్టీజ్ ఉత్పత్తులు వాడటం వల్ల ఆరోగ్యంతో పాటు ఆర్థికపరమైన లాభాలు అధికంగా ఉంటాయని తెలిపారు. ఎలాంటి పెట్టుబడి లేకుండా సాధారణంగా నిత్యవసరాలకు కావలసిన ఉత్పత్తులు వెస్టీజ్ లో కొనుగోలు చేయడం ద్వారా డైరెక్ట్ మార్కెటింగ్ ద్వారా అపారమైన ఆర్థిక లాభాలు పొందవచ్చు అన్నారు. ప్రతి ఒక్కరు వెస్టీజ్ ఉత్పత్తులు కొనుగోలు చేసి సంతృప్తిగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం వెస్టీజ్ ఉత్పత్తుల వినియోగం, ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిల్వర్ డైరెక్టర్లు జె.శ్రీనివాస్ గౌడ్, యం.సాయన్న, ఎస్.వెంకటయ్య, బ్రాంచ్ డైరెక్టర్లు అమృత, షబానా, పరమేశ్వర్, వెంకటయ్య, మాధవరెడ్డి, ఎస్.రాజు, జె.హనుమంత్ రావు, రాజేందర్ గౌడ్, తదితరుల పాల్గొన్నారు.



## ప్రతి ఇంట్లో బిజెపి సభ్యత్వం పొందాలి



**- ఎంపి.డికె అరుణ పిలుపు**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, (నినాదం న్యూస్)అక్టోబర్ 11:**
దేశ అభివృద్ధి, దేశ రక్షణ కోసం,సనాతన ధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఇంట్లో బిజెపి సభ్యత్వం పొం దాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి పల్లెల్లో బిజెపి పాగా వేయాలని పాలమూరు ఎంపి డికే.అరుణ పిలుపుని చ్చారు. శుక్రవారం నారాయణపేట మం డలం శేర్నపల్లి గ్రామంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆమె పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ గత పాలకులు, ప్రస్తుత పాలక ులు రాష్ట్ర ప్రజలను మోసం చేశారని అన్నారు. కాంగ్రెస్ పాలకులు పేదలకు ఇళ్లు కట్టిస్తామని హామీ ఇచ్చి నేడు పేదల ఇళ్లను కులుస్తున్నా రని విమర్శించారు. కానీ అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తున్నది కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వమేనని అన్నారు. బిజెపిని ఆదరించి ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరూ సభ్యత్వము చేయాలని కోరారు. 8800002024 నెంబర్కి మిస్కాల్తో ఇచ్చి సభ్యత్వము చేసుకోవాలన్నారు.

శేర్నపల్లిలో బిజెపి సభ్యత్వం ప్రారంభించక ముందు నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్టించిన దుర్గా మాతకు డికే అరుణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. నారాయణ పేట జిల్లా బిజెపి అధ్యక్షులు పగు డాకుల శ్రీనివాసులు, సభ్యత్వ కన్వీనర్, పార్లమెంట్ కన్వీనర్ నర్సన్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి రఘువీర్ యాదవ్, నారా యణ పేట మండల అధ్యక్షులు బైరంకొండ సాయిబన్న, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గణప, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సత్య రఘుపాల్ రెడ్డి, నారాయణపేట మండల నాయకులు రామకృష్ణ, ఎడీవెల్లి నారా యణరెడ్డి, సాయిలు గ్రామ నాయకులు ఆంజనేయులు, చెన్నప్ప, శ్రీను, వెంకటేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి అక్టోబర్ 12 నినాదం న్యూస్**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా ప్రజలందరికీ విజయదశమి, బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దుర్గామాత ఆశీస్సులు ఎల్లవేళలా జిల్లా ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ పండుగ ప్రజలందరి జీవితాల్లో ఆనందం, సంతోషం సుఖశాంతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. 9 రోజుల పాటు ఆడబిడ్డలు వివిధ రకాల పూలను బతుకమ్మలుగా పేర్చి ఆట, పాటలు, కోలాటాలతో సాంప్రదాయాలను, ఆచారాలను పాటిస్తూ ఎంతో వైభవంగా జరుపుకున్నారని అన్నారు. పువ్వులతో, ప్రకృతితో ప్రకృతి స్వరూపిణి ప్రాణాధారానికి మూలమైన నీటికి సంబంధం కలిగిన పంచభూతాత్మకమైన పండుగని, సబ్బండవర్గాలు ప్రకృతితో మమేకమైన పండుగ బతుకమ్మ అని అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో అభివృద్ధిలో మన జిల్లా అగ్రగామిగా నిలవాని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు.

## జమ్మి పూజ ఏర్పాట్ల పరిశీలన



**సూర్యాపేట ప్రతినిధి అక్టోబర్ 12 నినాదం న్యూస్**
జిల్లా కేంద్రంలో నేడు విజయదశమి పర్వదినం సందర్భంగా జమ్మగడ్డ నందు జరిగే జమ్మి పూజ ఏర్పాట్లను సూర్యాపేట మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం విజయదశమి రోజు జమ్మిపూజ ఏర్పాట్లలో భాగంగా జమిగడ్డ ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ప్రజల సౌకర్యార్థము లైటింగ్, స్టోన్ డస్ట్ పోసి జమ్మి పూజ ప్రాంతం లెవెలింగ్, తాగునీరు, బారి కేడింగ్, స్టేజ్ ఏర్పాటుతో పాటు సంతోషి మాత దేవస్థానము వారి ఆధ్వరంలో దేవతా మూర్తుల విగ్రహాలు ఏర్పాటు చేయుట జరుగునన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ సత్యారావు, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్లు ఎండి.గౌసుద్దీన్, ఎస్ఎస్ఆర్.ప్రసాద్, సంతోషిమాత గుడి ప్రధాన కార్యదర్శి బ్రహ్మాండ్లపల్లి మురళీధర్, కమిటీ మెంబర్ గోపారపు రాజు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ వేడుకల్లో కార్పొరేటర్



**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10 (నినాదం న్యూస్)**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ 16వ డివిజన్ ధర్మారం, కట్టమల్లన్న చెరువుల వద్ద జరిగిన బతుకమ్మ వేడుకల్లో 16వ డివిజన్ కార్పొరేటర్ కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పండుగ అయినటువంటి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. ఆడబిడ్డందర సంతోషంగా బతుకమ్మ పండుగను జరుపుకోవాలని తెలియచేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, గ్రామ పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్కి నట్వ గిరిధర్ రాజీనామా

**చింతపల్లి ,అక్టోబర్ 11 (నినాదం న్యూస్)**



మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఆ పార్టీకి రాజీనామా చేసినట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రానికి చెందిన నట్వ గిరిధర్ గ్రామ సర్పం చిగా, ఎంపీటీసీగా పలు బాధ్యతలు నిర్వహించి బీఆర్ఎస్ పార్టీకి ఎంతో సేవ చేసిన తాను తన వ్యక్తిగత కారణాలవల్ల పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు ఆయన తెలిపారు.తనకు పార్టీలో అన్ని విధాలుగా సహకరించిన పార్టీ మండల నాయకులకు, గ్రామ నాయకులు, మాజీ మంత్రివర్యులు జగదీశ్వర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తాను ప్రస్తుతం ఏ రాజకీయ పార్టీలో కూడా చేరడం లేదని ఆయన స్పష్టం చేశారు.గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం గ్రామ ప్రజలకు తన సేవలు అందిస్తూ, గ్రామాభివృద్ధికి కృషి చేయడమే తన లక్ష్యమని ఆయన అన్నారు.

## మిత్రునికి ఆర్థిక సహకారం

**భీమదేవరపల్లి అక్టోబర్ 11 (నినాదం న్యూస్)**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలో తమతో పదవ తరగతి చదువుకున్న స్నేహితుడు ఎర్ర రాజును తోటి మిత్రులు అతని తల్లి సుగుణ మరణించగా శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.13,500 ఆర్థిక సహకారం అందించారు. ఇటీవల తల్లిని కోల్పోయి ఇబ్బందుల్లో ఉన్న స్నేహితునికి కొంత చేయూత ఉంటుందని సహాయం చేసినట్లు వారు తెలిపారు. ఇందులో పోలు శ్రీకాంత్, రమేష్, మహేష్, అరుణ్, భాగ్యరాజు, శివ కుమార్ తదితరులు ఉన్నారు.



## కార్మికులకు దుస్తులు పంపిణీ
### -జవహర్ నగర్ మాజీ మేయర్ మేకల కావ్య



**జవహర్ నగర్, అక్టోబర్ 11:(నినాదం న్యూస్):** దసరా పండుగను పురస్కరించుకొని మున్సిపల్ కార్మికులకు మాజీ మేయర్ మేకల కావ్య దుస్తులు పంపిణీ చేశారు. ఈ మేరకు కావ్య నివాసంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మేకల అయ్యప్పతో కలిసి కార్మికులు దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా కావ్య మాట్లాడుతూ కార్మికులకు దుస్తులు అందజేయడం ఆనందంగా ఉందని అన్నారు. కార్పొరేషన్ పరిశుభ్రతలో కార్మికుల సేవలు వెలకట్టలేనివని, కార్మికులకు దసరా పండుగశుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు మేకల భార్గవ్ రామ్ , మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పుణ్య తిథికి ఏర్పాట్లు



**కోరుట్ల (నినాదం న్యూస్ ):** పట్టణంలోని సాయిబాబా ఆలయం లో ఆదివారం నిర్వహించే సాయి బాబా 106 పుణ్య తిథి కోసం ఏర్పాట్లను కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దసరా పండుగ మరుసటి రోజు సాయి బాబ పుణ్య తిథి నిర్వహిస్తారని, ఈ పుణ్య తిథి కి ఉమ్మడి కరీంనగర్ జిల్లా, పక్కన ఉన్న నిజామాబాద్, అదిలాబాద్ జిల్లా ల వేలాది ప్రజలు భక్తితో పాల్గొంటారని అందరికీ సాయినాథుని అన్న ప్రసాదం పెడుతారని, ఎక్కడ ఆటంకం కలగవద్దని అధికారులను ఆదేశించారు. ఆయనతో కాంగ్రెస్ నాయకులు తిరుమల గంగాధర్, కొంతం రాజం, ఆడేపు మధు, ఆలయ నిర్వాహకులు, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు




## ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు



**ఆళ్లపల్లి అక్టోబర్ 11 నినాదం న్యూస్:** మద్యం మత్తులో ద్విచక్ర వాహనదారుడు వేగంగా వచ్చి రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తిని ఢీకొట్టిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... కాచనపల్లి గ్రామానికి చెందిన గొగ్గెల సంపత్ అనే వ్యక్తి మద్యం మత్తులో టూవీలర్ వీలర్ నడుపుకుంటూ రాయలంక వెళ్తున్న క్రమంలో చలగట్టు పాతూరు దగ్గర రోడ్డుపై కోరం సతీష్ తన పనులను నిమిత్తం నడుచు కుంటూ వెళ్లే క్రమంలో ఢీకొట్టడంతో త్రీవ గాయాలు పాలు కావడంతో స్థానికులు గమనించి 108 ద్వారా హుటా హుటిన పిహెచ్సి కేంద్రం కు తీసుకెళ్లి ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం తరలించారు.

## గ్రంథాలయ చైర్మన్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ లకు లయన్స్ క్లబ్ వారి సన్మానం



**కొడంగల్ నినాదం న్యూస్ :** వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ గానియమితులైన ఎస్.రాజేష్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన పి.సుధాకర్ రెడ్డి లకు శుక్రవారం కొడంగల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈసందర్భంగా వారికి అభినందనలు తెలిపారు.ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మురహరి వాసిష్ట, సభ్యులు మిఠాయి రాజేందర్, జయతీర్థాచారీ, మునీర్ ఖాద్రీ, భీమరాజు, అచ్చుగట్ల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు

## గౌడ్‌లకు శుభాకాంక్షలు తెలిపిన కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 11 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బి మహేష్ కుమార్ గౌడ్ లను శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందించి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ జీవన్ రెడ్డి, సిహెచ్. జీతయ్య ముదిరాజ్, సత్తి రెడ్డి, సిద్ధనోళ్ల సంజీవ రెడ్డి, నరేష్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- కలెక్టర్ ఆదర్శ రవి





**వనపర్తి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 11 (నినాదం న్యూస్):** మలేరియా, డెంగీ, టైఫాయిడ్ వంటి విషజ్వరాలు దరి చేరకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం కలెక్టర్ కొత్తకోట మండలంలోని కానాయపల్లి గ్రామంలో పర్యటించి డ్రై డే నిర్వహణను పరిశీలించారు. గ్రామంలో ఇటీవల డెంగ్యూ బారిన పడిన వారి ఇంటిని సందర్శించి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడిందా లేదా అని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విష జ్వరాల బారిన పడకుండా ఉండేందుకు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. డ్రమ్ములు లేదా కూలర్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. అదేవిధంగా గ్రామంలోని వీధుల్లో పర్యటించి పరిసరాల పరిశుభ్రత గురించి ఆశా వర్కర్లు అవగాహన కల్పిస్తున్న విధానాన్ని పరిశీలించారు. గ్రామంలో ఫీవర్ సర్వే వివరాలను పరిశీలించారు. గ్రామంలో దోమల బెడద తగ్గించేందుకు ఫాగింగ్ చేయాలని పంచాయతి కార్యదర్శికి సూచించారు. అంతకుముందు కొత్తకోటకు మంజూరు అయిన 50 పడకల ఆస్పత్రి కోసం తహసీల్దార్ తో కలిసి గుంపుగట్టు సమీపంలో స్థల పరిశీలన చేశారు.

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సందర్శన...**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందుల కొరత లేకుండా చూసుకోవాలని, అవసరమైన మందుల్ని సీడీఎస్ నుంచి తెప్పించాలని వైద్యాధికారులకు సూచించారు. కొత్తకోట, మదనాపురం మండల కేంద్రాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. ఆస్పత్రుల్లోని ఈడిడి, ఒపి రిజిస్టర్లను పరిశీలించిన అనంతరం ఐపీ, డెలివరీ వార్డులను కలెక్టర్ పరిశీలించారు. ఐపీ వార్డులో చికిత్స పొందుతున్న గర్భిణులకు హిమోగ్లోబిన్ మెరుగుదల కోసం మంచి ఆహారాన్ని తీసుకోవాలని జాగ్రత్తలు చెప్పారు. రోగులకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా ఆస్పత్రుల్లో అన్ని సౌకర్యాలు ఉన్నాయా అని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణుల డెలివరీల వివరాలను అడిగిన కలెక్టర్ మెరుగైన పనితీరు కనబరిచిన సిబ్బందిని అభినందించారు. ల్యాబ్ లో రోగులకు చేస్తున్న పరీక్షల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మదనాపురం మండలంలోని వనపర్తి రోడ్ రైల్వే స్టేషన్ లో నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను సందర్శించి ఎలా నడుస్తోంది. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.కొత్తకోట తహసీల్దార్ వెంకటేశ్వర్లు, మదనాపురం తహసీల్దార్ అబ్రహం, ఎంపీడీవో ప్రసన్న కుమారి, వైద్య శాఖ ఏవో సాయినాథ్ రెడ్డి, పీవో, వైద్యాధికారిణి పాల్గొన్నారు.

# ముగిసిన బండి సంజయ్ భవానీ దీక్ష

- మహిషాసుర వధలో పాల్గొన్న సంజయ్
- హిందూ బంధువులందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపిన కేంద్ర మంత్రి
- దాండియా కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చిన ప్రజలు
- రాష్ట్ర మంత్రి పొన్నం, బీజేపీ జాతీయ నాయకులు అభయ్ పాటిల్ హాజరు



**కరీంనగర్ అక్టోబర్ 11 నినాదం న్యూస్:** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ 11 రోజులుగా చేపట్టిన భవానీ దీక్ష నేటితో ముగిసింది. ఈరోజు కరీంనగర్ మహాశక్తి ఆలయంలో నిర్వహించిన రుద్ర సహిత చండీ యాగం అనంతరం బండి సంజయ్ దీక్షను విరమించారు. అనంతరం సాయంత్రం ఆలయ ఆవరణలో నిర్వహించిన మహిషాసుర వధ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వయంగా నిప్పు అంటించి మహిషాసురుడిని అగ్నికి అహుతి చేశారు. అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ విజయదశమి పర్వదినం సందర్భంగా హిందూ బంధువులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కరీంనగర్ లోని మహాశక్తి ఆలయంలో రేపు దసరా సందర్భంగా నిర్వహించే షమీ పూజసహా పలు కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ హాజరుకావాలని కోరారు. పవిత్రమైన విజయదశమి సందర్భంగా ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. "చెడుపై మంచి విజయం సాధించిన రోజు విజయదశమి. చెడు ఆలోచనలను వీడి ప్రతి ఒక్కరూ మంచి ఆలోచనలతో నిత్య జీవితం గడపాలి. అలాంటి వారు కోరిన కోరికలు తీర్చాలని అమ్మవారిని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నా."అని పేర్కొన్నారు.బీజేపీ జాతీయ నాయకులు, పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమ రాష్ట్ర ఇంఛార్జ్ అభయ్ పాటిల్ ఈరోజు కరీంనగర్ విచ్చేసి మహాశక్తి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు అభయ్ పాటిల్ కు పూర్ణ కుంభ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బండి సంజయ్ తో కొద్దిసేపు ముచ్చటించారు. మరోవైపు కాసేపట్లో నిర్వహించే దాండియా కార్యక్రమాన్ని తిలకించేందుకు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మహాశక్తి ఆలయానికి రానున్నారు. బండి సంజయ్ తో కలిసి దాండియా కార్యక్రమాలను వీక్షించనున్నారు.

## మేయర్ సునీల్ రావు ను రిమాండ్ చేయాలని ఏసీపీని కోరిన కాంగ్రెస్ నేతలు



**కరీంనగర్, నినాదం న్యూస్ :** ఇటీవల కాంగ్రెస్ పార్టీ మహిళా కార్పొరేటర్ మెండి శ్రీలత చంద్రశేఖర్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేస్ నమోదు చేయాలని నగర కార్పొరేషన్ మేయర్ సునీల్ రావు పై ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోర్టు ద్వారా ఎఫ్.ఆర్.ఐ. చేయాలని ఆదేశాలు వచ్చిన తరుణంలో నేడు కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు టౌన్ ఏసిపి గారిని కలిసి సునీల్ రావు గారిని రిమాండ్ చేయాలని కోరడం జరిగింది. ఏసీపీని కలిసిన వారిలో కాంగ్రెస్ నేతలు మెండి చంద్రశేఖర్ కాషెట్టి శ్రీనివాస్, ఆకుల ప్రకాష్, సరిల్ల ప్రసాద్, వైద్యుల అంజన్ కుమార్, గంట శ్రీనివాస్, పడిశెట్టి భూమయ్య, ఆకుల నరసయ్య, జక్కని ఉమాపతి, కట్ల సతీష్, ఎండి ఆరిఫ్, నేతికుంట యాదయ్య, బుచ్చిరెడ్డి కార్పొరేటర్. నడిపెల్లి అశోక్ రావు. సాజిద్ మాజీ కార్పొరేటర్. లింగంపల్లి శీను మాజీ కార్పొరేటర్ తదితరులున్నారు.

## ఆయుధ పూజలో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, భీమ్ భరత్





**చేవెళ్ల అక్టోబర్ 11( నినాదం న్యూస్):-** చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతిక, విజయదశమి (దసర) అని శాసనసభ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్, పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర మినిస్టర్ క్వార్టర్స్ లో శాసన సభ స్పీకర్ గౌరవనీయులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారి స్వగృహం లో శ్రీ శ్రీ దుర్గా దేవి ఆయుధ పూజలు నిర్వహించారు. వారితో పాటు చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ పామేన భీమ్ భరత్ ఐదు పూజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. నవరాత్రులను పురస్కరించుకొని, చెడుపై మంచి గెలవడాన్నే విజయదశమి దసర పండగను జరుపుకుంటామని అన్నారు. సంస్కృతి సంప్రదాయాలతో జరుపుకునే పండుగ ఇంత విశిష్టమైనదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డీ వెంకటేశం గారు , రఘుపతి రెడ్డి గారు , మరియు నవాబ్ పేట మండల అధ్యక్షులు వెంకటయ్య , సీనియర్ నాయకులు ,వారి స్టాఫ్ అందరూ పాల్గొన్నారు

## మండలంలో ఎక్సైజ్ శాఖ దాడులు
### -పది లీటర్లు సారా స్వాధీనం



**గరిడేపల్లి అక్టోబర్ 11( నినాదం న్యూస్):** దాడులో పది లీటర్లు సారా స్వాధీనం చేస్తున్నట్లు ఎక్సైజ్ శాఖ సీఐ నాగార్జున రెడ్డి తెలిపారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం శీత్ల తండాకు చెందిన గుగులోతు శ్రీను అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనం పై పది లీటర్ల సారా తరలిస్తుండగా కల్మల్ చెరువు వద్ద పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేశామన్నారు.ఈ దాడుల్లో ఎస్ఐ వెన్నెల, సిబ్బంది పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్
# భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం



**తిమ్మాపూర్ అక్టోబర్ 11 నినాదం న్యూస్:** ప్రజా ప్రతినిదులు గా ,ఉద్యోగిగా ఏదైనా బాధ్యతలు స్వీకరించినప్పుడు గొప్ప కార్యక్రమం తీసుకొచ్చినప్పుడు సంతోషం కలుగుతుంది.గౌరవ ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి ఒక ఆలోచనతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ తీసుకొచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన అధికారంలోకి వచ్చిన తరువాత విద్యా, వైద్యం ,వ్యవసాయం మరింత ముందుకు పోవాలనీ ఆలోచనతో ముందుకు పోతున్నాం.మొదటి దశలో 28 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ లకి శంఖుస్థాపన చేస్తున్నారు.నేను హుస్నాబాద్ లో కోహెడ మండలంలో భూమి పూజ చేశాం.గౌరవ ఉప ముఖ్యమంత్రి గారిని పిలుచుకొని గొప్ప కార్యక్రమం చేస్తున్నాం.మంత్రులంతా వారి నియోజకవర్గాల్లో చేస్తున్నారు.జీవో 198 ద్వారా మొదటి దశలో 28 మంజూరు చేశారు.గత ప్రభుత్వం కులం ,మతం పేరు మీద గురుకులాలు ఏర్పాటు చేశారు.ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ద్వారా అందరూ కలిసి ఒక్క దగ్గర చదువుకుంటారు.రాష్ట్ర ,దేశ నిర్మాణానికి ఈ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఎంతగానో ఉపయోగపడుతుంది.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 48 గంటల్లో ఉచిత బస్సు,ఆరోగ్య శ్రీ 10 లక్షలు ,200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఎవరికైనా రాకపోతే మండల అధికారులతో పిర్యాదు చేయాలి..500 కి గ్యాస్ అందిస్తున్నాం.అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా 25 వేల పాఠశాలలో 1100 కోట్ల తో మౌలిక వసతులు కల్పించాం.అధ్యాపక వర్గానికి అసహనం తొలగించాం.. 10 సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్నా వారికి 19 వేల ప్రమోషన్లు ,35 వేల బదిలీలు చేపట్టినం.పాఠశాల లకు ఉచిత విద్యుత్,డ్రింకింగ్ వాటర్,శానిటేషన్ సిబ్బందికి నిధులు మంజూరు.విద్యార్థుల సంఖ్య ను బట్టి టీచర్ల డిప్యూటీషన్ చేయడం కలెక్టర్ లకు అప్పగించినం.ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ దశ దిశ మారుతుంది.అంతర్జాతీయ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ తీసుకొస్తున్నం.డీఎస్సీ ద్వారా 10 వేల మందికి ఉద్యోగాలు 56 రోజుల్లోనే ఇచ్చినం.మీరు ఉద్యోగ నియామకాలు చేస్తుంటే ఎవరైనా అడ్డుకున్నారా.మీ కూతురు. మాజీ పార్లమెంటు సభ్యుడు ఓడినప్పుడు నిబంధనలు అడ్డురాలేదా .. నీళ్లు నిధులు నియామకాలు కోసం కొట్లడిన వారికి ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేదు.వాళ్ళు 10 సంవత్సరాల కాలంలో చేసినవి 10 నెలల్లో చేసినవి.2 లక్షల లోపు రైతు రుణమాఫీ చేశాం.లక్ష లోపు రుణమాఫీ ఒకే దశలో చేసినం.లక్ష 50 వేలు ఒకేసారి చేశాం. 2 లక్షల లోపు ఉన్న వారికి కూడా చేశాం.కుటుంబ నిర్ధారణ జరుగుతుంది.2 లక్షల పైన ఉన్న వారికి వాళ్ళు అప్పు మేము తిరుస్తాం.. పైన డబ్బులు కట్టండి..మిగిలినవి 2 లక్షల వరకు ప్రభుత్వం చెల్లిస్తుంది.శాసన సభ లో తెలంగాణ ఆర్థిక విధానం మీద శ్వేత పత్రం రిలీజ్ చేసి తెలంగాణా ప్రజలకు చెప్పినం.7 లక్షల 50 వేల కోట్ల అప్పు చేసింది... దాంతో పాటు 40 వేల కోట్ల బిల్లులు పెండింగ్ పెట్టింది.లక్షా 50 వేల కోట్ల వివిధ పనులకు అనుమతులు ఇచ్చారు. ఇండియన్ బ్యాంక్ ,ఓవర్సీస్ బ్యాంక్ సమస్యలు ఉన్నాయి. ఎవరికైనా అర్హత ఉండి రైతు రుణమాఫీ కాకపోతే మీ వు అరకు అధికారులకు ఇవ్వండి. వ్యవసాయం నుండి తీసుకున్న రుణమాఫీ చేస్తామని చెప్పాం.ఎన్నికైన నెల రోజుల లోపే ప్రభుత్వం కులుతుం దని పిల్లి శాపనార్థాలు పెట్టారనీ అన్నారు.విద్యా ,వైద్యం ,ఉపాధి అవకాశాలు, యం.ఏస్.యం.ఈ పాలసీ తీసుకొచ్చినం.రుణమాఫీ పూర్తయిన బి.ఆర్.ఏస్ వాళ్ల లెక్కలు తీయాలని.ఈ పాఠశాల గురించి జరిగిన ప్రతి చర్చ సమావేశంలో నేను పాల్గొన్నా.అబ్దుల్ కలామ్ నుండి మొదలు అందరం ప్రభుత్వ పాఠశాలలో చదివి వచ్చాం.గ్రామాల్లో పాఠశాలలను బతికించుకోవాలి.గురుకులల్లోకి పంపడానికి తల్లిదండ్రులు సిద్ధంగా ఉన్నారు.కానీ ప్రభుత్వ పాఠశాలలకు ,ప్రభుత్వ వైద్య శాఖలకు పంపడానికి నామూశి ఫీల్ అవుతున్నారు.కుల మత బేధాలు లేకుండా సమాజ నిర్మాణానికి ఉపయోగపడే విధంగా తయారు చేయడానికి.ఇక్కడ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కి రావడానికి ,పోవడానికి దారులు ఏర్పాట్లు చేయండి.నేను పార్లమెంట్ సభ్యుడుగా ఉన్నప్పుడు కేంద్రీయ విద్యాలయం తెచ్చినం. కస్తూర్బా పాఠశాల,రైలు ,మోడల్ స్కూల్, పాస్ పోర్ట్ ఆఫీస్ ఇక్కడికి తీసుకినీ రావడం ,దేశంలో ఏ విప్లవాత్మక నిర్ణయం తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వాలే తీసుకున్నాయి.మానకొండూరు లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ తెచ్చిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కు అభినందనలుతెలిపారు.

**కవ్వంపల్లి సత్యనారాయణ , మానకొండూరు ఎమ్మెల్యే**

ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సామాజిక అసమానతలు ఉండకూడదు సమాజం కుల మత పరంగా విభేదించబడింది అని ఈ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ లకు శంఖు స్థాపన చేసుకోవడం జరిగింది.రాష్ట్ర వ్యాప్తంగా 28 స్కూల్స్ శంఖు స్థాపన చేసుకుంటాడగా అందులో మానకొండూరు నియోజక వర్గంలో ఒకటి.మానకొండూరు నియోజక వర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ రావడానికి మన మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక పాత్ర పోషించారు. పీవీ నరసింహారావు ప్రధానిగా ఉన్నప్పుడు రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభించారు.అన్ని సామాజిక వర్గాలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లు ఒకే రుఫ్ కింద చదువుకోలవాల్ని చెప్పారు.రేవంత్ రెడ్డి అదే ఆలోచనతో ఒకే గొడుగు కింద ఇవి నడవనున్నాయి.సామాజిక ,ఆర్థిక అసమానతలను విద్యతోనే తొలగుతాయి.ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఈ స్కూల్ రావడానికి ఎంతో సహకరించారు..వారికి ధన్యవాదాలు.ఎస్సి ,ఎస్టీ,బీసీ, మైనార్టీలు ఒకే దగ్గర చదువుకొనే స్థల సేకరణ కోసం 24 గంటల్లో పూర్తి చేసిన కలెక్టర్ ,అడిషనల్ కలెక్టర్లకు ,ఆర్డీవో లకు ధన్యవాదాలు.ఎస్సి స్కూల్ ఎస్సీలకు ,బీసీ లు బిసిలకే,మైనార్టీ లో చదువుకుంటే మైనార్టీల కే పరిమితం అయింది.ముఖ్యమంత్రి ,ఉప ముఖ్యమంత్రి ఆలోచన విధానాన్ని రూపకల్పన చేసిన ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం కు శుభాకాంక్షలు.ఇక్కడికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ రావడానికి సహకరించిన బుర్ర వెంకటేశం కు ధన్యవాదాలు.వచ్చే జూన్ లో అకాడమిక్ ఇయర్ ప్రారంభించేలా ఈ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ వేగంగా అడుగులు పడనుంది.

# మహిషాసురమర్దిని రూపంలో దుర్గమ్మ దర్శనం





- అంగరంగ వైభవంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు
- చివరి రోజు కావడంతో పోటెత్తిన భక్తులు, భవానీ స్వాములు
- రుద్ర సహిత చండి హోమంలో పాల్గొన్న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**కరీంనగర్, అక్టోబర్ 11(నినాదం న్యూస్ ) :** కరీంనగర్ మహాశక్తి ఆలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంబరాన్ని అంటాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు శుక్రవారం 9 వ రోజు శ్రీ మహిషాసురమర్దిని రూపంలో దర్శనమిచ్చారు. దేవీ దర్శనం కోసం ఉదయం నుంచి సాయంత్రం దాకా భక్తుల తాకిడితో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. భవానీ మాత శరణు ఘోషతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. నవరాత్రి ఉత్సవాలు చివరి రోజు కావడంతో భక్తులు వేలాదిగా తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు.కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రుద్ర సహిత చండి హోమం నిర్వహించారు. అనంతరం సంజయ్ ప్రజా సమస్యలపై దృష్టి సారించారు. తనని కలవడానికి వచ్చిన పార్టీ శ్రేణులను కలిసి ముచ్చటించారు.అభిమానులతో సెల్ఫీలు దిగారు. సాయంత్రం ఆలయ అవరణలో నిర్వహించిన మహిషాసుర వద కార్యక్రమంలో పాల్గొననున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో చివరి రోజు కావడంతో మంత్రి పొన్నం ప్రభాకర్, బీజేపీ జాతీయ నాయకులు అభయ్ పాటిల్ కాసేపట్లో మహాశక్తి అమ్మవార్లను దర్శించుకోనున్నారు. ప్రత్యేక పూజలు తర్వాత కేంద్రమంత్రి తో కలిసి దాండియా కార్యక్రమాన్ని వీక్షించనున్నారు. దాండియా కోసం మహిళలు, యువత అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయ పరిసర ప్రాంతాలు రద్దీగా మారాయి.

## ప్రశాంతమైన వాతావరణంలో దసరా పండుగ జరుపుకోవాలి

- గొడవలు సృష్టిస్తే కేసులు నమోదు చేస్తాం
- దసరా మీ జీవితాల్లో విజయోత్సవాలను నింపాలి
- హుజురాబాద్ ఏసీపీ సీహెచ్ శ్రీనివాస్




**జమ్మికుంట, అక్టోబర్ 11 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలందరూ కూడా ప్రశాంతమైన వాతావం ణంలో దసరా పండుగను జరుపు కోవాలని హుజ రాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి ఒక ప్రకటనలో తెలిపారు. దసరా పండుగను పట్టణాల్లో గ్రామాల్లో ప్రజలందరూ సంతోషంతో నిర్వహించుకోవాలని పార్టీలకు అతీతంగా పండగ వాతావరణాన్ని సంతోషంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. షమీ పూజ దగ్గర అనవసరమైన గొడవలకు దూరంగా ఉండాలని భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకోవాలని ఎసిపి తెలిపారు. ఎవరైనా అత్యుత్సాహం ప్రదర్శించి అనవసరమైన గొడవలకు ప్రయత్నిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎంతటి వారైనా క్షమించేది లేదని ఆయన తెలిపారు. దసరా ఉత్సవం సందర్భంగా పార్టీలకు సంబంధించిన పాటలు కానీ నినాదాలు కానీ చేయకూడదని కేవలం భక్తి పాటలు ప్రత్యేక పూజలు తప్ప అసాంఘిక కార్యకలాపాలకు ఎవరైనా ప్రయత్నం చేస్తే కఠినంగా శిక్షలు అమలు చేస్తామని ఏసీబీ తెలిపారు. ఈ విజయదశమి పండగ మీ అందరి జీవితాల్లో సుఖశాంతులు నింపాలని మీరు చేపట్టిన ప్రతి కార్యక్రమం విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. దసరా పండుగను కుటుంబ సభ్యులతో కలిసి అహ్లాదకరమైన వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలని అనవసరమైన గొడవలకు దూరంగా ఉండాలని ఎవరైనా గొడవలకు దిగాలని ప్రయత్నం చేస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన తెలిపారు.

## మేయర్‌ను రిమాండ్ చేయాలని ఏసీపీని కోరిన కాంగ్రెస్ నేతలు



**కరీంనగర్, అక్టోబర్ 11(నినాదం న్యూస్) :** ఇటీవల కాంగ్రెస్ పార్టీ మహిళా కార్పొరేటర్ మెన్ది శ్రీలత చంద్రశేఖర్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేస్ నమోదు చేయాలని నగర కార్పొరేషన్ మేయర్ సునీల్ రావు పై ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోర్టు ద్వారా ఎఫ్.ఆర్.ఐ. చేయాలని ఆదేశాలు వచ్చిన తరుణంలో నేడు కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు టౌన్ ఏసిపిని కలిసి సునీల్ రావు ని రిమాండ్ చేయాలని కోరడం జరిగింది. ఏసీపీని కలిసిన వారిలో కాంగ్రెస్ నేతలు మెండి చంద్రశేఖర్ కాషె ట్టి శ్రీనివాస్, ఆకుల ప్రకాష్, సరిల్ల ప్రసాద్, బుచ్చిరెడ్డి కార్పొరేటర్. నడిపెల్లి అశోక్ రావు. సాజిద్ మాజీ కార్పొరేటర్. ఎం రాజేందర్, కే రవీందర్, లింగంపల్లి శీను మాజీ కార్పొరేటర్.వైద్యుల అంజన్ కుమార్, గంట శ్రీనివాస్, పడిశెట్టి భూమయ్య, ఆకుల నరసయ్య, జక్కని ఉమాపతి, కట్ల సతీష్, ఎండి ఆరిఫ్, నేతికుంట యాదయ్య, తదితరులు ఉన్నారు.

## దుర్గామాత మండపం వద్ద సామూహిక చండీ హెూమం



**నినాదం న్యూస్ కోరుట్ల ( అక్టోబర్ 11) :** కోరుట్ల పట్టణంలో త్రిశక్తి మాత ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద స్థాపిత దేవత పూజ సామూహిక చండి హెూమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సిద్ధిధాత్రి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వగా, అమ్మవారిని దర్శించుకుని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గణేష్ నవ దుర్గా మండలి ఆలయ అధ్యక్షులు కటుకం గణేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా నేడు దుర్గాష్టమిని పురస్కరించుకొని చండీ హవనం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గణేష్ నవదుర్గ మండలి అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్, కోశాధికారి అడువాల ప్రభాకర్, కస్తూరి రాజేశ్వర్, కటుకం గంగారాం, సంకు అశోక్, వేముల రాజేశం, గాజుల రమేష్, వెంకటేశం, కస్తూరి లక్ష్మీనారాయణ, గణేష్ నవదుర్గ మండలి సభ్యులు దుర్గామాత భక్తులు మహిళలు యువకులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

- గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు
- ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే కేసులు నమోదు చేస్తాం
- మోత్కులగూడెం ప్రజలకు సూచించిన సీఐ వరగంటి రవి





**జమ్మికుంట, అక్టోబర్ 11 (నినాదం న్యూస్) :** దసరా ఉత్సవాన్ని ప్రశాంతమైన వాతావరణం లో ఎలాంటి గొడవలకు తావు లేకుండా సంతోషంగా జరుపుకోవాలని మోత్కులగూడెం గ్రామ ప్రజలకు సూచించిన జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి. శుక్రవారం మోత్కులగూడెం లోని పాఠశాల ఆవరణంలో గ్రామస్తులతో ఆయన మాట్లాడారు, దసరా పండుగ ను వీలైనంత త్వరగా జరుపుకోవాలని ఎలాంటి గొడవలకు తావు లేకుండా అందరూ కలిసిమెలిసి పండితులు నిర్వహించు కోవాలని సిఐ గ్రామస్తులకు సూచించారు. పండుగ పూట అనవసరమైన గొడవలకు పోతే కేసులు నమోదు చేస్తామని పార్టీలకు అతీతంగా పండుగను జరుపుకోవాలని దసరా పండగ జరుపుకునే చోట రాజకీయ నినాదాలు చేయడం చట్టరీత్యా నేరమని ఎవరైనా చేస్తే మాత్రం ఖచ్చితంగా కేసులు నమోదు చేస్తామని సీఐ తెలిపారు. మోత్కులగూడెం గ్రామ ప్రజలు క్రమశిక్షణ కలిగి ఉంటారని అందరూ ఉన్నతమైన కుటుంబంలో పుట్టి పెరిగిన విద్యావంతులే అధికంగా ఉన్నారని అందరికీ సమాజం పట్ల అవగాహన ఉందని చిన్నచిన్న విషయాల్ని పెద్దగా చేస్తూ అనవసరమైన గొడవలకు దిగొద్దని సీఐ వారికి సూచించారు. పండుగను పండుగలాగా జరుపుకోవాలని దసరా అంటే విజయానికి సంకేతం అని అలాంటి పండుగను అందరు మెచ్చే విధంగా నిర్వహించుకుంటే అందరికీ బాగుంటుందని ఆయన తెలిపారు. మోత్కులగూడెం గ్రామ ప్రజలపై మాకు పూర్తి విశ్వాసం ఉందని సహకరించి పండుగను ప్రశాంతంగా జరుపుకుంటారనే ఆశాభావాన్ని సిఐ వ్యక్తం చేశారు. అనంతరం కౌన్సిలర్ పొన్నగంటి మల్లయ్య పిఎసిఎస్ చైర్మన్ పొన్నగంటి సంపత్ మాట్లాడుతూ, గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా దసరా పండుగను గ్రామస్తుల సహకారంతో ప్రశాంతంగా జరుపుకుంటామని ఎవరిని ఇబ్బంది పెట్టకుండా అందరం కలిసికట్టుగా దసరా పండుగను సంతోషంతో నిర్వహించు కుంటామని పోలీసులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పొన్నగంటి సారంగం బిట్ల మోహన్, పొన్న గంటి విజయ మల్లయ్య నాయకులు మోలుగూరి మొగిలయ్య కడం జనార్ధన్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- రతన్ టాటా సేవా దృక్పథం ఆదర్శనీయం
- రతన్ టాటా కు భారత రత్న ఇవ్వాలి
- సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి
- 208 మంది లబ్ధిదారులకు రు.59,18,000 విలువైన చెక్కులు పంపిణీ



**జగిత్యాల,అక్టోబర్ 11 (నినాదం న్యూస్):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో శుక్రవారం జగిత్యాల నియోజక వర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 208 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి కింద మంజూరైన రు.59,18,000 విలువైన చెక్కులను కరీంనగర్ పట్టభద్రుడు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు అండగా నిలిచేందుకు సీఎం సహాయ నిధి ఆసరాగా నిలుస్తుందన్నారు.విద్య, వైద్యం పొందడం పౌరుల హక్కు అని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఆరోగ్య శ్రీలో ఉచితంగా అందించే వైద్య సదుపాయాల పరిమితి రు. 5 లక్షల నుండి రు.10 లక్షలకు పెంచారని అన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా నిరుపేదలకు ఆర్థిక భారం కాకూడదని ఆరోగ్య శ్రీ పథకంలో భాగంగా ఉచిత వైద్య సేవలను వై ఎస్ రాజశేఖర రెడ్డి ప్రవేశపెట్టారు అని గుర్తు చేశారు.ప్రభుత్వ పరంగా వైద్య సదుపాయం పొందే అవకాశం లేనప్పుడు మాత్రమే ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లాలని సూచించారు. నిరుపేదలకు సీఎం సహాయ నిధి ఆర్థికంగా ఆసరాగా నిలుస్తోందన్నారు. ఆరోగ్యశ్రీ లో ఉచిత వైద్య సదుపాయం పొందడం ప్రజల హక్కుగా భావించాలని తెలిపారు. ఆరోగ్య శ్రీ లో అన్ని రకాల వ్యాధులకు ఉచిత వైద్య సదుపాయం అందుబాటులోకి ఉందని అన్నారు.నిరుపేదలకు అవగాహన లేక ఆరోగ్య శ్రీ లో ఉచిత వైద్య సేవల సదుపాయం ఉన్నప్పటికీప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్తున్నారని, దీంతో ఆర్థికంగా చితికి పోతున్నారని అన్నారు.ప్రభుత్వ పరంగా అందుబాటు లో ఉన్న వైద్య సదుపాయం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిమ్స్ లో వైద్య ఖర్చులకు ఎల్ఓసీ పొందే అవకాశం ఉందని, నిమ్స్ లో అన్ని విభాగాల్లో వైద్య సదుపాయం ఆధునిక సౌకర్యాలు ఉన్నాయని జీవన్ రెడ్డి వెల్లడించారు. క్యాన్సర్ కు సంబందించి అత్యంత ఆధునిక సదుపాయం సైతం అందుబాటులో ఉందని, ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనీ కోరారు.

**భారత వ్యాపార దిగ్గజం రతన్ టాటా కు ఎమ్మెల్సీ నివాళి**

టాటా ఏయిర్ లైన్స్ ఏర్పాటు చేస్తే నెహ్రూ ప్రభుత్వ పరంగా చేశారని గ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తెలిపారు. భారత దేశ అభివృద్ధిలో రతన్ టాటా కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.తన వ్యాపారాల్లో వచ్చిన లాభాల్లో సగానికి పైగా ఇతరులకు సాయం చేయాలని దానం చేశారు. తన సేవాగుణంతో ప్రజల మన్ననలు పొందారని,రతన్ టాటా కు భారత రత్న ఇవ్వాలని అన్నారు.గత ప్రభుత్వం కులాల పేరిట, వర్గాల వారీగా విడదీసి. రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేసి, అద్దె భవనాల్లో కొనసాగించారని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రతి నియోజక వర్గంలో అన్నివర్గాల విద్యార్థుల కోసం సీఎం రేవంత్ రెడ్డి సమగ్ర రెసిడెన్షియల్ ఏర్పాటు చేస్తుండడం అభినందనీయం అన్నారు.జగిత్యాల లో సమగ్ర రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయాలని సీఎం కు విజ్ఞప్తి చేసినట్లు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. పాండవులు అజ్ఞాత వాసం ముగించుకొని శమి వృక్షానికి పూజలు చేసి విజయం సాధించారని, పాండవుల కౌరవుల మధ్య ప్రత్యక్ష యుద్ధంలో విజయం సాధించినందుకు గుర్తుగా విజయ దశమి నిర్వహించుకున్నామని, విజయ దశమి అందరికీ విజయం చేకూర్చాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డీ అన్నారు.

## దసరా పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**జగిత్యాల, అక్టోబర్ 11(నినాదం న్యూస్):** దసరా పండుగ ను జిల్లా ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా భద్రత పరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు.చట్టాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, చట్టానికి లోబడి నడుచుకోవాలని తెలిపారు. చట్టానికి విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దసరా పండుగను, దుర్గ నిమజ్జన ను శాంతియుతంగా, సామరస్యంగా జరుపుకోవాలని అందుకు ప్రజలు పూర్తిగా పోలీసు వారికి సహకారం అందించాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో జమ్మి చెట్టు పూజా, నరకాసుర వధ జరేగే జంబిగద్దె ప్రాంతాన్ని పరిశిలించి భద్రత పరంగా చేయవల్సిన ఏర్పాట్ల గురించి అధికారులకి సూచనలు చేశారు. ఎస్పీ వెంట డీఎస్పీ రఘు చందర్,ఎస్బి ఇన్స్పెక్టర్ అరిఫ్ అలీ ఖాన్, టౌన్ ఇన్స్పెక్టర్ వేణు గోపాల్ రూరల్ సి.ఐ కృష్ణ రెడ్డి, ఎస్. ఐ సదాకార్ ఉన్నారు.

## కాకతీయ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

- 15 సంవత్సరాల తర్వాత కలిసిన విద్యార్థులు.
- ఆనాటి మధుర అనుభూతులను పంచుకున్న స్నేహితులు



**జమ్మికుంట, అక్టోబర్ 11 (నినాదం న్యూస్) :** సమాజంలో తల్లి,తండ్రీ,గురువు దైవంతో సమాన మని అంతటి గురువులను కలుసుకోవడం సంతోషంగా ఉందని కాకతీయ విద్యార్థులు అభిప్రాయపడ్డారు.జమ్మికుంట పట్టణంలోని స్వాతి ఫంక్షన్ హాల్ లో కాకతీయ విద్యార్థుల 2008-09 సంవత్సరాలకి చెందిన ఆత్మీయ సమ్మేళనం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకతీ య విద్యాసంస్థల అధినేత ఆవిరినేని సుధాకర్ రావు,జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర రావు, జమ్మికుంటపట్టణ సీఐ వరగంటి రవి హాజరయ్యారు.అనంతరం వారు మాట్లాడుతూ ఏ వ్యక్తికైనా తల్లిదండ్రులు మొదటి గురువులైతే,విద్యను బోధించిన గురువు రెండవ గురువని,నవ మాసాలు మోసి కనీ పెంచితే,భాహ్య ప్రపంచానికి క్రమశిక్షణ,మంచి నడవడిక ఎలా ఉండాలో తెలియజేసేది గురువు అని,జీవితంలో మరపురాని రూపం బాల్యం అని అలాంటి బాల్యంలో చదువు చెప్పిన గురువులను సన్మానించడం గొప్ప విషయమని అన్నారు.పదిహేను సంవత్సరాల తర్వాత కలుసుకున్న స్నేహితులు చిరునవ్వులతో,ఆత్మీయ పలకరింపులు,ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు.తమకు విద్యాబుద్ధులు చెప్పిన నాటి గురువులను పూర్వ విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. వివిధ వృత్తులలో ప్రభుత్వ,ప్రైవేటు ఉద్యోగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలలో కలసి తిరిగి తమ అనుబంధాలను స్మరించుకు న్నారు.తమ విద్య,వైవాహిక,ఉద్యోగ జీవిత విశేషాలు కుటుంబ నేపథ్యాల విషయాల గురించి తెలుసుకొని, ఆనందోత్సాహాలతో గడిపారు.ఈ కార్యక్రమములో అధ్యాపకులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యతోనే ఆర్థిక అసమానతలు తొలగుతాయి

- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**కరీంనగర్, అక్టోబర్ 11(నినాదం న్యూస్ ) :** ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సామాజిక అసమానతలు ఉండకూడదు సమాజం కుల మత పరంగా విభేదించబడింది అని ఈ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ లకు శంఖు స్థాపన చేసుకోవడం జరిగింది.రాష్ట్ర వ్యాప్తంగా 28 స్కూల్స్ శంఖు స్థాపన చేసుకుంటాడగా అందులో మానకొండూరు నియోజకవర్గంలో ఒకటి మానకొండూరు నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ రావడానికి మన మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక పాత్ర పోషించారు . పీవీ నరసింహారావు ప్రధానిగా ఉన్నప్పుడు రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభించారు . అన్ని సామాజిక వర్గాలు ఎస్సి ఎస్టీ బీసీ మైనార్టీ లు ఒకే రుఫ్ కింద చదువుకోలవాల్ని చెప్పారు. రేవంత్ రెడ్డి అదే ఆలోచనతో ఒకే గొడుగు కింద ఇవి నడవనున్నాయి.సామాజిక ,ఆర్థిక అసమానతలను విద్యతోనే తొలగుతాయి.ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఈ స్కూల్ ఇక్కడికి రావడానికి ఎంతో సహకరించారు..వారికి ధన్యవాదాలు.ఎస్సి ,ఎస్టీ,బీసీ, మైనార్టీలు ఒకే దగ్గర చదువుకొనే స్థల సేకరణ కోసం 24 గంటల్లో పూర్తి చేసిన కలెక్టర్ ,అడిషనల్ కలెక్టర్లకు ,ఆర్డీవో లకు ధన్యవాదాలు..ఎస్సి స్కూల్ ఎస్సీలకు ,బీసీ లు బిసిలకే,మైనార్టీ లో చదువుకుంటే మైనార్టీల కే పరిమితం అయింది.ముఖ్యమంత్రి ,ఉప ముఖ్యమంత్రి గారి ఆలోచన విధానాన్ని రూపకల్పన చేసిన ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం కి శుభాకాంక్షలు.ఇక్కడికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ రావడానికి సహకరించిన బుర్ర వెంకటేశంకి ధన్యవాదాలు .వచ్చే జూన్ లో అకాడమిక్ ఇయర్ ప్రారంభించేలా ఈ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ వేగంగా అడుగులు పడనుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పత్తి, జాయింట్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, తదితరులు పాల్గొన్నారు.

## గేటు దొంగిలించాడని ఫిర్యాదు : కేసు నమోదు



**జమ్మికుంట, అక్టోబర్ 11 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో శివరాత్రి ప్రవీణ్ అనే వ్యక్తి తన ఇంటి ముందు ఉన్న గేటును తీసి ఇంటి పక్కన పెట్టగా గేటును దొంగిలించారని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ వరగంటి రవి తెలిపారు. ఫిర్యాదుదారుడు ప్రవీణ్ తన గేటు పోయిందని అనుమానంతో ఇంటి ముందు ఉంటున్న తూడి రవిచందర్ఏరవిచంద్ర రెడ్డి అను అతని ఇంటిలోకి వెళ్లి చూడగా ఆ ఇంట్లో ఇనుప గేటు అతని చేదబావి దగ్గర ఉందని ఫిర్యాదుదారుడు చూస్తుండగానే ఆ గేటును బావిలో పడేశాడని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

## నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు

- సబ్బని వెంకట్
- విద్య, వైద్యం, ఉపాధితో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్న సామాజికవేత్త
- నా అనుచరుల జోలికి వస్తే ఊరుకునేది లేదు : సబ్బని





**జమ్మికుంట, అక్టోబర్ 11 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో గతంలో ఎన్నడూ లేని విధంగా వినూత్న ఒరవడితో కూడిన సరికొత్త రాజకీయం సాగుతోంది. ఈ తరహా నిజమైన అభివృద్ధి రాజకీయానికి ప్రముఖ సామాజికవేత్త, మల్టీ నేషనల్ కంపెనీ “జెన్ పాక్ట్” గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్ తెర తీశారు. ప్రజలకు మౌలికంగా అవసరమైన విద్య, వైద్యం తో పాటు ఉపాధి కల్పనకు అడుగులు పడాలని ఓవైపు డిమాండ్ చేస్తూనే.. మరోవైపున తన శక్తి మేరకు సమాంతర ప్రభుత్వాన్ని ఆయన నడిపిస్తున్నారు. ఈ క్రమంలోనే యువతను క్రీడల్లో ప్రోత్సహించాలనే సందేశాన్ని అందిస్తున్నారు. శాతవాహన యూనివర్సిటీ మాజీ క్రికెట్ కోచ్ దివంగత లవన్ కుమార్ స్మారకార్థం హుజురాబాద్ పట్టణ ప్రభుత్వ హైస్కూల్లో క్రికెట్ ట్రోఫీని నిర్వహించి.. విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సబ్బని వెంకట్ మాట్లాడిన మాటలు నియోజకవర్గ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమవుతున్నాయి.

**నా తమ్ముళ్ల జోలికొస్తే ఊరుకోను..**

హుజురాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్ లో సబ్బని వెంకట్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించగా, ఇందుకు సంబంధించిన ఫ్లెక్సీలను ఆర్గనైజర్లు ఏర్పాటు చేయాగా.. వాటిని కొందరు చించి వేయడం పట్ల సబ్బని వెంకట్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మృదుస్వభావి, అజాతశత్రువుగా కనిపించే వెంకట్.. తన అనుచరులు తమ్ముళ్ల జోలికి వస్తే ఊరుకోబోనని హెచ్చరించారు. ఫ్లెక్సీలు చించి వేస్తే ఆవేశ పడాల్సిన అవసరం లేదని .. ఆ ఆవేశాన్ని సరైన సమయం, సందర్భంలో వాడాలని సూచిస్తూ వెంకట్ తన అనుచరులకు దిశా నిర్దేశం చేయడం కూడా రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. అయితే యువతలో క్రీడా స్ఫూర్తి పెంచడంతోపాటు క్రీడల పట్ల ఆసక్తి కలిగించేందుకు వెంకట్ ప్రయత్నించగా.. ఫ్లెక్సీలను చించి వేయడం సరికాదని పలువురు పేర్కొంటున్నారు. కార్పొరేట్ ప్రపంచంలో తనకంటూ గుర్తింపు ఉన్నప్పటికీ సమాజ సేవలో ముందుంటూ.. ముఖ్యంగా యువతకు దిశా నిర్దేశం చేసే విధంగా సబ్బని వెంకట్ తన సొంత డబ్బులతో సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు క్రికెట్ ట్రోఫీ నిర్వహిస్తుంటే.. గిట్టని కొందరు అసూయతో ఫ్లెక్సీలను చించి వేయడం సరికాదని అభిప్రాయపడుతున్నారు.

**సబ్బని మార్క్ పొలిటిక్స్**

హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో యువత ప్రజలకు అండగా నిలిచేందుకు పిలుపు దూరంలోనే అందుబాటులో ఉంటున్నారు. హుజురాబాద్ పట్టణ కేంద్రంలో జరిగిన అగ్ని ప్రమాద బాధితులైన చిరు వ్యాపారస్తులకు అందరికంటే ముందే సాయాన్ని ప్రకటించి.. స్థానిక నాయకత్వం సైతం సాయం చేసేలా చేశారు. హుజురా బాద్ నియోజకవర్గ ప్రజలకు సబ్బని వెంకట్ శుక్రవారం ఒక ప్రకటనలో దసరా శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలం దరికీ దుర్గామాత ఆశీస్సులు ఉండాలని, అందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యా లతో వర్ధిల్లాలని అమ్మవారిని కోరుకున్నట్టు వెల్లడించారు.

## అశ్వగంధను ఇలా వాడితే..
# ఆయుష్షు పెరగడం ఖాయం..!



అశ్వగంధ ప్రతి రోజూ తింటే ఎన్నో రకాల అనారోగ్యాలు దూరం అవుతాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అశ్వగంధకు అకాల మరణాన్ని దూరం చేసే శక్తి ఉందని చెబుతున్నారు. అశ్వగంధను ప్రతిరోజూ తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయని పలు అధ్యయనాలు చెప్పాయి. అశ్వగంధ జ్ఞాపకశక్తిని, అభిజ్ఞా పనితీరును పెంచడంలో ముఖ్యమైనది. ఈ అశ్వగంధలో న్యూరో ప్రొటెక్టివ్ లక్షణాలు, ఆక్సీకరణ ఒత్తిడి, ఇన్ఫ్లమేషన్ వంటివి అధికంగా ఉంటాయి. నాడీ వ్యవస్థపై అశ్వగంధ మంచి ప్రభావాలను చూపిస్తుంది. మానసిక స్పష్టతను అందిస్తుంది. అశ్వగంధ గుండెకు ఎంతో మేలు చేస్తుంది. అశ్వగంధ తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను తగ్గిస్తుందని పరిశోధకులు చెబుతున్నారు. దీనివల్ల గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుంది. ఒత్తిడిని ఎదుర్కోవడంలో అశ్వగంధ ముందుంటుందని నిపుణులు చెబుతున్నారు. శరీరంలో ఇన్ఫ్లమేషన్‌ను తగ్గించి రక్తపోటు స్థాయిలను అదుపులో ఉంచుతుంది. అశ్వగంధ లేహ్యం రూపంలో, పొడి రూపంలో, సప్లిమెంట్ల రూపంలో అందుబాటులో ఉంటుంది. రోజుకు రెండుసార్లు అశ్వగంధను తీసుకుంటే మంచిది. వెచ్చని పాలు లేదా గోరువెచ్చని నీళ్లలో పావు స్పూను అశ్వగంధ పొడిని కలుపుకొని తాగితే ఎంతో మంచిది. ఇక అశ్వగంధ సప్లిమెంట్లు వాడాలనుకున్నవారు ఆయుర్వేద వైద్యుల సూచన మేరకు మాత్రమే తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు.

## ఇవి ఆకులు కాదు
# ఆ సమస్యలకు సంజీవని లాంటివి
### మధుమేహం, గుండె జబ్బులకు పవర్‌ఫుల్



ఆకుకూరల్లో ఎన్నో పోషకాలు దాగున్నాయి.. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి.. అలాంటి ఆకుకూరల్లో పాలకూర ఒకటి.. పాలకూర ఒక అద్భుతమైన ఆకు కూర అని మనందరికీ తెలుసు.. ఇది రుచికరమైనదే కాదు, ఆరోగ్యం పరంగా చూస్తే చాలా ప్రయోజనకరమైనది. పాలకూరను విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ గొప్ప మూలంగా పరిగణిస్తారు. ఈ కూర మన శారీరక, మానసిక ఆరోగ్యానికి ముఖ్యమైనది.. డైటీషియన్ల ప్రకారం పాలకూరను రెగ్యులర్‌గా తింటే ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చు.. అలాగే పలు అనారోగ్య సమస్యలను నియంత్రించవచ్చు.. పాలకూర మధుమేహం, గుండె జబ్బులతో సహా అనేక ప్రమాదాలను తగ్గిస్తుంది.. దాని సాటిలేని ప్రయోజనాల గురించి తెలుసుకుంటే.. మీరు కూడా ప్రతిరోజూ తింటారు..

**పాలకూర తినడం వల్ల వల్ల కలిగే ప్రయోజనాలేంటో ఎప్పుడు తెలుసుకోండి..**

దయాబెటిస్ లో మేలు చేస్తుంది: పాలకూర వినియోగం మధుమేహ రోగులకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. ఎందుకంటే ఇందులో ఆల్ఫా-లిపోయిక్ యాసిడ్ ఉంటుంది. ఇది ఇన్సులిన్ స్రావాన్ని ప్రోత్సహిస్తుంది.

**శక్తిని ఇస్తుంది :** పాలకూరలో ఫైబర్, ఐరన్, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శారీరక శక్తిని అందిస్తాయి. దీని ద్వారా అలసట తగ్గుతుంది. కళ్లకు మేలు చేస్తుంది: పాలకూరలో విటమిన్ ఎ, విటమిన్ కె, లుటిన్ వంటి ప్రత్యేక పోషకాలు ఉన్నాయి. ఇవి కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సహాయపడతాయి.

**ఎముకలకు మేలు చేస్తుంది:** పాలకూరలో విటమిన్ కె, కాల్షియం పుష్కలంగా ఉన్నాయి. ఇవి ఎముకలను బలోపేతం చేస్తాయి. బోలు ఎముకల వ్యాధి వంటి వ్యాధులను నివారిస్తాయి. పేగు ఆరోగ్యానికి మేలు చేస్తుంది: పాలకూరలో ఫైబర్ ఉంటుంది. ఇది పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగిస్తుంది.

చర్మానికి మేలు చేస్తుంది: పాలకూరలో విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా, మెరిసేలా చేస్తాయి.

**బరువు అదుపులో ఉంటుంది:** పాలకూర ఆకుకూరలు తక్కువ కేలరీలను కలిగి ఉంటాయి. కాబట్టి బరువు తగ్గాలనుకునే వారికి ఇది ప్రయోజనకరంగా ఉంటుంది.

గుండె ఆరోగ్యానికి అవసరం: పాలకూరలో పొటాషియం ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇంకా గుండెపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది: పాలకూరలో ఫోలేట్ ఉంటుంది. ఇది డిప్రెషన్, ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది.

**నిర్విషీకరణ:** వాస్తవానికి పాలకూర ఒక్కటే కాదు.. ఆకు కూరలు యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి.. ఇవి శారీరకంగా సూక్ష్మక్రిములను నాశనం చేయడంలో సహాయపడతాయి.. అలాగే శరీరం నుంచి విషాన్ని తొలగిస్తాయి.

# డార్క్ చాక్లెట్‌తో.. ఆరోగ్య ప్రయోజనాలు

- ప్రతిరోజూ కొద్దిగా తినండి చాలు..!
- ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే అస్సలు వదిలిపెట్టరు..



డార్క్ చాక్లెట్ తినడం వల్ల మరెన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని అధ్యయనాలు చెబుతున్నాయి. తీవ్ర మానసిక ఒత్తిడితో పాటు ఆందోళన వంటి సమస్యలను నివారించవచ్చు. మానసికంగా ఎంతో ఆనందాన్ని కూడా పొందవచ్చునని అధ్యయనం తేల్చింది. డార్క్ చాక్లెట్‌లో ఫెనిలేథైలమైన్ వంటి సైకోయాక్టివ్ పదార్థాలు ఉంటాయి. వీటిలో మానసిక స్థితిని నియంత్రించే న్యూరోమోడ్యులేటర్ ఉంటుది. చాక్లెట్ తినేవారిలో చాలా కాలం తర్వాత మానసిక స్థితి మెరుగుపడినట్టు గుర్తించారు. ప్రతిరోజూ కొద్ది మొత్తంలో డార్క్ చాక్లెట్ తినే వారిలో ఎల్‌డీఎల్ కొలెస్ట్రాల్, రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉండటంతో పాటు గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని కూడా తగ్గించినట్టు పరిశోధకులు కనుగొన్నారు. అంతేకాదు.. బరువు, శరీర కొవ్వు కూడా తగ్గినట్టు గుర్తించారు. డార్క్ చాక్లెట్ రోజుకు అర ఔన్స్ మాత్రమే తీసుకోవాలి. ఆ మొత్తానికి మించి తీసుకున్నా పెద్దగా ప్రభావం కనిపించలేదు. అలాగే, గుండె సంబంధ వ్యాధుల నివారణ అధ్యయనంలో కూడా 0.7 నుంచి 1.5 ఔన్సుల మధ్య తీసుకున్నారు.కొన్ని డార్క్ చాక్లెట్‌లు రుచికి బాగుంటాయి. వీటిలో 40 శాతం కోకో సాలిడ్‌లు ఉంటాయి. అందుకే డార్క్ చాక్లెట్ డార్క్‌గా కనిపించడానికి కారణంగా చెప్పవచ్చు. అధ్యయనాల్లో కనీసం 60 శాతం కోకో ఘనపదార్థాలను కలిగిన డార్క్ చాక్లెట్ నుంచి అతిపెద్ద ప్రయోజనాలను పొందవచ్చునని తేలింది.

# నల్ల మిరియాలతో ప్రయోజనాలెన్నో..!



ఆయుర్వేదం ప్రకారం నల్ల మిరియాలు జలుబు, దగ్గు, ఉబ్బసం లేదా జీర్ణ శక్తి లేకపోవడం వంటి వాటిలో ఔషధంగా ఉపయోగిస్తారు.. ఇది కాలేయం పనితీరును వేగవంతం చేస్తుంది. ఆకలిని పెంచుతుంది. మిరియాలలో యాంటీ ఆక్సిడెంట్లు ఉండటం వల్ల ఇవి ఆరోగ్యానికి ఎంతగానో మేలు చేస్తాయి. మిరియాలలో సంతృప్త కొవ్వులు, కొలెస్ట్రాల్, సోడియం తక్కువగా ఉంటాయి. విటమిన్ సి, క్యాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, విటమిన్ కె, ఐరన్, కాపర్, మాంగనీస్ ఉంటుంది. నల్ల మిరియాల్లో యాంటీ మైక్రోబయల్, యాంటీ అలెర్జిక్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ గ్యాస్, డైయూరిటిక్, డైజెస్టివ్ వంటి లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. మిరియాలను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. ఫలితంగా డయాబెటిస్ వచ్చే అవకాశం తక్కువగా ఉంటుంది. షుగర్‌తో బాధపడేవారికి సైతం మిరియాలు బెస్ట్ ఎంపిక. ఇవి జీర్ణవ్యవస్థను, రోగనిరోధక శక్తిని బలపరుస్తాయి. బరువు తగ్గడంలో సహాయపడతాయి. రక్తంలో చక్కెర స్థాయిని తగ్గిస్తాయి. క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల నుంచి కాపాడుతాయి. నల్ల మిరియాల్లో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. విటమిన్ సి, విటమిన్ ఏ, ఫ్లేవనాయిడ్స్ కూడా ఉంటాయి. ఇవి కణాలను ఆరోగ్యంగా మార్చుతాయి. నల్ల మిరియాలను తీసుకోవడం వల్ల జీర్ణ సమస్యలు తొలగుతాయి. నల్ల మిరియాల్లోని పోషకాలు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. ఇవి పేగుల్లో మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేస్తాయి. మిరియాలను తీసుకోవడం వల్ల దగ్గు తగ్గుతుంది. దీంతో పాటుగా శ్వాసకోశ సమస్యలు నయమవుతాయి. నల్ల మిరియాలలో యాంటీ బ్యాక్టీరియాల్ గుణాలు ఉంటాయి. ఇవి ఇన్ఫెక్షన్స్ రాకుండా చూసుకుంటాయి. నల్ల మిరియాలను తీసుకోవడం వల్ల క్యాన్సర్ కణాల అభివృద్ధి చెందవు. నల్ల మిరియాలు తింటే రొమ్ము, ప్రోస్టేట్, పెద్ద పేగు క్యాన్సర్ రిస్క్ తగ్గుతుంది. నల్ల మిరియాలను వివిధ రూపాల్లో తీసుకుంటే బరువు కూడా కంట్రోల్‌లో ఉంటుంది. ఊబకాయంతో బాధపడేవారు నల్ల మిరియాలు తీసుకుంటే మంచిది. మిరియాల్లో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇవి వాపు, దీర్ఘకాలిక సమస్యలను దూరం చేస్తాయి. మిరియాలు తింటే ఆస్తమా, వాపు, ఆర్థరైటిస్ వంటి సమస్యల్ని దూరం చేసుకోవచ్చు.

## నినాదం మార్కెట్ NINADAM MARKET



# ఎలాన్ మస్కా.. మజాకా!

చరిత్రను మలుపు తిప్పనున్న ప్రొడక్ట్ పరిచయం టెస్లా సీఈవో ఎలాన్‌మస్క్.. గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన పనిలేదు. ఏరోస్పేస్ నుంచి కార్ల తయారీ వరకు తనదైన ముద్ర వేస్తూ ప్రపంచ కుబేరుల్లో ఒకరిగా నిలిచారు. వ్యాపారంలో కొంగొత్త ఒరవడి సృష్టిస్తూ ప్రపంచ వ్యాపారంలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్న మస్క్ తాజాగా మరో అద్భుతానికి శ్రీకారం చుట్టారు. టెస్లా నుంచి అద్భుతమైన ప్రొడక్ట్స్‌ను తీసుకొస్తున్నట్లు ప్రకటించి మరోసారి ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచారు. కాలిఫోర్నియాలోని వార్నర్ బ్రదర్స్ ప్రాంగణంలో నిర్వహించిన వీరోబో కార్యక్రమంలో టెస్లా తయారు చేసిన రోబో వ్యాన్‌ను ప్రపంచానికి పరిచయం చేసి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశారు. ఇప్పటి వరకు టెస్లా నుంచి వచ్చిన వాహనలు కొంతమంది మాత్రమే ప్రయాణించేందుకు వీలుగా ఉండేవి. అయితే ఇప్పుడు తీసుకొస్తున్న ఈ రోబోవ్యాన్ సాధారణ డిజైన్లకు పూర్తి భిన్నంగా ఉంది. ఇందులో 20 మంది ప్రయాణించొచ్చు. ఇక దీని డిజైన్ వైవిధ్యంగా ఉంది. వాహన టైర్స్ బయటకు కనిపించకపోవడం ఈ రోబోవ్యాన్ ప్రత్యేకతగా చెప్పొచ్చు. అత్యంత తక్కువ ఖర్చులోనే ఈ వాహనంలో ప్రయాణించవచ్చు. టెస్లా బృందం తెలిపిన వివరాల ప్రకారం మైలు దూరం ప్రయాణించడానికి కేవలం 5 నుంచి 10 సెంట్లు మాత్రమే ఖర్చవుతుంది. అటానమస్ సెల్ఫ్ డ్రైవింగ్ కోసం నిర్మించారు. ఇక టెస్లా నుంచి రోబో ట్యాక్సీని కూడా తీసుకొస్తున్నారు. రెండు డోర్లతో ఉన్న ఈ కారుకు స్టీరింగ్ వీల్, పెడల్స్ లేవు. దానిని మస్క్ సైబర్ క్యాబ్ అని ప్రేక్షకులకు పరిచయం చేశారు. దీని తయారీ 2026 నుంచి మొదలవుతుందని మస్క్ తెలిపారు. ధర విషయానికొస్తే ఈ వాహనం ధర రూ. 25 లక్షల వరకు ఉండొచ్చని అంచా వేస్తున్నారు. ఇక వీటితో పాటు మస్క్ ఈ కార్యక్రమంలో రోబోలను కూడా ప్రదర్శించారు. ఇంట్లో అన్ని రకాల పనులు చేసిపెట్టి, ఒక స్నేహితుడిలాగా ఈ రోబో పనిచేయనుందని మస్క్ తెలిపారు. ప్రస్తుతం వీటికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.


## ఆ యాప్ ద్వారా రైలు టిక్కెట్ బుక్ చేస్తున్నారా.. చెక్ చేసుకోవాల్సిందే..!




భారతదేశంలో ఎన్నో ఏళ్లుగా చౌకైన రవాణా సాధనంగా రైలు ప్రయాణం ఉంది. ఉన్నత వర్గాలకు చెందిన వారితో పాటు పేద ప్రజలు కూడా దూర ప్రాంతాలకు వెళ్లాలంటే రైలు ప్రయాణాన్నే ఆశ్రయిస్తారు. ప్రమాదరహితంగా ఉండడంతో పాటు తక్కువ ధరలో ప్రయాణించే వీలు ఉండడంతో ఎక్కువ రైలు ప్రయాణాన్ని ఇష్టపడతారు. ఇటీవల కాలంలో పెరిగిన టెక్నాలజీ నేపథ్యంలో రైలు టిక్కెట్లు బుక్ చేసుకోవడానికి వివిధ యాప్స్ అందుబాటులోకి వచ్చాయి. అయితే ఎన్ని యాప్స్ ఉన్నా పెద్ద సంఖ్యలో ప్రజలు ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (ఐఆర్‌సీటీసీ) యాప్‌ను ఉపయోగిస్తున్నారు. ఇది అనేక సేవలను అందిస్తుంది. ప్రతిరోజూ లక్షల మంది ఈ అప్లికేషన్ ద్వారా రైల్వే టిక్కెట్లను బుక్ చేసుకుంటారు. ఈ యాప్‌కు ఉన్న డిమాండ్ దృష్ట్యా మోసగాళ్లు ఫేక్ ఐఆర్‌సీటీసీ యాప్స్ క్రియేట్ చేసి యూజర్ల సొమ్మును తస్కరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఐఆర్‌సీటీసీ ఫేక్ యాప్స్ గురించి వివరాలను తెలుసుకుందాం. ఇటీవల కాలంలో నకిలీ ఐఆర్‌సీటీసీ అప్లికేషన్లు పుట్టగొడుగుల్లా పెరిగాయి. ఏది నకిలీ? ఏది నిజమో? కనిపెట్టడం కష్టంగా మారింది. ఒకటి రెండు కాదు.. నకిలీ ఐఆర్‌సీటీసీ అప్లికేషన్ల సంఖ్య వందల్లో ఉందని ప్రముఖ సంస్థ ఇటీవల ప్రకటించింది. ఫేస్‌బుక్‌తో సహా అన్ని సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో నకిలీ అప్లికేషన్‌లకు లింక్‌లు కనిపిస్తాయి. కొన్నిసార్లు మీ మొబైల్ నంబర్‌కు కూడా సందేశాలు వస్తాయి. 'ఐఆర్‌సీటీసీ కొత్త ఆఫర్లు ఇస్తోంది. బంపర్ రివార్డ్‌లు అందుబాటులో ఉన్నాయి. ఈరోజే చివరి రోజు, ఈ క్యూఆర్ కోడ్‌ని ఉపయోగించి ఆఫర్‌ను పొందండి' ఇలాంటి అనేక ప్రకటనలు మొబైల్‌లో వస్తాయి. ఆఫర్ అనేసరికి నకిలీ ఐఆర్‌సీటీసీ అప్లికేషన్‌ను తెరిచి బ్యాంకు ఖాతా, లొకేషన్ సహా చాలా ముఖ్యమైన సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. మన ఇచ్చిన సమాచారంతో మోసగాళ్లు మన బ్యాంకు ఖాతా నుంచి సొమ్మును తస్కరిస్తున్నారు.

**నకిలీ యాప్స్ నివారించడం ఇలా**

మీరు ఐఆర్‌సీటీసీకు సంబంధించిన రైల్ కనెక్ట్ అప్లికేషన్‌ను అధికారిక యాప్ స్టోర్స్ అయిన గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ ప్లే స్టోర్ నుంచి మాత్రమే డౌన్‌లోడ్ చేసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. మీకు ఏవైనా సందేహాలు ఉంటే ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్‌లో ఇచ్చిన కస్టమర్ కేర్ నంబర్‌కు కాల్ చేయాలి. వాట్సాప్ లేదా మెసేజెస్ ఐఆర్‌సీటీసీ లింక్స్‌ను క్లిక్ చేయవద్దని చెబుతున్నారు. యాప్ డౌన్‌లోడ్ చేయడానికి ఏ ప్రభుత్వ సంస్థ లింక్‌లను పంపదు. మీరు ఐఆర్‌సీటీసీ అప్లికేషన్‌ని ఉపయోగించే ప్రతిసారీ యూఆర్‌ఎల్‌కు కూడా శ్రద్ధ వహించాలి. యూఆర్‌ఎల్ ఎలాంటి పొరపాటు లేకుండా నమోదు చేయాలి. అలాగే సోషల్ మీడియా లేదా మొబైల్ నంబర్‌లో వచ్చే ఏ అప్లికేషన్‌ను క్లిక్ చేయకూడదు. ఏ యాప్‌ను అర్థం చేసుకోకుండా డౌన్‌లోడ్ చేయకూడదు. ఐఆర్‌సీటీసీ అప్లికేషన్ మాత్రమే కాకుండా ప్రస్తుత రోజుల్లో అన్ని ప్రభుత్వ అప్లికేషన్లు, బ్యాంక్ యాప్‌లు మోసగాళ్లు నకిలీవి సృష్టిస్తున్నారు. దీనిపై ఎన్ని వార్నింగ్‌లు ఇచ్చినా ప్రజలు మోసపోతున్నారు. ముఖ్యంగా ఇటీవల అందుబాటులోకి వచ్చిన ఏఐ టూల్స్‌ని ఉపయోగించి ప్రతిరోజూ ప్రజలను మోసం చేస్తున్నారు.



# భారీగా పెరిగిన బంగారం ధర!
### వామ్మో.. ఒక్క రోజులోనే ఇంత పెరిగిందా

బంగారం ధరలకు రెక్కలొస్తున్నాయి. పండగలకు ముందు కాస్త దిగి వస్తుందోమోనని ఆశగా ఎదురు చూసిన మహిళలకు నిరాశ ఎదురవుతోంది. అయినా కొనుగోళ్లు మాత్రం తగ్గడం లేదు.

మన భారతీయ సాంప్రదాయంలో బంగారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుంటారు. ఒక రోజు తగ్గితే మరో రోజు పెరుగుతుంది గోల్డ్ ధర. నిన్న అంటే అక్టోబర్ 10వ తేదీన ఉదయం తులం బంగారం ధర రూ.76,640 ఉండగా, ప్రస్తుతం అంటే అక్టోబర్ 10వ తేదీ సాయంత్రం 4 గంటల సమయానికి తులం ధర రూ.77,400 వద్ద ఉంది. అంటే ఒక రోజులోనే 760 రూపాయల వరకు ఎగబాకింది. ప్రస్తుతం సాయంత్రం 4 గంటల సమయానికి 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.70,950 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.77,400 ఉంది.

**24 క్యారెట్ల బంగారం..**

24 క్యారెట్ల బంగారాన్ని స్వచ్ఛమైనదిగా పరిగణిస్తారు. స్వచ్ఛమైన బంగారం లేదా 24 క్యారెట్ బంగారం 99.9 శాతం స్వచ్ఛతను సూచిస్తుంది. అలాగే దానిలో ఇతర లోహాలు కలిపి ఉండవు. 24 క్యారెట్ల బంగారాన్ని బంగారు నాణేలు, కడ్డీల తయారీకి ఉపయోగిస్తారు. బంగారం కోసం ఇతర విభిన్న స్వచ్ఛతలు ఉన్నాయి. వీటిని 24 క్యారెట్‌లతో పోల్చి కొలుస్తారు.

**22 క్యారెట్ల బంగారం:**

ఆభరణాల తయారీకి 22 క్యారెట్ల బంగారం మంచిది. ఇది 22 భాగాలు బంగారం, రెండు భాగాలు వెండి, నికెల్ లేదా ఏదైనా ఇతర లోహాలు ఉంటాయి. ఇతర లోహాలను కలపడం ద్వారా బంగారం గట్టిపడుతుంది. దీంతో ఆభరణాల తయారీకి అనుకూలంగా ఉంటుంది. 22 క్యారెట్ల బంగారం 91.67 శాతం స్వచ్ఛతను సూచిస్తుంది.

# పది నిమిషాల్లోనే ఫ్రీగా కొత్త పాన్ కార్డు

- కానీ ఆధార్‌లో అది తప్పనిసరి




పర్మినెంట్ అకౌంట్ నంబర్ (పాన్) అనేది ప్రస్తుత రోజుల్లో బ్యాంకింగ్ అవసరాలతో పాటు పన్ను సంబంధిత ప్రయోజనాల కోసం తప్పనిసరిగా మారింది. భారతదేశంలోని వ్యక్తులకు, సంస్థలకు భారతదేశ ఆదాయపు పన్ను శాఖ పాన్ కార్డును జారీ చేస్తుంది. పాన్ అనేది పది అంకెల ఆల్ఫాన్యూమరిక్ ఐడెంటిఫైయర్. ఆర్థిక లావాదేవీలను ట్రాక్ చేయడానికి ఈ ఐడెంటిఫైయర్ చాలా బాగా ఉపయోగపడుతుంది. సంప్రదాయ పద్ధతిలో భౌతిక పాన్ కార్డును పొందడం అనేది ప్రింటింగ్, తపాలా, మాన్యువల్ హ్యాండ్లింగ్ కారణంగా ఎక్కువ సమయం తీసుకుంటుంది. ఈ ప్రక్రియను వేగవంతం చేయడానికి ఆదాయపు పన్ను శాఖ ఈ-పాన్ అందజేస్తుంది. ఈ కొత్త సదుపాయం ద్వారా పది నిమిషాల్లోనే మనకు పాన్ నెంబర్ కేటాయించి మన కార్డును మన ఈ-మెయిల్‌కు పంపుతారు. ఈ నేపథ్యంలో ఇన్‌స్టంట్ పాన్ గురించి వివరాలను తెలుసుకుందాం. ఈ-పాన్ సదుపాయం అనేది ఆధార్ నంబర్‌ను ఉన్న దరఖాస్తుదారుల కోసం రూపొందించారు. దరఖాస్తుదారులకు పాన్ పీడీఎఫ్ వారి మెయిల్‌కు పంపుతారు. పైగా ఈ ప్రక్రియ మొత్తం పూర్తి ఉచితంగా ఉంటుంది. ఈ-పాన్ కార్డు ఆధార్‌కు సంబంధించిన ఈ-కేవైసీ డేటా ఆధారంగా ఎలక్ట్రానిక్ ఫార్మాట్‌లో జారీ చేస్తారు. ఈ నేపథ్యంలో ఈ-పాన్ ఎలా అప్లయ్ చేయాలో? చూద్దాం.

**ఈ-పాన్ పొందడం ఇలా**

ముందుగా ఆదాయపు పన్ను శాఖ ఈ-ఫైలింగ్ పోర్టల్‌ని సందర్శించాలి ఈ-ఫైలింగ్ పోర్టల్ హెూమ్‌పేజీలో ఇన్‌స్టంట్ ఈ-పాన్ ఆప్షన్‌ను ఎంచుకోవాలి. ఈ-పాన్ పేజీలో కొత్త గెట్ న్యూ ఈ-పాన్‌ను ఎంచుకోవాలి.గెట్ న్యూ ఈ-పాన్ పేజీలో మీ 12 అంకెల ఆధార్ నంబర్‌ను నమోదు చేసి, చెక్‌బాక్స్ వద్ద టిక్ చేసి కంటిన్యూ అని ఎంచుకోవాలి. ఓటీపీ ధ్రువీకరణ పేజీలో నేను అన్ని నిబంధనలను చదివాను, తదుపరి కొనసాగడానికి అంగీకరిస్తున్నాను ఆప్షన్‌పై క్లిక్ చేసి, కంటిన్యూ అని క్లిక్ చేయాలి. ఓటీపీ ధ్రువీకరణ పేజీలో ఆధార్‌తో లింక్ చేసిన మొబైల్ నంబర్‌కు వచ్చిన ఆరు అంకెల ఓటీపీని నమోదు చేయాలి. యూఐడీఏఐ ఆధార్ వివరాలను ధ్రువీకరించడానికి చెక్‌బాక్స్‌ని ఎంచుకుని కొనసాగించు క్లిక్ చేయాలి. ఆధార్ వివరాలను ధ్రువీకరించడం నేను అంగీకరిస్తున్నాను చెక్‌బాక్స్‌ని ఎంచుకుని కంటిన్యూపై క్లిక్ చేయాలి. అనంతరం సబ్‌మిట్ అప్లికేషన్ ఆప్షన్‌ను ఎంచుకుని రసీదు సంఖ్యను భద్రపర్చుకోవాలి. అనంతరం ఆధార్‌తో లింక్ చేసిన మీ మొబైల్ నంబర్‌కు నిర్ధారణ సందేశం వస్తుంది. తర్వాత పది నిమిషాల్లో మీ పాన్ కార్డు మీరు నమోదు చేసిన ఈ-మెయిల్ ఐడీకు వస్తుంది. లేదా రసీదు సంఖ్య ద్వారా కూడా డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయం కూడా ఉంటుంది.

## గణేష్ మండప భవన నిర్మాణానికి మాజీ జెడ్పిటిసి గుర్రాల లావణ్య మల్లేశం విరాళం



**సుల్తానాబాద్, అక్టోబర్ 11 (నినాదం న్యూస్):**
సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాల సుభాష్నగర్ గణేష్ మండపభవన నిర్మాణానికి మాజీ జెడ్పిటిసి గుర్రాల లావణ్య మల్లేశం 5 వేల రూపాయల విరాళం పూసాల సుభాష్ నగర్ గణేష్ మండపఉత్సవ కమిటీకి అందజేశారు.గ త 48 సంవత్సరాలుగా సుభాష్ నగర్ వారు వి నాయకుని ఏర్పాటు చేయటానికి అభినందిం చారు. అదే మండపంలో మొట్టమొదటిసారిగా దుర్గాదేవి నవరాత్రులను పురస్కరించుకొని దు ర్గాదేవి విగ్రహాన్ని దాత మేర్గు జ్యోతి యాదగిరి సహకారంతో అమ్మవారి విగ్రహాన్ని నెలకొల్పారు. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి మల్లేశం దుర్గా దేవి మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి దీవెనలతో నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్ని రంగాలలో అభి వృద్ధి చెంది ఆర్థికంగా ముందుకు సాగాలని అ న్నారు. ఈ కార్యక్రమంలో సుభాష్ నగర్ గణేష్ మండప ఉత్సవ కమిటీ,యూత్ సభ్యులు త దితరులు పాల్గొన్నారు.

## దుర్గా మాతను దర్శించుకున్న ఎమ్మెల్యే




**పెద్దపల్లి, అక్టోబర్11(నినాదం న్యూస్):**
పెద్దపల్లి మునిసిపల్ పరిధిలోని చీకురాయి కూడలిలో బజరంగ్ యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్నా దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పెద్దపల్లి శాసన సభ్యుడు చింతకుంట విజయ రమణారావు శుక్రవారం దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి ఉపాసకులు భాష్యం పవన్ కుమారశర్మ ఎమ్మెల్యేను ఆశీర్వదించారు.మండప నిర్వాహకులు అన్నప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు బొల్లం అనిల్,ఎరుకల రమేష్,బోల్లం భూమేష్,స్వతంత్ర కుమార్,కీర్తి అనిల్,మండపం నిర్వహకులు,తదితరులు పాల్గొన్నారు.

## 21వ వార్డులో దుర్గాదేవికి ఎమ్మెల్యే పూజలు



**బెల్లంపల్లి అక్టోబర్ 11(నినాదం న్యూస్):**
బెల్లంపల్లి బూడిద గడ్డ బస్తి 21వ వార్డు ఇంచార్జి ఎలుక ఆకాష్ ఆధ్వర్యంలో ట్యాంక్ ఏరియాలోని దుర్గామాత మండపంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరు ఆయురారోగ్యాలతో, సుఖశాం తులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మునిమంద స్వరూప,మున్సిపల్ రాజనాల కమల,కమిటీ సభ్యులు బడికెల లచ్చన్న,నాగుల రామచంద్ర,మాదరబోయిన మల్లేష్,మాదరబోయిన గోపాల్,దుర్గం రామన్న తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మంత్రి



**మంథని అక్టోబర్ 11 (నినాదం న్యూస్):**
ముత్తారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తూటి రఫీ తండ్రి బుచ్చయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని అమ్ము పెద్ద రవి తండ్రి అమ్ము పెద్ద రాయమల్లు ఇటీవల మరణించగా శుక్రవారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పరామర్శించి తన ప్రగాడ సానుభూతి తెలిపి నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## 2వ వార్డులో బతుకమ్మ బహుమతులు పంపిణీ



**బెల్లంపల్లి అక్టోబర్ 11 (నినాదం న్యూస్):**
బెల్లంపల్లి పట్టణంలోని 2వ వార్డులో బతుకమ్మ పండుగ వేడుకలను మహిళలంతా సాంప్రదాయబద్ధంగా శాంతియుతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో గురువారం రాత్రి ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా వార్డులోని పలువురు మహిళలు రంగురంగుల తీరొక్క పూలతో అలంకరించిన బతుకమ్మలతో వేడుకలలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహిళలు తీసుకొచ్చిన బతుకమ్మలకు బిఆర్ఎస్ నాయకులు సబ్బని అరుణ్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## హెూంగార్డ్ కూతురుకి ప్రభుత్వ టీచర్ ఉద్యోగం

**చేవెళ్ల అక్టోబర్ 11(నినాదం న్యూస్):-**



రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పట్టణానికి చెందిన పొట్ట మాణిక్యం కూతురికి ప్రభుత్వ టీచర్ ఉద్యోగం మొదటి ప్రయత్నంలోనే సాధించింది. చేవెళ్ల పట్టణానికి చెందిన పొట్ట మాణిక్యం గత కొన్ని సంవత్సరాలు గా సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ని చేవెళ్ల పోలీస్టేషన్ లో హెూం గార్డు గా పనిచేస్తున్నాడు. ఆయన కూతురు ప్రస్తుతం శ్వేత ఎమ్మెస్సీ (మ్యాథ్స్ )లో పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. కూతురు కష్టపడి చదివి ప్రభుత్వ టీచర్ గా ఉద్యోగం పొందిన శ్వేత, గ్రౌండ్ నాయకులు ప్రజలు అభినందనలు తెలియజేశారు.

# ఓటర్ నమోదు కేంద్రాన్ని ప్రారంభించిన మారం జగదీశ్వర్

**కరీంనగర్, అక్టోబర్ 11(నినాదం న్యూస్ )**
కరీంనగర్ జిల్లా టీఎన్జీవోస్ భవన్ మంకమ్మ తోటలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటర్ నమోదు కేంద్రాన్ని రాష్ట్ర జేఏసీ చైర్మన్ టిఎన్జీఓ ల రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ ప్రారంభించి మాట్లాడుతూ, ప్రతి ఒక్క గ్రాడ్యుయేటు విధిగా ఓటు నమోదు చేసుకోవాలని ఓటు అనేది ప్రజాస్వామ్యానికి పునాది అని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తుందని అదేవిధంగా గతంలో కూడా టీఎన్జీవో ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఓటు నమోదు కేంద్రాన్ని టీఎన్జీవోస్వంలో ఏర్పాటు చేశామని ఓటర్లు గ్రాడ్యుయేట్లు కొంత కంఫ్యూజన్లో ఉన్నారని గతంలో ఓటు నమోదు చేసుకున్న వారు కూడా ఇప్పుడు ఫ్రెష్ గా మళ్లీ ఓటు నమోదు చేసుకోవాలని ఉద్యోగులను వారి కుటుంబ సభ్యులను జిల్లా డిపార్ట్మెంట్ అధ్యక్ష




కార్యదర్శులు టీఎన్జీవో తాలూకా అధ్యక్ష కార్యదర్శులు జిల్లా కార్యవర్గ సభ్యులు బాధ్యత తీసుకొని ఓటు ఎన్రోల్మెంటు గురించి ప్రతి ఉద్యోగస్తునికి ప్రజలకు అవగాహన కల్పించాల్సిందిగా కోరారు ఈ సందర్భంగా జిల్లా టిఎన్జీవో అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డిని వారి కార్యవర్గాన్ని ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు అభినందనలు తెలిపారు. 6, నవంబర్20 21 ముందు గ్రాడ్యుయేట్ ఉత్తీర్ణులైన వారు అర్హులు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నమోదు చివరి తేదీ నవంబర్ 6 వరకు ఉంది అని ఈలోపు అందరూ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, టీజీవో నాయకులు రాము మడిపల్లి కాళీ చరణ్, కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, సహాధ్యక్షులు ఒంటెల రవీందర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రాగి శ్రీనివాస్, గంగారపు రమేష్, మల్క రాజేశ్వరరావు, శంకర్, పట్టణ అధ్యక్షులు సర్దార్ అర్వీందర్ సింగ్, సుమంత్ రావు, ఎల్ఎండి యూనిట్ అధ్యక్షులు పాలు కిషన్, నాగరాజు, నాలుగో తరగతి ఉద్యోగుల అధ్యక్షులు కోట రామస్వామి తదితర ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## పక్కా ప్రణాళికతో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలి

**మంథని అక్టోబర్ 11 (నినాదం న్యూస్):**
పక్కా ప్రణాళికతో మరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ వానాకాలం సీజన్ లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ లను మంత్రి ఆదేశించారు. మంథని మండలం అడవిసోమన్ పల్లిలో రూ.300కోట్లతో నిర్మించే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన ఆయన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై దిశా నిర్దేశం చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఆధ్వర్యంలో 37 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు సింగిల్ విండో చైర్మన్ మంత్రి శ్రీధర్ బాబుకు వివరించారు. అలాగే రైతులకు కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగు నీటి వసతి, చలువ పందిర్లు, తగు సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. అంతేగాకుండా రైస్ మిల్లర్లు, ట్రాన్స్పోర్టు, బార్ దాన్, హమాలీ సమస్యలు రాకుండా తగు ముందస్తు చర్యలు చేపట్టామని తెలిపారు. కల్లాల్లో వరి ధాన్యంలో ఎలాంటి కోతలు లేకుండా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. కేంద్రాల్లో అవసరమైన సెంటర్ ఇన్చార్జీలు, ట్యాబ్ ఆపరేటర్లు, ఇతర తాత్కాలిక సిబ్బందిని నియమించుకొని సెంటర్లను



నిర్వహిస్తున్నామని, కేంద్రాల్లో అవకతవకలకు పాల్పడుతున్న సిబ్బందిని విధుల నుంచి తొలగించి రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని అన్నారు. కేంద్రాల నిర్వహణ విషయంలో పూర్తి ముందు చూపుతో వ్యవహరిస్తున్నామని, త్వరితగతిన ధాన్యం డబ్బుల చెల్లింపు జరిగేలా తమ సంఘ సిబ్బందితో పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. కేంద్రాలకు అవసరమగు ఎలక్ట్రానిక్ వెయింగ్ స్కేల్స్, మాశ్చర్ మీటర్లు, ప్యాడీ క్లీనర్లు,ట్యాబ్స్, టార్పాలిన్లు తదితర పరికరాలను అందుబాటులో ఉంచుకున్నామని తెలిపారు.

# దసరా ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు

**ఆసిఫాబాద్ అక్టోబర్ 11(నినాదం న్యూస్ ):**
కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కేస్లాపూర్ వీరాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ఈ నెల 12న శనివారం నిర్వహించనున్న విజయదశమి ఉత్సవాలకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు . ఆలయ ముఖ ద్వారము,అభయాంజనేయ స్వామి భారీ విగ్రహము, ప్రధాన ఆలయాలను ప్రత్యేక విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆ ప్రాంతమంతా రాత్రివేళ వెలుగు వెలుగులు విరజిమ్మే ఏర్పాట్లు చేశారు. సాయంత్రం ఐదు గంటలకు అభయాంజనేయ స్వామి భారీ విగ్రహం వద్ద నుండి కేస్లాపూర్ ప్రధాన ఆలయం వరకు పూర్ణ కళశంతో శోభయాత్రను నిర్వహించనున్నారు . సాయంత్రం 5:15 నిమిషాలకు శమీ వృక్ష పూజ సాంప్రదాయపద్ధంగా నిర్వహిస్తారు . అనంతరం ఆలయ ప్రాంగణంలో సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. లక్కీ డ్రా ద్వార శ్రీరామచంద్రుని ఎంపిక, ప్రముఖుల ఆధ్వర్యంలో విజయదశమి ప్రాముఖ్యతను తెలుపుతూ శుభాకాంక్షలు అందించనున్నారు. ఆలయంలో ప్రసాద వితరణ



కార్యక్రమం ఏర్పాటు చేశారు. పట్టణ ప్రజలు భక్తులు ఈ ఉత్సవాల్లో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేసింది.

## ఫొటోగ్రఫీ, షార్ట్ ఫిలిమ్ పోటీలకు ఆహ్వానం : ఎస్పీ డివి శ్రీనివాస రావు

**ఆసిఫాబాద్ అక్టోబర్ 11(నినాదం న్యూస్):**
శాంతి భద్రతల, సమాజ రక్షణలో తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా పెట్టి, పోరాడి వీరమరణం పొందిన అమర పోలీసుల జ్ఞాపకార్థం అక్టోబర్ 21 నాడు జరుగు పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా పోలీస్ సంబంధిత అంశం మీద ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిం తీయడానికి జిల్లాలో ఆసక్తి గల యువతకు ఔత్సహిక ఫోటోగ్రాఫర్లు ముందుకు రావాలని జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస రావు కోరారు.ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు విధుల్లో కనబరుస్తున్న తెగువ, మూఢనమ్మకాలు



ఇతర సామాజిక రుగ్మతలు,అత్యవసర సమయంలో పోలీసుల స్పందన,ప్రకృతి వైపరీత్యాల్లో పోలీసుల సేవ, సైబర్ నేరాలు నివారణ,ఈవ్ టీజింగ్,షి టీమ్స్.మత్తు పదార్థాలు వాడకం వల్ల అనర్థాలు,.పైన కనపరచిన వాటిపై తీసిన (3) ఫోటోలు మరియు తక్కువ వీడియో (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి ఈ నెల 24-10-2024 నాడు సాయంత్రం వరకు మీకు దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్లో కానీ మీ డివిజన్ పరిధిలోని డిఎస్పీ కార్యాలయంలో కానీ అందచేయాలన్నారు.ఈ షార్ట్ ఫిలిం 3 నిమిషాలు మించకూడదు, 10 %ఇ% 8 సైజ్ ఫోటోలను, షార్ట్ ఫిలింను సిడిలో లేదా పెన్ డ్రైవ్ లో మీ పూర్తి వివరాలతో అందజేయగలరనికోరారు . జిల్లా స్థాయిలో సెలెక్ట్ అయిన మూడు షార్ట్ ఫిలింలను స్టేట్ కాంపిటేషన్ గురించి డీజీపీ ఆఫీస్ హైదరాబాదుకు పంపించడం జరుగుతుందని తెలిపారు .పోలీస్ అమరవీరుల దినోత్సవం కార్యక్రమాల్లో భాగంగావ్యాసరచన, రక్తదాన శిబిరాలు, సైకిల్ ర్యాలీ వంటి కార్యక్రమాలు జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో జిల్లా ప్రజలు, విద్యార్థులు, యువతకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు . ఈ కార్యక్రమాల్లో అన్ని వర్గాల ప్రజలు, యువత భాగస్వాములు కావాలని ఎస్పీ తెలియజేశారు.

## ఉపవాస దీక్షల సభాస్థలాన్ని పరిశీలించిన పోలీస్ కమిషనర్

**బెల్లంపల్లి అక్టోబర్ 11 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని సోమగూడెం కల్వరి చర్చి ఆధ్వర్యంలో నిర్వహించనున్న 50రోజుల ఉపవాస దీక్షల ముగింపు సభ ఏర్పాట్లను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతు కల్వరి చర్చి ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉపవాస దీక్షలకు సంబంధించిన సభాస్థలి ఏర్పాట్లు,అదేవిధంగా వాహనాల కోసం ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలను,భోజన వసతి సౌకర్యాలను పరిశీలించి భక్తులకు ఎలాంటి ఆటంకాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.ఈనెల16,17న పాస్టర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే ముగింపు సభలకు వివిఐపిలు,విఐపిలు,తెలంగాణ రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్,ఒరిస్సా, జార్ఖండ్,మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక,కేరళ తదితర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరుకానునందున వారందరికీ తగిన ఏర్పాట్లు చేయాలని సూచనలు చేసినట్లు



తెలిపారు.ఆయన వెంట డిసిపి ఎ భాస్కర్,ఎసిపి ఎ రవికుమార్,సిఐలు అఫ్జలుద్దిన్,దేవయ్య,శశిధర్ రెడ్డి పలువురు ఎస్ఐ లు,చర్చి నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

# దసరా వేడుకలు విజయవంతం చేయాలి

- **ఏర్పాట్లను పరిశీలించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్**

పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 11( నినాదం) దసరా వేడుకల్లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని రావణ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ కోరారు. గోదావరిఖని సింగరేణి స్టేడియంలో జరిగే దసరా వేడుకల కోసం ఏర్పాట్లను ఆయన శుక్రవారం పరిశీలించారు. కార్పొరేషన్ తో పాటు స్థానిక పరిశ్రమల సహకారంతో వేడుకలు ఘనంగా నిర్వహిస్తామన్నారు. సింగరేణి వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది ఏర్పాట్లలో నిమగ్నమయ్యారని పేర్కొన్నారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చెందే విధంగా చేయాలని దుర్గామాతను కోరుకున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట మేయర్ డాక్టర్ బంగి



అనిల్ కుమార్, సింగరేణి సంస్థ జిఎం లలిత్ కుమార్ తో పాటు స్థానిక పరిశ్రమల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులున్నారు.

## జర్నలిస్టు యూసుఫ్ పై పెట్టిన అక్రమ కేసు వెంటనే ఎత్తివేయాలి

**కరీంనగర్, అక్టోబర్ 11(నినాదం న్యూస్ ):**
వేములవాడ పట్టణానికి చెందిన జర్నలిస్టు యూసఫ్ పై రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి పోలీస్ స్టేషన్లో పోలీసులు పెట్టిన అక్రమ కేసు వెంటనే ఎత్తివేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి కె. బాపురావు, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు పెరుక రవి లు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. యూసుఫ్ పై కక్షపూరితంగానే కేసు నమోదు చేసినట్లు తెలిసిందన్నారు. జర్నలిస్టులపై తప్పుడు కేసులు పెట్టడం తగదన్నారు. యూసుఫ్ ను వెంటనే విడుదల చేయాలన్నారు.

## వైభవంగా అమ్మవారికి బోనాల సమర్పణ



**ధర్మారం అక్టోబర్ 11 ( నినాదం న్యూస్) :**
మండలంలోని పత్తిపాక గ్రామంలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఈరోజు గ్రామస్తులు దుర్గ దేవి అవతారంలో ఉన్న అమ్మవారికి వైభవంగా బోనాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్వాములు భక్తులు గ్రామస్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నేటి యువత అసాధ్యాలను సుసాధ్యాలు చేయాలి

### -లయన్ కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి



**కరీంనగర్, అక్టోబర్ 11(నినాదం న్యూస్ ):**
యువశక్తికి చిరునామాగా నిలిచిన దేశ యువత పట్టుదల, క్రమశిక్షణతో కృషి చేస్తే అసాధ్యాలు సహితం సుసాధ్యాలు అవుతాయని రిటైర్డ్ ప్రిన్సిపల్, లీడ్ ఇండియా 2047 అధ్యక్షులు లయన్ కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ రోజు వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలం, బూరుగుమళ్ళ గ్రామంలో నిర్వహించిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఇటీవల ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన ఆరుగురు యువతీయువకులకు ఘన సన్మానం చేసి మాట్లాడుతూ చదువులకు పేదరికం అడ్డుకాదని, ఎదగాలనే కసితో కృషి చేస్తే ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక సులభం అవుతుందని అన్నారు. కన్న తల్లితండ్రులు, గురువులను నమ్మిన యువత లక్ష్య సాధనలో సఫలం అవుతారని అంటూ, నేటి డిజిటల్ యువత నైపుణ్యాలకు పదును పట్టి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. గత కొన్ని ఏండ్లుగా బూరుగుమళ్ళ గ్రామ యువత అధిక సంఖ్యలో ఉద్యోగాలకు ఎంపిక కావడం శుభ పరిణామమని, ఆఫీసర్ స్థాయి ఉద్యోగాల ఎంపిక విషయంలో శ్రద్ధ వహించాలని కోరారు. సమన్వయ కర్త మహెందర్ మాట్లాడుతూ,మన గ్రామానికి సత్కీర్తిని తెచ్చిన యువత నేటి గ్రామ విద్యార్థినీవిద్యార్థులకు ప్రేరణగా నిలుస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ పౌరులు బొబ్బాల ప్రతాప రెడ్డి, శేషగిరి స్వామి తదితరులు ఉద్యోగాలకు ఎంపికైన యువతకు శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగాలు పొందిన గ్రామ యువతకు సన్మానం.ఇటీవల వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు పొందిన ఆరుగురు యువత జెల్ల శ్రీనాథ్ ఫోలీసు శాఖ, పున్నం నవీన్ ఫైర్ ఆఫీసర్, జోలెం నాగరాజు టిజిటి టీచర్, గోరంట్ల కిషోర్ అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్, ఓరుగంటి శ్రీకాంత్ వ్యవసాయ అధికారి , బొమ్మినేని రవలి ఎస్జిటి టీచర్ లకు లీడ్ ఇండియా, లయన్స్ ఇంటర్నేషనల్ పక్షాన తల్లితండ్రుల సమక్షంలో ఘనం సన్మానం చేశారు. ఈ పవిత్ర కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పౌరసమాజం అధిక సంఖ్యలో పాల్గొని ఉద్యోగాలకు ఎంపికైన యువతకు అభినందనలు తెలిపారు.

## క్రికెట్‌లో విజేతలకు బహుమతులు అందజేసిన : బీమ్ భరత్



**చేవెళ్ల అక్టోబర్ 11(నినాదం న్యూస్):-**
ఆటలలో గెలుపులు ఓటములు సహజమని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి పామ్ అయిన భీమ్ భరత్ అన్నారు. శుక్రవారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం పోతుగల్ పరిధిలోని పిఎన్ఆర్ క్రికెట్ గ్రౌండ్లో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 1ను శ్రీ సూర్య డెవలపర్స్ విలేజ్ ప్రీమియర్ లీగ్ స్పాన్సర్స్ సూరన్న శ్రీరామ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ సీజన్ వన్ లో చేవెళ్ల నియోజకవర్గం లోని వివిధ గ్రామాల క్రికెట్ జట్లు తలపడ్డాయి. ఫైనల్ లో చేవెళ్ల మండలంలోని ఊరేళ్ల గ్రామం జట్టు, షాబాద్ మండలంలోని ఎర్రని కూడా గ్రామం చెట్టు హెూరాహెూరియా తలపడ్డాయి. ఈ ఫైనల్ మ్యాచ్ కి ముఖ్య అతిథిగా చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామెన భీమ్ భరత్ పాల్గొన్నారు. అనంతరం మొదటి విన్నర్ విజేతలుగా ఊరెళ్ళ గ్రామ యువకుల జట్టు కు నగదు బహుమతి గా 1,00,000/- రన్నరప్ గా ఎర్రోనిగూడ గ్రామ యువకులు జట్టు నిలిచిన వారికీ నగదు బహుమతి గా 50,000/- రూపాయలను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న షాబాద్ మండల సీనియర్ నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ లు రాష్ట్ర , జిల్లా నాయకులు ,యూత్ కాంగ్రెస్ నాయకులు , చైర్మన్ లు , మాజీ సర్పంచ్ లు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు
















## 'టమాట' ల్లేవ్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** కూరగాయల ధరలు ఆకాశన్నంటిన క్రమంలో టమాట ధర భగ్గుమంటోంది. మార్కెట్‌కు వెళ్లి టమాట ధర అడిగితేనే కళ్లు బైర్లుకమ్ముతు న్నాయి. ప్రస్తుతం టమాట ధర సెంచరీకి చేరింది. పల్లెల్లోనే కిలో సెంచరీ పలుకుతుంటే ఇక పట్టణాల్లో ధర చెప్పాల్సిన అవసరం లేదు. కూరగాయాలతో పాటు టమాటలు తీసుకు వచ్చే వాళ్లు ధరను చూసి టమాటల్లేవు అనాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. పండుగ పూట నిత్యావసర ధరలతో పాటు టమాట ధర సైతం పైపైకి చేరుతోంది.

# ఉద్యోగులకు ప్రభుత్వము అండగా ఉంటుంది : మంత్రి పొన్నం ప్రభాకర్

**కరీంనగర్, అక్టోబర్ 11(నినాదం న్యూస్):** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ఉద్యోగుల పైన సానుకూల దృక్పథం ఉంది కాస్త ఓపిక పట్టండి మంత్రి పొన్నం ప్రభాకర్ బీసీ రవాణా శాఖమంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్‌ని కలిసిన టిఎన్జీవో నాయకులు రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ టిఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి మంత్రిని కలిసి ఉద్యోగుల సమస్యలపై చర్చించారు ఆర్థికపరమైన సమస్యలు ఆర్థికేతర సమస్యలను విడివిడిగా చర్చించారు ఈ సందర్భంగా ఉద్యోగులందరూ చాలా అసంతృప్తిగా ఉన్నారని పెండింగ్ డిఏలను పెండింగ్ బిల్లులను ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ గురించి ప్రస్తావించగా మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందిస్తూ ఎంప్లాయిస్ హెల్త్ స్కీంపై సంబంధిత ప్రిన్సిపాల్ సెక్రటరీ తో వెంటనే ఫోన్ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లి ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ సానుకూల నిర్ణయం వచ్చే విధంగా చూస్తానన్నారు గత ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలు ఆర్థిక క్రమశిక్షణ లేకుండా తీసుకున్న నిర్ణయాల వలన ఈరోజు ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి చాలా దీనస్థితిలో ఉందని అది కొంచెం కుదుట పడగానే దీపావళి నాటికి రెండు డిఏలు ముఖ్యమంత్రి దృష్టికి ఆర్థిక శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి తప్పకుండా డి ఏలు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు ప్రభుత్వము ప్రభుత్వ ఉద్యోగులు వేరు కాదని మీరు మేము ఒకే గొడుగులో పనిచేస్తున్నామని ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల్లోకి తీసుకుపోయి సమర్థవంతంగా అమలు చేసేది మీరే నని మీరు మేము ప్రభుత్వం వేరు కాదని మా ప్రభుత్వం రావడానికి మీ వంతు కృషి చేశారని మీకు ప్రభు త్వం ఎప్పుడు అండగా ఉండి కంటికి రెప్పలా కడుపులో పెట్టుకొని కాపాడు కుంటామని అన్నారు ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి మాకంటే ఎక్కువ మీకే తెలుసునని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ టీఎన్జీవోల రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి టీజీవో నాయకులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్ ఒంటెల రవీందర్ రెడ్డి రాగి శ్రీనివాస్ ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి సర్దార్ హరిమిందర్ సింగ్ పోలు కిషన్ రాజేశ్వరరావు నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోట రామస్వామి నారాయణ తదితర ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.





### జిగ్రాలో నీ నటన


# అమోఘం

### నువ్వు కేక..అలియాకు రష్మిక కితాబు

బాలీవుడ్ నటి అలియాభట్ పై నటి రష్మిక ప్రశంసల వర్షం కురిపించారు. యాక్టింగ్‌లో అలియా టాలెంట్, కథల ఎంపికను ఆమె మెచ్చుకున్నారు. విభిన్నమైన కథలను తరచూ ప్రేక్షకులకు అందిస్తున్నందుకు ధన్యవాదాలు చెప్పారు. ఈ మేరకు తాజాగా ఇన్‌స్టా స్టోరీస్ వేదికగా పోస్ట్ పెట్టారు. అలియా భట్, వేదాంగ్ నటించిన 'జిగ్రా' చూశా. సినిమా అద్భుతంగా ఉంది. నటీనటులు, చిత్రబృందాన్ని గట్టిగా హత్తుకుని మెచ్చుకోకుండా ఉండలేకపోయా. అలియా.. నువ్వు మాకు దొరకడం ఓ వరం. నీ టాలెంట్‌ని చూసే అవకాశం మాకు ఇచ్చినందుకు థాంక్యూ. వేదాంగ్ నువ్వు మరెన్నో చిత్రాలు నటిస్తే చూడాలనుకుంటున్నా. రాహుల్.. నువ్వు నన్నెంతో సర్‌ప్రైజ్ చేశావు. నీకు, 'జిగ్రా'లో నువ్వు పోషించిన మత్తు పాత్రకు చాలా వ్యత్యాసం ఉంది. వాసన్ బాలా.. మేకింగ్ చాలా బాగుంది. ఇంకెన్నో విషయాలు చెప్పాలని ఉంది. చిత్రబృందం మొత్తానికి నా అభినందనలు అని రష్మిక రాసుకొచ్చారు. బాలీవుడ్ నటీనటులు అలియాభట్ , వేదాంగ్ రైనా ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'జిగ్రా' యాక్షన్ డ్రామాగా రూపుదిద్దుకున్న ఈ చిత్రానికి వాసన్ బాలా దర్శకత్వం వహించారు. కరణ్ జోహార్ నిర్మాత. తమ్ముడు కోసం అక్క చేసే పోరాటం నేపథ్యంలో ఇది సిద్ధమైంది. శుక్రవారం ఈ సినిమా ప్రేక్షకుల ముందుకువచ్చింది. సినీ తారల కోసం ముంబయిలో 'జిగ్రా' స్పెషల్ షో వేశారు. దీనికి రష్మిక హాజరైన విషయం తెలిసిందే. ఏషియన్ సురేశ్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై రానా తెలుగులో ఈ చిత్రాన్ని విడుదల చేశారు. సినిమా విడుదల సందర్భంగా మహేశ్‌బాబు చిత్రబృందానికి ఆల్ ది బెస్ట్ చెప్పారు.

## దేవర-2 మరికొందరు బాలీవుడ్ స్టార్స్


సినిమా నినాదం



ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'దేవర'ఇటీవల విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. దీంతో దీని సీక్వెల్‌కు సంబంధించిన అప్‌డేట్స్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ సినిమా ప్రచారంలో భాగంగా దర్శకుడు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'దేవర2' గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. ఈ సీక్వెల్‌లో మరికొందరు బాలీవుడ్ స్టార్స్ ఉండే అవకాశం ఉందన్నారు. ఇది జరుగుతుందో, లేదో నాకు తెలియదు కానీ.. 'దేవర2'లో రణ్‌వీర్ సింగ్, రణ్‌బీర్ కపూర్ ఉంటే బాగుంటుంది. ఇది నా వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే. ఇది జరుగుతుందో, లేదో తెలియకుండా నేను ఎక్కువ వివరాలు పంచుకోకూడదు. తెలుగు, తమిళ ఇండస్ట్రీలకు చెందిన నటీనటుల పేర్లు చెబితే ఇప్పటినుంచే ఊహాగానాలు మొదలవుతాయి. 'దేవర2'లో అతిథి పాత్రలు కూడా ఉంటాయి. అవి సినిమాలో చాలా కీలకమైనవి. అతి త్వరలోనే వాటి వివరాలు ప్రకటిస్తాను అని కొరటాల శివ అన్నారు. 'దేవర 2'పై కొరటాల ఎప్పటికప్పుడు అంచనాలు పెంచేస్తున్నారు. మొదటిభాగం కంటే రెండోభాగం చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుందని ఇటీవల వెల్లడించారు. పార్ట్ 1లో చూసింది 10 శాతమేనని.. రెండో భాగంలో 100శాతం చూస్తారన్నారు. ప్రతీ పాత్రలో ట్విస్ట్ ఉంటుందని చెప్పారు .ఎన్టీఆర్ కూడా ఈ సీక్వెల్ గురించి మాట్లాడుతూ.. మొదటి భాగం విజయం సాధించడంతో తమ బాధ్యత మరింత పెరిగిందన్నారు. 'దేవర' కంటే దాని సీక్వెల్ ఇంకా బాగుంటుందన్నారు.

### హీరోయిన్‌తో ప్రేమలో

# పడ్డ నారా రోహిత్



తొలి సినిమా 'బాణం'తోనే ప్రేక్షకులని ఆకట్టుకున్న హీరో నారా రోహిత్. ప్రతినిధి సినిమాతో ఆడియెన్స్‌కి మంచి కిక్కిచ్చిన రోహిత్.. ఆ మూవీ సీక్వెల్ ప్రతినిధి 2తో మాత్రం నిరాశపరిచాడు. ఇదంతా పక్కన పెడితే ఇండస్ట్రీలోని మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్స్‌లో రోహిత్ ఒకరు. తాజాగా ఆయన పెళ్ళికి సంబంధించిన అప్డేట్ ఒకటి సందడి చేస్తుంది. అది కూడా ఒక హీరోయిన్‌ని ప్రేమించి పెళ్లిచేసుకోనున్నట్లు సమాచారం. సాక్షాత్ ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తమ్ముడి కుమారుడైన రోహిత్ ఇండస్ట్రీలో మంచి సినిమా లతో ఫర్వాలేదనిపిస్తునాడు. భారీ హిట్లు లేకపోయినా డిజాస్టర్ కథలు కూడా తీయకపోవడంతో కెరీర్ సాఫీగానే సాగుతోంది. అయితే వయసు మాత్రం నాలుగు పదులు దాటడంతో పెళ్లి చేసేయాలని నారా ఫ్యామిలీ ఫిక్స్ అయిపోయిందంట. అంతే కాదు త్వరలోనే పెళ్ళికి ముహర్తం కూడా ఫిక్స్ చేశారు. ఈ నెల 13నే ఎంగేజ్మెంట్. ప్రతినిధి 2 సినిమాలో హీరోయిన్‌గా చేసిన 'సిరి' ని రోహిత్ ప్రేమించాడట. ఈ జంట పెళ్లి చేసుకోవడానికి కూడా సిద్దపడటంతో వధువుని ప్రత్యేకంగా వెతికే పని లేకుండా చేశావు అంటూ నారా ఫ్యామిలీ ఖుషి అవుతోంది. ప్రస్తుతం ఈయన ప్రతినిధి 2 సినిమా ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతుంది. టీజర్, ట్రైలర్‌లతోనే మంచి హైప్ తెచ్చుకున్న ఈ మూవీ కొన్నాళ్లు చర్చల్లో బాగా నిలిచింది. అయితే సీఎం మరణం.. అతని కొడుకుని సీఎం చేయాలని పట్టుబట్టడం.. సంక్షేమ పథకాలపై సెటర్లు.. అభివృద్ధి జరగలేదనే విమర్శలు.. ఇవన్నీ అధికార వైసీపీ పార్టీకి కనెక్ట్ అయ్యే అంశాలుగా ఉన్నా.. కథ పరంగా ఆ పార్టీని కెలికే ప్రయత్నం అయితే చేయలేదు. కేవలం సీఎం మర్డర్ మిస్టరీ చుట్టూ పొలిటికల్ డ్రామా మాత్రమే చూపించారు.



## పట్టాలకు ఎక్కని వేణు మూవీ : దిల్‌రాజ్ దయతలిస్తేనే ముందుకు

నటుడిగా, కామెడీయన్‌గా మంచి గుర్తింపు పొందిన ఆర్టిస్ట్ వేణు యేల్దండి. జబర్దస్త్ షోతో స్టార్ కామెడీయన్‌గా ఎదిగిన వేణు.. 'బలగం' సినిమా తీసి అందరిని ఆశ్చర్యపరిచాడు. తెలంగాణ మాండలికం, ఎమోషనల్ స్టోరీ నేరేటివ్‌తో తెలుగు రాష్ట్రల్లోని ప్రజలని కట్టిపడేసాడు. దీంతో ఆయన నెక్స్ట్ సినిమాపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. సినిమా రిలీజై రెండేళ్లవుతున్నా.. ఇంకో ప్రాజెక్ట్ షూట్ ప్రారంభించకపోవడంతో అసలేమైందని చర్చ జరుగుతోంది. కథను ఇప్పటికే ఇద్దరు స్టార్ హీరోలకు నేరేట్ చేసిన వాళ్ళమేన్నారు.. ప్రొడ్యూసర్ దిల్ రాజు ఏమన్నాడంటే.. వేణు యేల్దండి.. తన బలగం సినిమాతో తెలుగు సినీ ఇండస్ట్రీలో సంచలనమే సృష్టించాడు. ఈ సినిమాకి ప్రొడ్యూసర్‌గా వ్యవహరించిన దిల్ రాజే నెక్స్ట్ సినిమాకి కూడా కమిట్మెంట్ ఇచ్చాడు. దీంతో 'ఎల్లమ్మ' కథ ఆధారంగా వేణు ఒక స్క్రిప్ట్ కూడా రెడీ చేసుకున్నాడు. మొదట ఈ స్టోరిని నేచురల్ స్టార్ నానికి నేరేట్ చేసినట్లు వార్తలొచ్చాయి. అయితే కథ నచ్చకో, డేట్స్ కాళీలేకో నాని ఈ సినిమాని యాక్సెప్ట్ చేయలేదని టాక్ వినపడింది. బేసిక్‌గా ప్రయోగాత్మక, ఉత్తమ కథాదీరిత సినిమాలు చేసే నాని ఇలా చేశాడేంటని అంతా అనుకున్నారు. దీంతో వేణు ఈ కథను హీరో నితిన్‌కి వినిపించారట. స్టోరీ నచ్చిన నితిన్ ఈ ప్రాజెక్ట్ ఓకే చేశాడని కూడా సినీ వర్గాల్లో టాక్. బేసిక్‌గా దిల్ రాజు ప్రొడక్షన్ అంటే నితిన్ నో చెప్పే ఛాన్సే లేదంటున్నారు. ఇదిలా ఉండగా గురువారం జరిగిన ఓ సినిమా మీటింగ్‌కి డైరెక్టర్ వేణుతో పాటు నిర్మాత దిల్ రాజు కూడా అటెండ్ అయ్యాడు. ఈ నేపథ్యంలో దిల్ రాజు మాట్లాడుతూ.. ' ఏం వేణు ఎల్లమ్మ కథ ఎప్పుడు మొదలు పెడుతున్నావు' అని ప్రశ్నించాడు. దీనికి వేణు స్పందిస్తూ.. మీరెప్పుడంటే అప్పుడే సార్ అన్నారు. ఈ నవంబర్‌లో షూట్ స్టార్ట్ చేద్దామా అన్నారు. దీనికి దిల్ రాజు నవ్వుతూ.. వద్దు ఫిబ్రవరిలో స్టార్ట్ చేద్దాము అంటూ సమాధానమిచ్చారు. దీంతో అనఫీషియల్‌గా ఈ ప్రాజెక్ట్‌కి హీరో సెలెక్ట్ అయినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రాబిన్‌హుడ్, తమ్ముడు సినిమాలతో బిజీగా ఉన్న నితిన్ ఈ ప్రాజెక్ట్ చేయనున్నట్లు టాక్.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741